# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

18.11.2025 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 144 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను



జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


# 46మంది సజీవదహనం

## సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం



సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మక్కా యాత్రకు వెళ్లిన భారతీయులు ప్రయాణిస్తున్న బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. దీంతో 42 మంది సజీవ దహనమయ్యారు. సోమవారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో బదర్-మదీనా మధ్య ముఫరహత్ ప్రాంతంలో ఈ ప్రమాదం సంభవించింది. వారంతా మక్కా యాత్ర ముగించుకుని మదీనాకు వెళ్తుండగా, ఘోరం జరిగింది. మృతుల్లో 20 మహిళలు, 11 మంది చిన్నారులు ఉన్నారు. హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన నజీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది మృతి చెందారు. ఈ ఘోర ప్రమాదం నుంచి అబ్దుల్ షోయబ్ అనే ఒక్క వ్యక్తి మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు.

## ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి

బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

సాధ్యమైనంత సహాయం అందిస్తామని స్పష్టం

2





## సీఎం దిగ్భ్రాంతి

వెంటనే వివరాలు సేకరించాలని సీఎస్‌కు ఆదేశం

కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడి

2



## డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు

- మంటలు చెలరేగడంతో 46 మంది మృత్యువాత
- బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు
- మృతులంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులు
- మక్కాకు వెళుతుండగా ప్రమాదం



## దుర్ఘటనపై కేంద్రం ప్రత్యేక దృష్టి

- సౌదీ ప్రభుత్వంతో సంపద్రింపులు చేస్తున్న కేంద్ర హోం, విదేశాంగ శాఖ అధికారులు
- ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేసిన కేంద్రం
- మృతుల కుటుంబాలు, క్షతగాత్రులను అన్ని విధాలా ఆదుకుంటాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడి

2





04

## బంగ్లా మాజీ ప్రధానికి ఉరిశిక్ష

అల్లర్లలో కాల్పులకు షేక్ హసీనా ఆదేశించారన్న అభియోగం

ఢాకా ట్రైబ్యునల్ కోర్టు తీర్పు

## ఢిల్లీ పేలుడు ఘటనలో కీలక పరిణామం

ఉమర్‌కు సహకరించిన అమీర్ రషీద్

ఎన్ఐఏ కస్టడీకి అప్పగించిన పాటియాల కోర్టు

04

# డిసెంబర్ రెండో వారంలో స్థానిక ఎన్నికలు



### తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం

ప్రమాద మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా

అజారుద్దీన్ నేతృత్వంలో సౌదీకి ప్రభుత్వ బృందం

అక్కడే అంత్యక్రియలు

- ప్రజాపాలన వారోత్సవాల అనంతరం నోటిఫికేషన్
- కేబినేట్‌లో మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్
- ప్రజాపాలన వారోత్సవాల్లో గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం

> తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకూ తెలంగాణ ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించాలని తీర్మానించిన కేబినెట్.. ఆ తరువాత స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. సోమవారం నాడు రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై డిస్కషన్ నడిచినట్లు సమాచారం.

**హైదరాబాద్, నవంబర్ 17:** స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన వారోత్సవాల తర్వాత ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. మరోవైపు సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ. 5లక్షల పరిహారం చెల్లించాలని కేబినెట్ నిర్ణయించింది. మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యే, మైనార్టీ విభాగానికి చెందిన ఓ అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీకి పంపించాలని సూచించింది. చనిపోయిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం.. అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించింది. బిసి రిజర్వేషన్ల వ్యవహారంతో ఆగిపోయిన స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఉంటుందని పేర్కొంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాతే లోకల్ బాడీ ఎలక్షన్స్ ఉంటాయని స్పష్టం చేసింది.

మిగతా 2 లో



## పదిమంది ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ


స్పీకర్ తీరును తప్పపట్టిన సుప్రీం

నాలుగు వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ఆదేశం

02

## నేడు టీటీడీ ఆర్జిత సేవా టికెట్లు విడుదల

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటేనే లభ్యం



.. వివరాలు 4లో

## ఆపరేషన్ సింధూర్ పాఠాలు నేర్పింది



- ఇది కేవలం ట్రైలర్ మాత్రమే
- పాక్ మళ్లీ తెగిస్తే ఇక అంతే సంగతులు
- చాణక్య రక్షణ సదస్సులో జనరల్ ద్వివేది

04



## ఐబొమ్మ రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం

- 3 కోట్లు అకౌంట్‌లో ఫ్రీజ్ చేశామన్న సజ్జన్నార్
- కమిషనర్‌ను కృతజ్ఞతలు తెలిపిన సినీ పెద్దలు

03

## సింగరేణి ఉద్యోగుల కోసం పోరాటం

- డిపెండెంట్ ఉద్యోగాలను కాపాడుకోవాలి
- డిసెంబర్ 13న సిఎండి కార్యాలయ ముట్టడి
- ఖమ్మం జాగృతి బాటలో కవిత వెల్లడి

03

డిపెండెంట్ ఉద్యోగాలు కాపాడుకోలేని స్థితిలో ఇప్పుడు ఉన్నామని కవిత వ్యాఖ్యలు చేశారు.



# 46మంది సజీవదహనం

**సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం**

## డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు

- బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు
- మృతలంతా హైదరాబాద్ వాసులు
- మక్కాకు వెళుతుండగా ప్రమాదం




**హైదరాబాద్, నవంబర్ 17:** సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు సమీపంగా భారీ రోడ్డు ప్రమాదం సంభవించింది. మక్కా నుంచి మదీనా వెళుతున్న యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పెద్ద దుర్ఘటన చోటుచేసుకుంది. ఈమంటల్లో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపిన వివరాల ప్రకారం 54



మంది యాత్రికుల బృందం నవంబర్ 9 న హైదరాబాద్ నుంచి జెడ్డాకు బయలు దేరింది. నవంబర్ 23 వరకు టూర్‌ను ప్లాన్ చేశారు. వారిలో నలుగురు ముందుగానే కారులో మదీనాకు వెళ్లగా, మరో నలుగురు మక్కాలోనే నిలిచిపోయారు. మిగిలిన 46 మంది బస్సులో ప్రయాణం కొనసాగించారు. మదీనా నుండి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో బస్సు చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా అగ్నిప్రమాదం చెలరేగిందని తెలిపారు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరణించిన వారిలో మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల వారూ ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 1.30 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. యాత్రికులంతా నిద్రలో ఉండడం వల్ల మరణాలు అధికంగా నమోద య్యాయని అధికారులు భావిస్తున్నారు. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియాలోని జెడ్డా భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. 24 ఏళ్ల మొహమ్మద్ అబ్దుల్ షోయబ్ డ్రైవర్ పక్కన కూర్చోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. షోయబ్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి. గాయాల పాలైన షోయబ్‌ను హాస్పిటల్‌లో చేర్చారు. అయితే అతడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం బయటకు రాలేదు . ప్రమాదంలో షోయబ్ కుటుంబ సభ్యులందరూ చనిపోయినట్టు తెలుస్తోంది.

## ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి



**హైదరాబాద్, నవంబర్17:** సౌదీలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ప్రధాని మోడీ తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మదీనాలో జరిగిన ప్రమాదంలో భారతీయులు మరణించడం తనకు చాలా బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని మోడీ ప్రార్థించారు. రియాద్ లోని భారత రాయబార కార్యాలయం, జెడ్డాలోని కాన్సులేట్ సాధ్యమైనంత సహాయం అందిస్తున్నాయని తెలిపారు. భారత అధికారులు సౌదీ అరేబియా అధికారులతో సన్నిహితంగా ఉన్నారని పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి



**వెంటనే వివరాలు సేకరించాలని సీఎస్‌కు ఆదేశం**

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడి**

**హైదరాబాద్, నవంబర్ 17:** సౌదీ అరేబియా సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సీఎం వెంటనే స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని మీడియాలో వార్తలు వచ్చాయని.. ఈ ఘటనలో హైదరాబాద్ వాసులు కూడా ఉన్నారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఘటనలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారో వెంటనే తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు సీఎం. కేంద్ర విదేశాంగ శాఖ, సౌదీ ఎంబస్సి అధికారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. అవసరమైతే వెంటనే తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సీఎస్ రామకృష్ణారావు ఢిల్లీలోని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌ను అప్రమత్తం చేశారు. ఈ ప్రమాదంలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారనే వివరాలు సేకరించి వెంటనే అందించాలని సీఎస్ రామకృష్ణారావు కోరారు. సౌదీలో జరిగిన బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు తగిన సమాచారాన్ని, సహాయ సహాకారాలు అందించేందుకు సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సౌదీ అరేబియా ఘటనకు సంబంధించి పూర్తి వివరాల కోసం 91 79979 59754, ?91 99129 19545 ఈ నెంబర్లలో సంప్రదించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## దుర్ఘటనపై కేంద్రం ప్రత్యేక దృష్టి

**మృతుల కుటుంబాలు, క్షతగాత్రులను అన్ని విధాలా ఆదుకుంటాం**



**కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడి**

**హైదరాబాద్, నవంబర్17:** సౌదీ ప్రమాదంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. విదేశాంగ శాఖ అధికారులు, హోంమంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతోనూ మాట్లాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే సౌదీ ప్రభుత్వంతో మాట్లాడుతున్నారని సౌదీలోని భారత దౌత్యవేత్తలు తక్షణ సహాయక చర్యలు తీసుకుంటున్నారని బండి తెలిపారు. ఈ దుర్ఘటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 24ఐ7 కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 8002440003 (టోల్ ఫ్రీ), 0122614093, 0126614276, 0556122301 పేరిట హెల్ప్‌లైన్ ను ఏర్పాటు చేశామని, సహాయక సహకారాల కోసం ఆయా నెంబర్లకు ఫోన్ చేస్తే తగిన ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సౌదీ దుర్ఘటనలో బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సాయం అందిస్తామని, బాధితులకు సహాయర్థం పైన పేర్కొన్న టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేయాలని కోరారు. మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థించారు. భవిష్యత్తులో యాత్రికుల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు కేంద్రం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి

డిసెంబర్ 1 నుంచి 9 వరకు తెలంగాణ ప్రజాపాలన వారోత్సవాలు జరగనున్నాయి. వారోత్సవాల సమయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేబినెట్ నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సర్పంచ్ సహా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికల తరవాతే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గ భేటీలో చర్చించినట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితంనే లోకల్ బాడీ ఎలక్షన్‌లలో పునరావృతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల పదవీకాలం ముగిసి 20 నెలలు పూర్తయ్యాయి. ఇటీవల బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అంశం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై హైకోర్టు, సుప్రీం కోర్టు వ్యతిరేకంగా తీర్పునిచ్చాయి. రిజర్వేషన్లు 50శాతం దాటరాదన్న నిబంధనలను పాటించాలని సూచించాయి. మొత్తానికి డిసెంబర్‌లో ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కానుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నికల నిర్వహణ ఆలస్యమైన నేపథ్యంలో ఇక ఆలస్యం చేయొద్దని.. వీలైనంత తర్వగా లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహించాలని నిర్ణయించింది మంత్రివర్గం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్న నేపథ్యంలో తమ ప్రభుత్వం ప్రజల కోసం ఏం చేసిందనే విషయాన్ని ప్రజాపాలన వారోత్సవాల్లో వివరించాలని మంత్రివర్గం తీర్మానించింది. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రచారం చేసి.. లోక్‌బాడీ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేయాలని నిర్ణయించింది. ప్రజాపాలన వారోత్సవాలతో గ్రామ స్థాయి కేడర్‌లో మరింత ఉత్సాహం నింపి స్థానిక ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలని భావిస్తున్నారు.

## ప్రమాద మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా

**అజారుద్దీన్ నేతృత్వంలో సౌదీకి ప్రభుత్వ బృందం**

**అక్కడే అంత్యక్రియలకు ఏర్పాట్లు • తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం**

**హైదరాబాద్, నవంబర్ 17:** సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ. 5లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని నిర్ణయించింది. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. బాధితులకు అండగా నిలవాలని ఈ భేటీలో ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యేతోపాటు మైనార్టీ విభాగానికి చెందిన ఉన్నతాధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని సౌదీకి పంపాలనీ కేబినెట్ నిర్ణయించింది. బస్సు ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. బాధిత కుటుంబసభ్యులకు చెందిన ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరిని సౌదీ తీసుకెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సౌదీలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 45 మంది మరణించారు. వీరంతా హైదరాబాద్ వాసులని తెలంగాణ హజ్ కమిటీ ఒక ప్రకటన వెల్లడించింది. మృతుల్లో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారని తెలిపింది. హైదరాబాద్‌లోని మొత్తం 4 ట్రావెల్ ఏజెన్సీల ద్వారా నవంబర్ 9వ తేదీన వీరంతా ఉమ్రాకు బయలుదేరి వెళ్లారు. క్కా యాత్ర పూర్తి చేసుకుని వారంతా మదీనాకి వెళ్తున్న సమయంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన నజీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది ఈ ప్రమాదంలో మరణించారు.

## పదిమంది ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ

**స్పీకర్ తీరును తప్పపట్టిన సుప్రీం**

**నాలుగు వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ఆదేశం**

**న్యూఢిల్లీ, నవంబర్ 17:** తెలంగాణ స్పీకర్ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై మీరు నిర్ణయం తీసుకుంటారా? మేము తీసుకోవాలా ? అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నించింది. ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో కోర్టుధిక్కర పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోక పోవడంపై కేటీఆర్ కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం విచారణ జరిగింది. కోర్టుధిక్కారంపై నాలుగు వారాల్లోగా జవాబు చెప్పాలని స్పీకర్‌కి దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్. గవాయి ధర్మాసనం విచారణ జరిపింది. మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోకపోవడం కోర్టు ధిక్కారమే.. రోజువారీగా విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ బీఆర్ గవాయి స్పష్టం చేశారు. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తి చేస్తామని స్పీకర్ తరఫున న్యాయవాదులు అభిషేక్ సింగ్, ముకుల్ రోహత్గి వెల్లడించారు. తెలంగాణలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఈలోపు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. కేసు విచారణను కూడా 4 వారాలకు వాయిదా వేసింది. తెలంగాణలో పదిమంది ఎమ్మెల్యేల అనర్హత అంశానికి సంబంధించి దాఖలైన మూడు వేర్వేరు పిటిషన్లు సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చాయి. ఆ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి దాఖలు చేసిన పిటిషన్లపై మూడునెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని జులై 31న జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. అయితే విభిన్న కారణాలవల్ల ఆలోపు నిర్ణయం తీసుకోవడం సాధ్యం కానందున స్పీకర్‌కు మరో రెండునెలలు గడువు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ శాసనసభ కార్యదర్శి దాఖలు చేసిన మిసిలేనియస్ అప్లికేషన్ సీజేఐ ధర్మాసనం ముందు 14వ నంబరులో లిస్ట్ అయింది. ఈక్రమంలో ఆయా పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది.

## బీహార్‌లో బీజేపీ ఓట్ చోరీ సుస్పష్టం

- ఓట్లు వచ్చినా సీట్లు తగ్గిన మహాకూటమి
- ఓట్లు తగ్గినా సీట్లు బిజెపికి పెరిగాయి
- గాంధీభవన్ ముందు యూత్ కాంగ్రెస్ నిరసన
- టీపీసీసీ చీఫ్ మహేశ్, మంత్రి పొన్నం




**హైదరాబాద్, నవంబర్ 17:** బీహార్‌లో దొడ్డి దారిన ఎన్డీయే కూటమి విజయం సాధించిందని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ఓట్ చోరీ నీ నిరసిస్తూ గాంధీ భవన్ ముందు యూత్ కాంగ్రెస్ నేతల ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్నికలు జరగాలన్నారు. యువజన కాంగ్రెస్ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్ని చైతన్య వంతం చేసే విధముగా ఉందని కొనియాడారు. ఓట్ చోరీపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారన్నారు. ఓటు విలువ తెలియక ఉండటం శోచనీయమన్నారు. బీహార్ ఎన్నికల్లో సామాన్యులకు తెలియని విషయాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఓటు శాతం తక్కువగా వచ్చి ఎన్డీయే సీట్లు గెలవడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. బీహార్‌లో ఓట్ చోరీతో ఎన్డీయే కూటమికి సీట్లు వచ్చాయని ఆరోపించారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా బీహార్‌లో ఎన్డీయే కూటమికి సీట్లు గెలుచుకుందన్నారు. దేశ భవిష్యత్ కి విఘాతం కలిగించే విధంగా ఓట్ చోరీ ఉందన్నారు. ఓట్ శాతం మహాఘట్ బంధన్ కి ఎక్కువ వస్తే.. ఎన్డీయే కూటమికి సీట్లు పెరిగాయని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. రేపటి నుంచి తెలంగాణలో ఓట్ చోరీ సంతకాల సేకరణ ముమ్మరంగా జరుగుతుంది.. తెలంగాణలో సర్ పేరిట ఓట్లు తొలగించే ప్రమాదం పొంచి ఉందని టీపీసీసీ ఛీఫ్ వ్యాఖ్యానించారు. భాజపా అధికారంలోకి రావడానికి అనేక రకాలుగా ఓట్లు తొలగించి చోరీకి పాల్పడుతోందని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలపనున్నట్లు చెప్పారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా గాంధీభవన్‌లో తెలంగాణ యువజన కాంగ్రెస్ మహా నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నంతో పాటు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ యూత్ కాంగ్రెస్ సైనికులుగా మారి ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి శక్తివంతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. దేశవ్యాప్తంగా ఓటుచోరీపై నిరసనలు ఉధృతం చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఇంటింటికి తీసుకెళ్లాలని చెప్పారు. అలాగే, సౌదీ బస్సు ప్రమాదంలో మృతి చెందిన యాత్రికులకు యూత్ కాంగ్రెస్ నివాళులు అర్పించింది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం 18 నవంబర్ 2025 కరీంనగర్ 3

# పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన

- ఎనుమాముల మార్కెట్‌లో నిలిచిన కొనుగోళ్లు
- సీసీఐ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు
- కేంద్ర, రాష్ట్రాలది మొద్దు నిద్ర అంటూ కేటీఆర్ విమర్శలు



**వరంగల్, నవంబర్ 17:** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లపై తీవ్ర గందరగోళం నెలకొంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ తీరుపై రైతులు, జిన్నింగ్ మిల్లర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీఐ కొత్త కొర్రీలతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు, వ్యాపారులు తెలిపారు. ఈ క్రమంలో నేటి నుంచి జిన్నింగ్ మిల్లుల బంద్‌కు వ్యాపారులు పిలుపునిచ్చారు. బంద్ పిలుపు నేపథ్యంలో రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకురాని పరిస్థితి. దీంతో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ బోసిపోయింది. పత్తి కొనుగోళ్లపై ఉమ్మడి వరంగల్ జిల్లా రైతుల్లో ఆందోళన నెలకొంది. తీసిన పత్తిని అమ్ముకోలేక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. పత్తి రైతుల బాధలపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు స్పందిస్తూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతుంటే ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఏం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. మద్ధతు ధర రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే... మంత్రులు, ఎమ్మెల్యేలు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఉన్నారని ఫైర్ అయ్యారు. రైతుల కు మద్దతు ధర కోసం బీఆర్ఎస్ నిరసనకు దిగుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపొందారని.. నీళ్లు బంద్ చేస్తాం, పెన్షన్లు బంద్ పెడతామని బెదిరించారని మరో బీఆర్ఎస్ నేత రాజయ్య ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని వ్యాఖ్యలు చేశారు. పత్తి రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు పెన్షన్ రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దొంగే దొంగా అన్నట్టుగా రేవంత్ పాలన ఉందనిమండిపడ్డారు. పత్తి కొనుగోళ్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పత్తిని పండించిన తెలంగాణ రైతన్నలు, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల మార్కెట్ యార్డుల్లో పడిగాపులు పడుతున్నారని చెప్పారు. కళ్ల ముందే పండించిన పత్తి ఈ చలికాలపు తేమకు పాడవుతోంటే ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేమో మొద్దు నిద్ర నటిస్తున్నాయని మండిపడ్డారు. నెల రోజుల్లో 28 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యం కాగా కేవలం 1.12 లక్షల టన్నుల పత్తి కొనుగోలు చేశారంటేనే రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ళ సంక్షోభానికి అద్దం పడుతోందని ధ్వజమెత్తారు. తేమశాతం, కపాస్ మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్, మిల్లుల గ్రేడింగ్ అంటూ కుంటి సాకులతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు నిరాకరిస్తుంటే, దానికి జిన్నింగ్ మిల్లుల అవినీతి తోడై రైతన్న నడ్డి విరుస్తున్నాయని చెప్పారు. మద్ధతు ధర దొరకక, మధ్య దళారులకు తెగనమ్ముకుని రైతులు నష్టాల పాలవుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు వెంటనే పత్తి కొనుగోలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు

# ఐబొమ్మ రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం

**రవి హార్డ్ డిస్క్‌లో 21వేలకు పైగా సినిమాలు**
**బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసేలా పైరసీ**
**పైరసీ ద్వారా 20కోట్లు సంపాదించిన రవి**
**3 కోట్లు అకౌంట్‌లో ఫ్రీజ్ చేశామన్న సజ్జన్నార్**
**కమిషనర్‌ను కృతజ్ఞతలు తెలిపిన సినీ పెద్దలు**



**హైదరాబాద్, నవంబర్ 17:** పైరసీతో సినీ పరిశ్రమకు భారీ నష్టం కలిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ అన్నారు. పైరసీని అరికట్టే క్రమంలో ఐ బొమ్మ రవిని అరెస్ట్ చేశామన్నారు. ఐ బొమ్మ రవిపై మూడు పైరసీ కేసులున్నాయని తెలిపారు. రవి.. వెబ్ సైట్ డిజైన్, డెవలపింగ్‌లో ఆరితేరాడని, సీక్రెట్ కెమెరాలతో కొత్త సినిమాలను పైరసీ చేస్తాడని తెలిపారు. దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకు ఛాలెంజ్ చేసిన ఐ బొమ్మ రవి ప్రస్తుతం జైల్లో ఊచలు లెక్కపెడుతున్నాడు. రవి అరెస్ట్‌పై సీపీ సజ్జనార్ సినీ ప్రముఖులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పైరసీపై సంచలన విషయాలు బయటపెట్టారు. ఐ బొమ్మ రవి హార్డ్ డిస్క్ లలో దాదాపు 21 వేలకు పైగా సినిమాలు ఉన్నాయని తెలిపారు. పైరసీ ద్వారా రవి రూ. 20 కోట్లు సంపాదించాడని, అందులో రూ. 3 కోట్లు ఫ్రీజ్ చేశామని చెప్పారు. రవికి ఇంటర్నేషనల్ లింక్స్ ఉన్నాయని, ఈ కేసు చేధించేందుకు జాతీయ స్థాయి సంస్థల సహకారం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఐ బొమ్మ రవి దగ్గర 50 లక్షల మంది సమాచారం ఉందని వెల్లడించారు. డేటా కలెక్షన్ కోసం ఐ బొమ్మ రవి మాస్టర్ మైండ్ ఉపయోగించాడని సీపీ వివరించారు. ఒక సైట్‌ను బ్లాక్ చేస్తే.. మరో సైట్‌ను డెవలప్ చేస్తాడని వెల్లడించారు. రవి సైట్ ఓపెన్ చేయగానే బెట్టింగ్ యాప్స్ అట్రాక్ట్ చేస్తాయని, బెట్టింగ్ యాప్స్‌తో జనం వేల కోట్లు నష్టపోయారని వ్యాఖ్యానించారు. కస్టడీకి ఇస్తే ఐ బొమ్మ రవి నుంచి పూర్తి వివరాలు రాబడుతామని, ఆయన నెట్‌వర్క్‌లో ఉన్న మిగతా వారిని కూడా అరెస్ట్ చేస్తామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సోమవారం హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో సినీ పెద్దలు భేటీ అయ్యారు. అగ్ర కథానాయకులు చిరంజీవి, నాగార్జునలతో పాటు దర్శకుడు రాజమౌళి, నిర్మాత దిల్‌రాజు, దగ్గుబాటి సురేశ్ ఈ భేటీలో పాల్గొన్నారు. ఇటీవల పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినీపెద్దలు సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. పైరసీతో సినీ రంగానికి చాలా నష్టం జరిగిందని తెలిపారు. దీన్ని కట్టడి చేయడంలో భాగంగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. పైరసీకి సంబంధించి అంతకు ముందు ప్రశాంత్, శివరాజ్‌ను కూడా అరెస్టు చేశాం. ఇమ్మడి రవి సమాజానికి చాలా నష్టం చేకూర్చాడు. పైరసీ ద్వారా నష్టం చేయడమే కాకుండా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. దీంతో చాలా మంది చనిపోయారు. ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే కొత్త సైట్‌ను తయారు చేశాడు. ఇలా65 మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించాడు. 21 వేల సినిమాలు అతడి హార్డ్ డిస్క్‌లో ఉన్నాయి. 1972లో విడుదలైన గాడ్‌ఫాదర్ నుంచి మొన్న వచ్చిన ఓజీ వరకు అందులో ఉన్నాయి. రూ.20 కోట్లు పైరసీ ద్వారా సంపాదించాడు. అందులో రూ.3 కోట్లు సీజ్ చేశాం. 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా రవి వద్ద ఉంది. ఇంత డేటా అతడి వద్ద ఉండటం ప్రమాదకరం. దీన్ని సైబర్ నేరగాళ్లు వాడుకునే అవకాశం ఉందని సజ్జనార్ వెల్లడించారు. విశాఖకు చెందిన ఇమ్మడి రవి బీఎస్సీ కంప్యూటర్స్ చదివాడు. అతడు వేరే పేర్లతో మహారాష్ట్రలో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డులు తీసుకున్నాడు. మొదటి నుంచి నేర ప్రవృత్తితో ఉన్నాడు. సినీరంగం అప్రమత్తమై ఫిర్యాదు చేసినప్పుడు పోలీసులు అతడి వెంట పడ్డారు. దీంతో భారత పౌరసత్వాన్ని వదిలి కరేబియన్ దీవుల్లో ఉన్న సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ దేశ పౌరసత్వం తీసుకున్నాడు. ఫ్రాన్స్‌లో ఉంటూ వివిధ దేశాలు తిరిగేవాడు. 2019లో ఐబొమ్మ ప్రారంభించి 21 వేల సినిమాలు పైరసీ చేశాడు. అమెరికా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్‌లో సర్వర్లను పెట్టాడు. 110 డొమైన్స్ కొనుక్కున్నాడు. ఒకటి బ్లాక్ చేస్తే మరొకటి ఓపెన్ చేస్తూ పైరసీ సినిమాలు విడుదల చేశాడు. ఈ రాకెట్‌లో ఉన్న మిగతా వాళ్లను కూడా బయటకు తీసుకువస్తాం అని సజ్జనార్ తెలిపారు. ఇదిలావుంటే ఈ కేసులో కీలకంగా వ్యవహరించి రవిని అరెస్ట్ చేసిన పోలీస్‌లను సినీ ప్రముఖులు చిరంజీవి, రాజమౌళి తదితరులు సన్మానించారు.

# బీజేపీ గెలిస్తే ఈవీఎంల ట్యాంపర్

**మీరు గెలిస్తే ప్రజాస్వామ్యబద్ధమా**
**జూబ్లీహిల్ ఓటమితో కుంగిపోయేది లేదు**
**కాంగ్రెస్‌పై ఈటల రాజేందర్ విమర్శలు**



**హైదరాబాద్, నవంబర్ 17:** ఉప ఎన్నికల్లో అధికార పార్టీ గెలవడం సహజమే అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గెలిచినా, ఓడినా.. అధికారం ఉన్నా, లేకపోయినా దశాబ్దాలుగా కాషాయ జండా పట్టుకుని ప్రజల కోసం పని చేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. గెలిస్తే బీజేపీ వాళ్ళు ఈవీఎంలను ఏదో చేశారని అంటున్నారు. మరి జూబ్లీహిల్స్ ఎన్నికలో ఈవీఎం మేనేజ్ చేశారా?, దొంగ ఓట్లు నమోదు చేయించారా?. తెలంగాణలో, కర్ణాటకలో కూడా మీరే గెలిచారు, మరి అక్కడ కూడా అలానే చేశారా?. మీరు గెలిస్తే ఒక న్యాయం.. మేము గెలిస్తే ఓట్ చోరీ అని అంటారా?. ఏం చేస్తావో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలి, ఇలాంటి ఆరోపణలు కాదు. బరిగీసి కొట్లాడే తత్వం లేనప్పుడు పార్టీ ముందుకు పోయే అవకాశం లేదు. అధికార పార్టీ హంగుల వల్ల ఉపఎన్నికల్లో గెలుస్తుంది. పార్టీ అంటే నాయకులు అందరూ బాధ్యత తీసుకుంటారు. కిషన్ రెడ్డి గారినో, ఇంకొకరినో బాధ్యులు చెయ్యలేం. జూబ్లీహిల్స్‌లో ఎమ్మెల్యే చనిపోయిన వెంటనే బీజేపీ తిరిగి ఉంటే ఫలితం వేరుగా ఉండేదన్నారు. వేలాది మంది బీజేపీ కారకర్తలు, వందల మంది నాయకుల భవిష్యత్తు కోసం మాట్లాడుతున్నా.. సీఎం, మంత్రులు, కొంతమంది అవగాహన లేని నాయకులు మాట్లాడుతున్న మాటలు వింటున్నా అని ఎంపీ ఈటల చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితంపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. బీజేపీ కార్యకర్తల్లారా.. జూబ్లీహిల్స్ ఎన్నిక ఓడిపోగానే కుంగిపోవద్దని, భవిష్యత్తు మనదే అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ ఆ ఎన్నిక కోసం ఎదురుచూశారు. స్వయంగా కేసీఆర్ వచ్చి దళితబంధు ప్రకటించినా గెలవలేకపోయారు. తెలంగాణ వచ్చిన తరువాత 9 ఉప ఎన్నికలు జరిగితే.. 7 సార్లు అధికార పార్టీనే గెలిచింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లో గెలిచింది. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అధికార పార్టీ అనేక ప్రలోభాలు పెట్టీ మరీ గెలిచారు. కేసీఆర్ ఎన్ని చేశారో వీరు కూడా అవే చేశారు. తెలంగాణలో డివిజన్ పాలిటిక్స్ తో అధికారంలోకి రాలేము. బీహార్లో మాకు ఇన్ని సీట్లు వచ్చాయి అంటే అందరి మద్దతు ఉంది. ట్రిపుల్ తలాక్ లాంటివి పని చేసాయి. మా సర్ సంగ్ చాలక్ ఒక గొప్ప మాట చెప్పారు.. ఒక జాతిని విస్మరించి దేశాన్ని నిర్మాణం చేయలేమని చెప్పారు. మోడీ గారు ప్రధాని కాగానే ఒక మెసేజ్ ఇచ్చారు. ప్రజలకు ఇప్పటి వరకు ఏం చేసావు, ఇక ముందు ఏం చేస్తావు అని చెప్పి ప్రజలను ఓట్లు అడగాలి' అని ఎంపీ ఈటల చెప్పారు.

# అక్రమంగా నిర్మించిన సంధ్యా కన్వెన్షన్ కూల్చివేత

**హైకోర్టు ఆదేశాలతో హైడ్రా చర్యలు**

**హైదరాబాద్, నవంబర్ 17:** భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపారు. అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో గచ్చిబౌలిలో సోమవారం భారీ కూల్చివేతలు చేపట్టారు. ఎఫ్‌సీఐ లే అవుట్‌లో అక్రమంగా నిర్మించిన సంధ్యా కన్వెన్షన్ భవనాలను నేలమట్టం చేశారు. హైడ్రాలిక్ జాక్ క్రషర్‌తో నిర్మాణాలను కూల్చివేశారు. తమ ప్లాట్లను ఆక్రమించి సంధ్యా శ్రీధర్ రావు రోడ్లు వేశారని తెలంగాణ హైకోర్టును బాధితులు ఆశ్రయించారు. ఈ క్రమంలో సంధ్యా శ్రీధర్ రావు అక్రమాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది హైకోర్టు. న్యాయస్థానం ఆదేశాలతో హైడ్రా అధికారులు చర్యలు చేపట్టారు. అయితే, అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు దూకుడుతో ముందుకెళ్తున్నారు. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని అధికారులకు ఫిర్యాదులు వస్తే శరవేగంగా చర్యలు చేపడుతున్నారు. హైడ్రా అధికారులు తమకు అండగా నిలవడంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





# సింగరేణి ఉద్యోగుల కోసం పోరాటం

**డిపెండెంట్ ఉద్యోగాలను కాపాడుకోవాలి**

**డిసెంబర్ 13న సిఎండి కార్యాలయ ముట్టడి ● ఖమ్మం జాగృతి బాటలో కవిత**

**ఖమ్మం, నవంబర్ 17:** డిపెండెంట్ ఉద్యోగాలు కాపాడుకోలేని స్థితిలో ఇప్పుడు ఉన్నామని జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. డిసెంబర్ 13న సింగరేణి సీఎండీ కార్యాలయాన్ని ముట్టడి చేయబోతున్నామని ఖమ్మం జిల్లాలో జాగృతి బాటలో కవిత ప్రకటించారు. సింగరేణి ఉద్యోగం ఒక కుటుంబానికి ఇన్సూరెన్స్ లాంటిదని... డిపెండెంట్ ఉద్యోగాల కోసం పోరాటం చేస్తామన్నారు. సోమవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీ సింగరేణిలో కార్మికులతో కవిత మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్లుగా మెడికల్ బోర్డ్ కోసం కొట్లాడుతున్నామన్నారు. సింగరేణి గని కార్మికులకు ఇన్‌కమ్ ట్యాక్స్ కట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని.. 'మీకోసం పోరాటం చేసే మాకు అండగా ఉండాలి అని కోరుతున్నాం' అని కవిత అన్నారు. కొత్త బొగ్గు బ్లాక్‌లు సింగరేణికి అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రం బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ వ్యక్తులకు వేలం వేయడాన్ని ఒప్పుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం సింగరేణికి అక్షరాలా రూ.40 వేల కోట్ల అప్పు ఉందని తెలిపారు. సింగరేణి కార్మికుల కోసం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేయాలని కోరుతున్నామన్నారు. ఆసుపత్రి నిర్మాణం చేసే లోపు కార్పోరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు పెర్మినెంట్ అయ్యేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు. బొగ్గు బావిలోకి దిగే ముందు మైసమ్మకు మొక్కుకుని జాగ్రత్తగా ఉండాలని కవిత సూచించారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుల బంగారం బిస్కెట్ల పట్టివేత

**ఇస్త్రీ పెట్టెలో దాచి తెస్తుండగా గుర్తించిన అధికారులు**




**హైదరాబాద్, నవంబర్ 17:** విమానాశ్రయంలో ఓ ప్రయాణీకుడిని అనుమానించి తనిఖ్ చేయగా బంగారం బిస్కట్లు బయటపడ్డాయి. బయటకు వస్తున్న అతడిపై అనుమానం వచ్చిన ఎయిర్ పోర్ట్ సిబ్బంది.. అతడి లగేజీ చెక్ చేశారు.. ఎమి దొరకలేదు.. మళ్లీ అనుమానంతో మరో సారి గట్టిగానే తనిఖీలు చేపట్టారు.. దీంతో అసలు విషయం బయటపడింది. ఇస్త్రీ పెట్టెలో లక్షల విలువైన బంగారాన్ని చూసిన ఎయిర్ పోర్ట్ అధికారులు నోరు వెళ్లబెట్టారు. ఇస్త్రీ పెట్టెలో ఏకంగా రూ.1.55 కోట్ల విలువైన బంగారం దాచడంతో ..అక్కడున్న వాళ్లంతా అవాక్కయ్యారు. ఈ ఘటన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో జరిగింది. వైఎస్‌ఆర్ కడప జిల్లా పొద్దుటూర్‌కు చెందిన ఓ వ్యాపారి ఇటీవల షార్జాకు వెళ్లాడని అధికారులు వెల్లడించారు. అయితే అతడు షార్జా నుంచి 1200 గ్రాముల బరువున్న 11 బంగారం బిస్కెట్లను తీసుకొచ్చాడు. ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారుల చెకింగ్స్ నుంచి తప్పించుకోగలిగాడు. అయినప్పటికి గ్రీన్ ఛానల్ నుంచి బయటకు వెళ్లిపోతున్న టైంలో తమకు అడ్డంగా దొరికిపోయాడని అధికారులు చెప్పుకొచ్చారు. దొరికిన బంగారాన్ని స్వాధీనం చేసుకుని.. నిందితుడితో పాటు.. మరో వ్యక్తిని డీఆర్‌ఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ బంగారం ఏపీలోని ప్రొద్దుటూరుకు చెందిన మరో వ్యక్తి కోసం తీసుకువచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

# ల్యాబ్ టెక్నిషియన్ పోస్ట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, నవంబర్ 17:** వివిధ విభాగాల్లో 1,284 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ – ఎఎ పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షా ఫలితాలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఈ పోస్టులకు ఎంపికైన వారి జాబితాను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా విడుదల చేశారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తన అధికారిక వెబ్‌సైట్‌లో ఈ అభ్యర్థుల జాబితాను అందుబాటులో ఉంచింది. ఈ ఉద్యోగాలకు పరీక్ష రాసిన అభ్యర్థులు ఫైనల్ మెరిట్ లిస్ట్‌ను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. తెలంగాణ వైద్యారోగ్య శాఖలో 1,284 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ జారీ కాగా.. 24,045 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పోస్టులకు సంబంధించి పరీక్షను 2024, నవంబర్ 10వ తేదీన నిర్వహించారు. మొత్తం 23,323 మంది ఈ పరీక్షకు హాజరయ్యారు. మెరిట్ లిస్ట్ సిద్ధం చేసి.. సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసిన ప్రభుత్వం.. తాజాగా ÷నైల్ మెరిట్ లిస్ట్(ఉద్యోగానికి ఎంపికైన వారి జాబితా)ను విడుదల చేసింది. కొత్తగా ఎంపికైన అభ్యర్థులను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బోధనాస్పత్రులు, జిల్లా, ఏరియా ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నియమించనున్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...


సంపాదకీయం

# గెలుపుతో సమస్యలు విస్మరించరాదు!

తెలంగాణలో కేవలం కెసిఆర్, కెటిఆర్ అహంకారం వల్లనే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేసారు. అదికూడా బండి సంజయ్‌ను బిజెపి అధ్యక్షుడిగా తొలగించడంతో బిజెపి వైపు ఉన్న సానుకూల పవనాలు రేవంత్ వైపు చూపించారు. ఇది రెండేళ్ల క్రితం నాటి ఎన్నికల ముందు పరిస్థితి. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదు. ఎందుకంటే బండిని తొలగిచగానే బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యయాని క్షేత్రస్థాయిలో కూడా ప్రజలు చర్చించుకుని ముక్కున వేలేసుకున్నారు. అందుకే అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను దెబ్బకొట్టి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో రెండు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా ప్రజలు రేవంత్‌ను నమ్మి గెలిపించారు. ఇది కూడా కేవలం రేవంత్ వ్యూహం వల్లనే అని చెప్పక తప్పదు. అయితే అన్నింటికిమించి ఆరు గ్యారెంటీ లను ప్రస్తావిస్తూ..అన్ని హామీలను నెరవేర్చామని కాంగ్రెస్ పదేపదే ప్రకటిస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న అనేక సమస్యలను అసలు పరిష్కారం దిశగా చూడడం లేదు. ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు అలాగే ఉన్నాయి. అనేక భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని వార్తలు ప్రచురితం అవుతున్నా పట్టించు కోవడం లేదు. దేవాదాయ శాఖ భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. వాటి గురించి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకే తెలియదు. అసలు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో ఆమె తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. అటవీ భూములు పరిస్థితి అలాగే ఉంది. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు దెబ్బతిన్నాయి. హైదరాబాద్‌లో రోడ్ల అధ్వానంనం గురించి మంత్రి కోమటిరెడ్డికి కూడా పట్టింపు లేదు. అంతెందుకు వరంగల్ హైవేలో రోడ్డను బాగు చేద్దామన్న సోయి లేదు. లంచం ఇవ్వనిదే ఉద్యోగులు ఏ పనీ చేయడం లేదు. ఉద్యోగులను గట్టిగా అదిలించ లేకపోతున్నారు. ఒకరిద్దరు ఎసిబికి చిక్కుతున్నా అది ప్రభావం చూపడం లేదు. గ్రామాల్లో తెల్లరేషన్ కార్డు విధానం తీవ్రంగా దుర్వినియోగం అవుతోంది. రేషన్ బియ్యం కొత్త వ్యాపార దందాకు తెరతీసింది. దీనిపై పౌరసరఫరాలశాఖ మంత్రికే తెలియడం లేదు. ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఇవి మచ్చుకు తీసుకుని చర్చిస్తున్న అంశాలు మాత్రమే. ఫీజు రియంబర్స్‌మెంట్ దోపిడీ, ఆరోగ్యశ్రీ దోపిడీలు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ కూడా సిఎంగా రేవంత్ రెడ్డిపైనే ప్రభావం చూపుతాయి. మంచి జరిగితే ఎలాగైతే పేరు వస్తుందో చెడు జరిగినా సిఎంగా రేవంత్‌పైనే ప్రభావం చూపుతాయి. ఎంతసేపు ఉప ఎన్నికల్లో గెలిచమనో, బిసి రిజర్వేషన్లను అమలు చేశామనో లేఓ అమలు చేయ-ంబోతున్నామనో చెబితే సమస్యలను పరిష్కరించి నట్లు కాదు. చిన్న సమస్యను కూడా సీరియస్‌గా తీసుకని పరిష్కరించాలి. ఇల్లు అలకగానే పండగ కాదన్నట్లు ఒక ఉప ఎన్నికను సర్వశక్తులూ ఒడ్డి గెలిచనంత మాత్రాన అంతా అనుకూలంగా ఉందని భావిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతానికి రేవంత్‌రెడ్డి పైచేయి సాధించారు. అందులో అనుమానం లేదు. అలాగని ప్రజాభిమానాన్ని చూరగొనడానికి ఆయన ఇంకా ప్రయత్నించాలి. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా ఆయన వెంటనే చర్యలు తీసుకోవాలి. పార్టీలో క్రమశిక్షణ నెలకొల్పడంతో పాటు, మంత్రులను పనిచేసేలా అదిలించాలి. రెండేళ్ల వార్షికోత్సవం జరుపుకోవడానికి ముందు ఈ రెండేళ్ల పాలనలో మంచి చెడులను సమీక్షించుకోవాలి. మధ్య తరగతి, ఆపై వర్గాల ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉంది. హైదరాబాద్ నగర్ సమస్యలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రజల మనసు గెలుచుకోవాలి. ఉప ఎన్నిక అంటే పార్టీ యంత్రాంగం అంతా మోహరిస్తుంది. సాధారణ ఎన్నికల్లో అలా చేయడం సాధ్యం కాదు. వనరులు కూడా అంతంత మాత్రంగానే ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత వస్తోంది. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల వ్యవధి ఉన్నందున ఈ పరిస్థితిని అధిగ మించడానికి అవకాశం ఉంది. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ గెలవడంతో ఇక అంతా మంచి చేశామని, ప్రజలు తమవెంటే ఉన్నారని, కెసిఆర్ పని అయిపోయిందని అంటే ప్రజలు సహించరు. ముఖ్యమంత్రిగా రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాల ప్రజల మనోగతం తెలుసు కోవాలి. ప్రజల్లో ఏయే అంశాలపై అసంతృప్తి ఉందో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తన స్థానం పటిష్ఠం అయినందున ప్రజలకు సంబంధించిన సామాన్య సమస్యలపై దృష్టి సారించాలి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద రేవంత్‌రెడ్డి పరపతి పడిపోతోందని ప్రచారం చేసిన వారికి జూబ్లీఅహిల్ విజయంతో సమాధానం చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్న ప్రచారం గత కొంత కాలంగా జోరుగా జరుగుతోంది. ఈ పరిస్థితులలో ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి లాభించడం ఎలా ఉన్నా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠ పెరగడానికి మాత్రం దోహదం చేసిందనే చెప్పాలి. ఇదే సమయంలో ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో రేవంత్ పట్టు సాధించాలి. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పరిస్థితి మరింత దారుణంగా మారింది. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం పైనే ఆ పార్టీ నాయకులు, శ్రేణులకు నమ్మకం పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ రెండేళ్లుగా తనను ఎవరు ఎన్ని విధాలుగా విమర్శించినా, హేళన చేసినా రేవంత్‌రెడ్డి ఓపికతో వెళుతున్నారు. అవకాశం కోసం ఎదురుచూస్తూ వచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రూపంలో ఆయనకు ఆ అవకాశం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో,పదునైన వ్యూహ రచనతో విజయాన్ని అందుకున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంతో రాష్ట్ర రాజకీయాలలో గానీ, ప్రజల జీవితాలలో గానీ మార్పులు రావు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయి ఉంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూలిపోక పోయినా, వ్యతిరేకత మాత్రం విపరీతంగా పెరిగేది. రేవంత్‌రెడ్డి నాయకత్వానికి ఇప్పుడు వచ్చిన ప్రమాదం లేదు. అయితే ఆయన ఎంతగా క్షేత్రస్థాయిలోకి వెళ్లగలిగితే అంతగా ప్రజల్లో స్థానం సాధిస్తారు. లేకుంటే ఈ మూడేళ్లలోనే గడ్డు పరిస్థితులు ఎదుర్కోక తప్పదు.

# బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

**అల్లర్లలో కాల్పులకు ఆదేశించారన్న అభియోగం**

**ఢాకా ట్రిబ్యునల్ కోర్టు సంచలన తీర్పు**



**ఢాకా,నవంబర్ 17:** ఢాకా అల్లర్లకు కారణమంటూ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అక్కడి కోరటు ఉరిశిక్ష విధించింది. దశాబ్దాల పాటు ఆ దేశ రాజకీయ చరిత్రను తానై నడిపించిన ఆమెను 'ఉక్కు మహిళ'గా వ్యవహరిస్తుంటారు. కానీ, తన హయాంలో ఏర్పడ్డ ట్రిబ్యునలే.. ఇప్పుడు ఆమెకు మరణశిక్ష విధించింది. ఇటీవలి అల్లర్ల తరవాత ఆమె భారత్‌లో ఆశ్రయం పొంది ప్రవాస జీవితం గడుపుతున్నారు. ఆమె ప్రభుత్వం అసమ్మతిని అణచివేసిందని, మీడియాపై ఆంక్షలు విధించిందని, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసిందని, భద్రతా శక్తుల అధికారాలను పెంచిందనే ఆరోపణలు వచ్చాయి. 2024లో స్వాతంత్య పోరాట వీరుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటాకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థి నిరసనలు చివరికి దేశవ్యాప్త తిరుగుబాటుగా మారాయి. ఈ నిరసనలే హసీనా పాలనను అంతం చేశాయి. ఆమె ప్రభుత్వం చేపట్టిన భద్రతా చర్యల వల్ల హింస పెరిగింది. ఇది జులై తిరుగుబాటుగా మారింది. ఈ అల్లర్లలో 1,400 మంది వరకు మరణించారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదించింది. ఆందోళనల కారణంగా హసీనా అధికారం నుంచి వైదొలగి భారత్‌లో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. అనంతరం బంగ్లాలో మహ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడ్డ మధ్యంతర ప్రభుత్వం 'అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్'ను పునరుద్ధరించింది. యుద్ధ నేరాలకు పాల్పడిన వారిని విచారించేందుకు ఆమే ఒకప్పుడు దీన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే ట్రిబ్యునల్ 2024 నాటి అల్లర్ల విషయంలో హసీనాపై మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాల ఆరోపణలు మోపింది. నెలల తరబడి విచారణ జరిపి సోమవారం మరణశిక్ష విధించింది. తన ఎదుగుదలకు తోడ్పడిన దేశమే ఇప్పుడు తన పతనాన్ని శాసించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు హసీనా. భారత ఆశ్రయంలో ఉంటూ సరిహద్దు ఆవల ఉన్న బంగ్లాదేశ్ భవిష్యత్తుపై మథనపడుతున్నారు. తనకు విధించిన మరణ శిక్షను ఖండించారు. తీర్పు మోసపూరితమన్నారు. అక్కడి ప్రభుత్వమే కుట్రపూరితంగా తనకు శిక్ష పడేలా చేసిందని ఆవేదన చెందారు. తనను తాను నిరూపించుకోవడానికి కోర్టు అవకాశం ఇవ్వలేదని వాపోయారు. నాటి తూర్పు పాకిస్థాన్‌లోని తుంగిపారాలో 1975 ఆగస్టులో జరిగిన సైనిక తిరుగుబాటు హసీనా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ ఘర్షణల్లో ఆమె తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులు ఇంకా కుటుంబ సభ్యులు హత్యకు గురయ్యారు. ఆ సమయంలో విదేశాల్లో ఉండటం వల్ల హసీనా, ఆమె చిన్న చెల్లెలు రెహానా మాత్రమే బతికి బయటపడ్డారు. నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ఆమెకు ఆశ్రయం ఇచ్చారు. ఆరు సంవత్సరాల తర్వాత 1981 మేలో బంగ్లాదేశ్‌కు హసీనా తిరిగొచ్చారు. దేశానికి రాకముందే ఆమెను అవామీ లీగ్ పార్టీ తమ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. దేశానికి తిరిగి వచ్చే సరికే హసీనా ప్రధాన ప్రత్యర్థి ఖలీదా జియా ఆమె కోసం వేచి చూస్తున్నారు. హసీనా మొదటిసారి 1996లో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. 2001లో అధికారం కోల్పోయారు. 2008లో భారీ విజయం సాధించి సుదీర్ఘ పాలన మొదలుపెట్టారు. 2014, 2018 ఎన్నికల్లోనూ అవామీ లీగ్ పార్టీయే గెలిచింది. దీంతో ప్రపంచంలోనే ఎక్కువ కాలం పాలించిన మహిళా నేతల్లో ఒకరిగా చరిత్ర సృష్టించారు. ఆమె పాలనలో బంగ్లాదేశ్ చాలా వేగంగా ఆర్థిక వృద్ధిని సాధించింది. పద్మా వంతెన వంటి ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి. పేదరిక నిర్మూలనలో దేశం పురోగమించింది. బంగ్లాదేశ్ ప్రపంచ వస్త్ర పరిశ్రమకు కేంద్రంగా మారింది. ఈ ప్రశంసలతో పాటే విమర్శలు కూడా ఎదుర్కొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ పాఠాలు నేర్పింది

**ఇది కేవలం ట్రైలర్ మాత్రమే**

**పాక్ మళ్లీ తెగిస్తే ఇక అంతే సంగతులు**

**చాణక్య రక్షణ సదస్సులో జనరల్ ద్వివేది**



న్యూఢిల్లీ, నవంబర్ 17: పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై జరిపిన మిలటరీ చర్య 'ఆపరేషన్ సిందూర్' నుంచి తాము పాఠాలు నేర్చుకున్నామని భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. గతేడాది చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఒక ట్రైలర్ మాత్రమేనని, పొరుగుదేశం మళ్లీ దారి తప్పితే గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. సోమవారంనాడిక్కడ జరిగిన 'చాణక్య రక్షణ సదస్సు'లో ఆయన మాట్లాడుతూ, 88 గంటలపాటు సాగించిన 'ఆపరేషన్ సిందూర్' ఒక ట్రైలర్ మాత్రమేనని అన్నారు. 'భవిష్యత్తులో ఎలాంటి సవాళ్లు ఎదురైనా తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నాం. పాక్ తిరిగి దారి తప్పితే ఎలా బాధ్యతగా వ్యవహరించాలో గుణపాఠం నేర్పిస్తాం' అని జనరల్ ద్వివేది అన్నారు. ఎప్పుడు ఆపరేషన్ చేపట్టినా దాని నుంచి కొన్ని విషయాలు నేర్చుకోవడం జరుగుతుందని, త్రివిధ దళాల మధ్య సమన్వయం, సరఫరాలు సక్రమంగా అందేలా చూసుకోవడం, ప్రతి దశలోనూ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వంటివి చాలా కీలకమైనవిగా 'ఆపరేషన్ సిందూర్' నుంచి గ్రహించినట్టు చెప్పారు. అతి తక్కువ సమయం లోనే నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, ప్రతి దశలోనూ సకాలంలో నిర్ణయాలు తీసుకోవడం అనివార్యమని చెప్పారు. బలగాల మధ్య సమన్వయం చాలా అవసరమని, అందులోనూ యుద్ధాలు ఇవాళ బహుళ మాధ్యమాల్లో జరుగుతున్నాయని అన్నారు. భూమి, ఆకాశం, సైబర్ రంగం, సమాచార యుద్ధం... వెరసి సమగ్ర యుద్ధం అవుతోందన్నారు. ఆర్మీ మాత్రమే యుద్ధం సాగించలేదని, ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా యుద్ధం సాగించాల్సి ఉంటుందని చెప్పారు. ఇవాళ యుద్ధం అంటూ వస్తే ఎన్ని గంటలు జరుగుతుందో చెప్పలేమని, ఆపరేషన్ సిందూర్ 88 గంటలపాటు సాగించామని, వచ్చేసారి నాలుగు నెలలైనా కావచ్చు, నాలుగేళ్లూ పట్టవచ్చని అన్నారు. ఇలాంటప్పుడు యుద్ధానికి సరిపడినన్ని ఆయుధాలు మన వద్ద ఉన్నాయా? అనేది చూసుకోవాలని, లేనిపక్షంలో అందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రఘటన అనంతరం భారత్ తీసుకువచ్చిన 'న్యూ నార్మల్' విధానంపై మాట్లాడుతూ, ఒకే సమయంలో చర్చలు, ఉగ్రవాదం కొనసాగలేవని చాలా స్పష్టంగా ఈ విధానంలో చెప్పడం జరిగిందన్నారు. ఒక దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుంటే, అది ఇండియాకు ఆందోళన కలిగించే విషయమని, ప్రగతిని ఇండియా కోరుకుంటోందని, అందుకు అవరోధం కలిగించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. శాంతియుత ప్రక్రియకు భారత్ సహకరిస్తుందని, అప్పటివరకూ ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేస్తున్న వారికి ఒకే రీతిన గుణపాఠం చెబుతుందని అన్నారు. జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితిపై మాట్లాడుతూ, 370వ అధికరణ రద్దు తర్వాత ఉగ్రవాద ఘటనలు తగ్గాయని చెప్పారు.

# నేడు టీటీడీ ఆర్జిత సేవా టికెట్లు విడుదల

**ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటేనే లభ్యం**



**తిరుమల, నవంబర్ 17:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి ఆర్జిత సేవ టికెట్లను తిరుమల తిరుపతి దేవస్థానం మంగళవారం విడుదల చేయనుంది. ఈ నెల 18న ఉదయం 10 గంటలకు ఆర్జిత సేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఫిబ్రవరి కోటా టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనుంది. ఆసక్తి కలిగిన భక్తులు వీటిని బుక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఆర్జిత సేవా టికెట్లను ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా జారీ చేస్తారు. లక్కీడిప్ రిజిస్ట్రేన్‌కు ఈనెల 20 ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు. టికెట్లు పొందిన భక్తులు నవంబర్ 20 నుంచి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు నగదు చెల్లించాల్సి ఉంటుంది. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవ, శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవం టికెట్లను ఈ నెల 21న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా విడుదల మధ్యాహ్నం 3 గంటలకు ఉంటుంది.అదేవిధంగా అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం టికెట్ల కోటాను 11 గంటలకు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్లను నవంబర్ 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను నవంబర్ 25న ఉదయం 10 గంటలకు టీటీడీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు. తిరుమల, తిరుపతిల్లో అద్దె గదుల బుకింగ్ కోటా మధ్యాహ్నం 3 గంటలకు జారీ అవుతుంది. భక్తుల వెబ్‌సైట్‌లోనే ఆర్జిత సేవలు, సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని టీటీడీ వెల్లడించింది.

# రేపు పుట్టపర్తికి ప్రధాని మోడీ రాక



**అమరావతి, నవంబర్ 17:** పుట్టపర్తి సత్యసాయిబాబా జయంతి వేడుకలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 19న పుట్టపర్తిలో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. భక్తులకు ఏర్పాట్లు, రవాణా సౌకర్యాల కోసం ముగ్గురు ఐఏఎస్ అధికారులను నియమించింది. గోపాలకృష్ణ, గోవిందరావు, కల్యాణ్ చక్రవర్తికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించింది. అంతేకాకుండా సమీప జిల్లాలకు చెందిన జేసీ, 9 మంది డిప్యూటీ కలెక్టర్లకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.



# ఢిల్లీ పేలుడు ఘటనలో కీలక పరిణామం

**ఉమర్‌కు సహకరించిన అమీర్ రషీద్**

**ఎన్ఐఎ కస్టడీకి అప్పగించిన పాటియాల కోర్టు**

**న్యూఢిల్లీ, నవంబర్ 17:** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన భారీ పేలుడు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పేలుడుకు పాల్పడిన ఉమర్‌కు సహకరించిన నిందితుడు అమీర్ రషీద్ అలీని కట్టుదిట్టమైన భద్రత మధ్య పాటియాలా హౌస్ కోర్టు కాంప్లెక్స్‌లోని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు ముందు సోమవారం నాడు హాజరుపరిచారు. ఈ మేరకు 10 రోజుల ఎన్ఐఏ కస్టడీకి కోర్టు ఆదేశించింది. ఆ వెంటనే రషీద్‌ను ఎన్ఐఏ కార్యాలయానికి అధికారులు తరలించారు. అమీర్ రషీద్ అలీని కోర్టుకు హాజరుపరిచే సమయంలో మీడియాను అనుమతించలేదు. కోర్టు కాంప్లెక్స్ చుట్టూ ఢిల్లీ పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది మోహరించారు. అల్లర్ల వ్యతిరేక టీమ్‌నూ సిద్ధం చేశారు. నవంబర్ 10న జరిగిన ఢిల్లీ పేలుడు ఘటనలో 10 మంది మృతిచెందగా, 13మంది గాయపడ్డారు. ఐఈడీ అమర్చి పేల్చిన ఐ20 కారు అమిర్ పేరుతో రిజిస్టర్ కావడంతో ఎన్ఐఏ అతన్ని అదుపులోకి తీసుకుంది. సూసైడ్ బాంబర్ ఉమర్ నబీతో కలిసి ఈ దాడికి అమిర్ రషీద్ కుట్రపన్నినట్టు ఎన్ఐఏ వెల్లడించింది. అమిర్ జమ్మూకశ్మీర్‌లోని పంపోర్‌కు చెందిన వ్యక్తి కాగా, ఉమర్ ఫరీదాబాద్‌లోని అల్-ఫలాహ్ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. తదుపరి విచారణలో భాగంగా ఉమర్ ఉపయోగించిన మరో కారునూ ఎన్ఐఏ స్వాధీనం చేసుకుంది. ఇంతవరకూ గాయపడిన బాధితులతో సహా 73మంది సాక్ష్యులను ఎన్ఐఏ విచారించింది. మరోవైపు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్ కేసులో ప్రమేయం, మోసం, ఫోర్జరీకి పాల్పడిన ఆరోపణలపై అల్-ఫలాహ్ యూనివర్శిటీ చైర్మన్‌కు ఢిల్లీ పోలీసులు రెండు సమన్లు జారీ చేశారు. యూజీసీ, ఎన్ఏఏసీ లేవనెత్తిన ఆందోళనలపై రెండు ఎఫ్ఐఆర్‌లనూ నమోదు చేశారు. యూనివర్శిటీ గుర్తింపు క్లెయిమ్స్‌పై జరిపిన సమీక్షలో పెద్దఎత్తున అవకతవకలు జరిగినట్టూ గుర్తించారు.

# రూ.39 కోట్ల ధాన్యం బుక్కిన 'రైస్ మిల్లర్లు'!

### బకాయిలు పడి ఉండగానే మళ్లీ లక్షల టన్నుల కేటాయింపు.?

### 'సూపర్‌ఫైన్' బియ్యం ప్రైవేటుకి... 'సన్నగింజ' బియ్యం ప్రభుత్వానికి.!

### విజిలెన్స్ 'సీక్రెట్ దాడులు'.. రహస్య ఒప్పందాల ఆరోపణలు.?





**జగిత్యాల జిల్లాలో రైస్ మిల్లర్ల దందా కొత్త ట్విస్ట్ తీసుకుంది.! ప్రభుత్వానికి రూ.39 కోట్లకు పైగా విలువైన సీఎంఆర్ బియ్యం బకాయి పడి ఉండగా, ఆ మిల్లర్లకు మళ్లీ లక్షల టన్నుల ధాన్యం కేటాయించడం ఒక్కటైతే..ఇప్పుడు విజిలెన్స్ అండ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కూడా ఆ దందాలో భాగస్వాములేనని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కోరుట్ల, కథలపూర్ మండలాల్లో వారంలో రెండుసార్లు 'రహస్య తనిఖీలు' జరిపారు.అటు జిల్లా అధికారులకు..ఇటు మీడియాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 'సీక్రెట్' మెయింటైన్ చేయడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఎందుకు గుట్టుచప్పుడు కాకుండా ఈ దాడులు చేయడం.? కోట్ల రూపాయల బకాయిదారులను వదిలేసి కొందరిపై మాత్రమే కక్ష సాధింపు చర్యలు తీసుకోవడం.?ఇవన్నీ ఒక్కటే సూచిస్తున్నాయి... మిల్లర్లు-అధికారుల మధ్య ఏదో 'లోపాయికారి-ఒప్పందం' కుదిరిందని.!**

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)



### సూపర్‌ఫైన్ ప్రైవేటుకి.. సన్నగింజ ప్రభుత్వానికి.?

మిల్లర్లు 'బాయిల్డ్'.. 'రా-రైస్' ధాన్యం నుంచి వచ్చిన సూపర్‌ఫైన్ బియ్యాన్ని ఓపెన్ మార్కెట్‌లో కేజీకి రూ.50-60కి అమ్మేస్తున్నారు. బయటి నుంచి తక్కువ నాణ్యత సన్నగింజ బియ్యాన్ని రూ.30-35కే కొనుగోలు చేసి, అదే ప్రభుత్వానికి సీఎంఆర్‌గా సరఫరా చేసినట్లు రికార్డులు సృష్టిస్తున్నారు. ఈ సీజన్‌లో జిల్లాలో లక్ష మెట్రిక్ టన్నుల సన్నగింజ రకాలు ఉన్న నేపథ్యంలో ఈ మోసం మరింత సులభంగా సాగుతోంది.



### రైతు నాయకుడి ఆగ్రహం.. ప్రజల డిమాండ్

రైతు రాష్ట్ర నాయకుడు ఆకుల రంజిత్ మండిపడుతూ.. 'బకాయిలు ఉన్న మిల్లర్లకు మళ్లీ ధాన్యం ఇవ్వడం, విజిలెన్స్ అధికారులు సీక్రెట్ దాడులు చేయడం ఇదంతా రైతు చెమట చుక్కలపై జరుగుతున్న దోపిడీ అని ఆరోపించారు. జీవో-27 ప్రకారం బ్యాంక్ గ్యారంటీ లేకుండానే 110కి పైగా మిల్లులు ధాన్యం తీసుకుంటున్నాయి. ఇలాంటి అవినీతికి అధికారులు కూడా కుమ్మక్కవుతున్నారా.? అని ప్రశ్నించారు.ప్రజలు ఒక్కటే అడుగుతున్నారు.. బకాయిదారుల మిల్లుల లైసెన్స్‌లు రద్దు చేయండి, క్రిమినల్ కేసులు పెట్టండి, పారదర్శకంగా తనిఖీలు జరపండి, రహస్య ఒప్పందాలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోండి. లేకపోతే జగిత్యాల రైస్ మిల్లర్ల దందా... విజిలెన్స్ అధికారుల సహకారంతోనే కొనసాగుతుందని రంజిత్ ఆందోళన వ్యక్తంచేశారు.

### డీసీఎస్ఓ జితేందర్ రెడ్డి ఎస్కేపింగ్ ధోరణి.. మిల్లర్లకు వత్తాసు.?

జగిత్యాల జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ (డీసీఎస్ఓ) జితేందర్ రెడ్డి మాత్రం 'మీడియా' నుంచి ప్రశ్నలు ఎదుర్కొన్నప్పుడల్లా ఒక్కటే సమాధానం 'అన్నీ ప్రభుత్వానికి నివేదిస్తాం... ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయి'.. బకాయిదారులకు మళ్లీ ధాన్యం కేటాయించడం, విజిలెన్స్ సీక్రెట్ దాడులు, మిల్లుల్లో ధాన్యం నిల్వలు శూన్యం కావడం..ఏ అంశం గురించి అడిగినా సమాధానం ఒక్కటే. దాటవేతకు ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోంది. మిల్లర్లకు, తనిఖీ అధికారులకు మధ్య రహస్య సెటిల్‌మెంట్‌లో డీసీఎస్ఓ కూడా కీలక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.రైస్ మిల్లుల్లో అధికారులు తనిఖీలు నిర్వహించినట్టు సమాచారం ఉంది..మీడియాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు..కాస్త ఆ డీటేయిల్స్ ఇస్తారాని వివరణ కోరిన నేపథ్యంలో ఆయన ఒక్కసారిగా బీపీ పెంచుకుని 'నేటి సాక్షి స్టాఫర్ పై ఫైర్' అయ్యారు.! ఎప్పుడు పడితే అప్పుడు సమాచారం ఇవ్వాలా.? మాకింకా 'విజిలెన్స్' అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని అర్ధాంతరంగా ఫోన్ కాల్ కట్ చేసి చేతులు దులిపేసుకున్నారు.!

### రైతు చెమట కాపాడే బాధ్యత ఎవరిది.?

ఇదంతా చూస్తుంటే ఒక్కటే ప్రశ్న..రైతు చెమటోడ్చిన ధాన్యం మిల్లర్ల జేబులో పడుతుంటే, విజిలెన్స్ అధికారులు కక్షలు, ఒప్పందాలతో సరిపెట్టుకుంటుంటే, డీసీఎస్ఓ బాధ్యతను దాటవేస్తుంటే... ఈ ప్రజా సొమ్మును ఎవరు కాపాడతారు.? రూ.39 కోట్లు ఒక్క జిల్లాలోనే కాదు, రాష్ట్రవ్యాప్తంగా రూ.10,000 కోట్లకు పైగా 'రైస్ స్కామ్'గా మారిన ఈ దందాకు ఇప్పుడైనా అడ్డుకట్ట వేయాలి. లేకపోతే రైతు చెమట చుక్కలు... మిల్లర్లు, అధికారుల కుమ్మక్కుల్లో గల్లంతవుతాయి. ఈ దోపిడీ ఆపే బాధ్యత ప్రభుత్వంపైనా, ప్రజలపైనా ఉంది. 'నేటి సాక్షి' ఈ అవినీతి గుట్టు ఒక్కొక్కటిగా వెలికితీస్తూనే ఉంటుంది... ఎందుకంటే రైతు చెమట కోసం, ప్రజా సొమ్ము కోసం మా పోరాటం ఆగదు.!



## రూ.39 కోట్లు మింగేసినా..మళ్లీ ధాన్యం కేటాయింపులు?

జగిత్యాల జిల్లాలోని 14 మంది మిల్లర్లు గత రెండు సీజన్లలోనే ప్రభుత్వానికి రావలసిన రూ.32.88 కోట్ల (12,753 మెట్రిక్ టన్నులు) 2023-24లోనూ, రూ.6.04 కోట్ల (2,192 మెట్రిక్ టన్నులు) 2024-25లోనూ బియ్యం ఇవ్వకుండా కొల్లగొట్టారు. పెనాల్టీతో కలిపి దాదాపు రూ.39 కోట్లు ప్రభుత్వ ఖాతాలో రావలసి ఉంది. అయినా ఈ యాసంగి సీజన్‌లో 3,08,271 మెట్రిక్ టన్నుల ధాన్యంలో భారీ భాగం ఇదే బకాయిదారులకు కేటాయించారు. ఫలితంగా 2,08,527 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉండగా, గడువు ముగిసినా పూర్తి రికవరీ జరగలేదు.

## విజిలెన్స్ 'సీక్రెట్ దాడులు'-రహస్య ఒప్పందాల సందేహం.!



విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లులపై దాడులు చేస్తున్నారు. కానీ కోరుట్ల డివిజన్‌కు వచ్చేసరికి వేరే రంగు బయటపడింది. ఒకే వారంలో రెండుసార్లు కథలాపూర్, కోరుట్ల మండలాల్లోని మిల్లులపై ఐదారు వాహనాల్లో రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా 'సీక్రెట్ తనిఖీలు' జరిపారు. మొదటిసారి ఒకే మిల్లర్‌కు చెందిన పలు మిల్లులు, రెండోసారి మరో మూడు మిల్లులు %-% కానీ జిల్లా అధికారులకు కూడా ఈ తనిఖీల గురించి రిపోర్ట్ ఇవ్వలేదు.కోట్ల రూపాయల బకాయిలున్న మిల్లర్లను వదిలేసి, కొందరిపై మాత్రమే కేసులు పెట్టడం, ముందే సమాచారం ఇచ్చి'తూ.తూ.' మంత్రంగా తనిఖీలు చేయడం వల్ల పారదర్శకత లోపించిందని, కక్ష సాధింపు చర్యలుగానే కనిపిస్తున్నాయని మిల్లర్ల వర్గాలు బహిరంగంగా ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా గతంలో జిల్లా నాయకుడిగా పనిచేసిన ఓ రాజకీయ నేతకు చెందిన సిరికొండ (కథలాపూర్ మండలం) మిల్లులపై రహస్య దాడులు జరపడం వెనుక లోపాయికారి ఒప్పందం ఉందని, మిల్లర్లు-అధికారుల మధ్య తాజాగా ఖద్దర్ వ్యాపారులు మధ్యవర్తులుగా మారారని చర్చ జరుగుతోంది.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి వారిని ఐపీఎస్ విద్యామారి శ్రీధర్, మణిపూర్ సబ్-కలెక్టర్ సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఈవో ఎల్. రమాదేవి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి, ఆలయ విశేషాలను వివరించారు. వీరి వెంట ఏఈఓ గోవిందుల అశోక్ కుమార్, పర్యవేక్షకులు రాజేందర్, శ్రీకాంతాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ సింహాచారితో పాటు ఆలయ సిబ్బంది ఉన్నారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన ఐపీఎస్ అధికారి కుటుంబ సమేతంగా స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

- నేటి సాక్షి, వేములవాడ



## కళాకారులకు పెన్షన్ అందించాలి

**నేటి సాక్షి, సిరిసిల్ల:** గత ప్రభుత్వంలో కళాకారులకు ఎలాంటి న్యాయం జరగలేదని, ఈ ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం చేయడంతో పాటు పెన్షన్ అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన కళాకారులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ 2018 నుంచి అన్ని కులాలకు చెందిన తాము జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో నాటకాలు వేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తమవంటి నిజమైన కళాకారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జిల్లా కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఏరెడ్డి వెంకట్, అధ్యక్షుడు నాయని సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి శ్రీరాముల శ్రీనివాస చారి, దర్శనాల శ్రీనివాస చారి, తిరుపతి, లక్ష్మణ్ గౌడ్, మల్లేశం మోహన్ రెడ్డి, బాబు రెడ్డి, బాలయ్య గౌడ్, జిన్నయ్య మల్లయ్య దేవరాజు, కరుణాకర్ రెడ్డి, బాల నర్సు పాల్గొన్నారు.

## సౌదీ ఘటనపై డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దిగ్భ్రాంతి



**నేటి సాక్షి, హైదరాబాద్:** సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ విద్యానగర్‌కు చెందిన 18మంది ఉమ్రా యాత్రికులు దుర్మరణం చెందిన విషాద ఘటనపై గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుర్ఘటన విషయం తెలిసిన వెంటనే డిప్యూటీ మేయర్ మృతుల కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా మాట్లాడి పరామర్శించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అవసరమైన అన్నిరకాల సహాయం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ విషాద సమయంలో ప్రభుత్వం ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందని, అలాగే సౌదీ అరేబియాలో ఉన్న అధికారులతో సమన్వయం చేసేందుకు ప్రత్యేక అధికార ప్రతినిధులను పంపిందని చెప్పారు. కేంద్రం, సౌదీ ప్రభుత్వాలతో సమన్వయం చేస్తూ మృతుల పార్థివ దేహాలను తొందరగా స్వదేశానికి రప్పించేందుకు ప్రత్యేక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## అవగాహన సదస్సు




**నేటి సాక్షి, తంగళ్లపల్లి:** తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ సంక్షేమ చట్టం 2007 పై సోమవారం తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలో ప్రభుత్వ వయో వృద్ధుల ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేసినట్లు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ టీ. పరుశరాములు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీ.పుష్పలత ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి, డీఎల్ఎస్ఏ పీ.లక్ష్మణాచారి సమన్వయంతో ఈ సదస్సును నిర్వహించారు. దేశంలోని తల్లిదండ్రులు, వృద్ధాప్య సిటిజన్ల హక్కులను రక్షించడానికి ఈ చట్టం రూపొందించబడిందని చెప్పారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ సదస్సులో లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాదులు ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు, వృద్ధాశ్రమ కో ఆర్డినేటర్ మమత, సిబ్బంది పాల్గొన్నారు.

**కో**రుట్ల పట్టణంలో ఓ కొత్త 'కేడీ.. నెంబర్ -1' పుట్టుకొచ్చాడు.! పెళ్లీ-పెటాకులు లేని ఓ గరీబ్ కాలనీ 'నక్కలగుట్ట'కు చెందిన ఈ 'ఖిలాడీ'.. మరో 'మధ్యతరగతి వారుండే మాదాపూర్ కాలనీ'కి చెందిన ఓ ఇద్దరు మహిళలకు 'కుచ్చుటోపీ' పెట్టినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.! 'నమ్మి నానవోస్తే..పుచ్చి బుర్రలు' చేసినట్టు ఆ ఇద్దరు మహిళలను నమ్మించి రూ.40 లక్షల నగదు..15 తులాల బంగారు ఆభరణాలకూ ఎసరు పెట్టడంతో లబోదిబోమంటూ కోరుట్ల పోలీసులను ఆశ్రయించినట్టు విశ్వసనీయ సమాచారం.! విస్తుగొలిపే వివరాలను 'నేటి సాక్షి'ద్వారా మీకోసం...!!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)





# కేడీ నెం.1

అమాయక మహిళల నుంచి రూ.40 లక్షలకు టోకరా?

15 తులాల బంగారు ఆభరణాలకూ ఎసరు.?

సదరు 'మాయగాడి'కి 'షేర్ మార్కెట్', 'మట్కా', 'పేకాట', 'ఆన్ లైన్ గేమ్స్', 'వ్యభిచార' వ్యాపారం.. వంటి గుణాల్లో 'నైపుణ్యుడు'!

నిరంతరం వెంట ఓ 10 మంది 'తాగుడు' బ్యాచ్!

'జల్సా'లకు నిత్యం ఎవరో ఒకరు 'బలి'!

కోరుట్ల పోలీసులనాశ్రయించిన బాధితులు?

### 50 వేలతో శ్రీకారం చుట్టి..

పాతికేళ్ల 'కేడీ నెంబర్ -1' తన 'ఛీటింగ్ దందా'కు పెట్టుబడిగా రూ.50 వేలతోనే శ్రీకారం చుట్టారు. నాలుగేళ్ల క్రితం ఏ రకంగా పరిచయమయ్యాడో తెలీదు కానీ.. మాదాపూర్ కాలనీకి చెందిన ఓ మహిళతో పరిచయం ఏర్పడింది. అలా ఏర్పడ్డ పరిచయం కుటుంబ సభ్యుడికున్నంత చనువుగా మారింది. ఈ చనువుతో అర్జంట్‌గా రూ.50 వేలు ఇస్తే రూ.5000 కలిపిస్తానని నమ్మబలికాడు. ఏ మనోడే కదాని రూ.50 వేలను 'కేడి గాడి'కిచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం రూ.50 వేలకు అదనంగా రూ.5000 తిరిగి ఇచ్చాడు. ఇదే క్రమంలో ఈసారి రూ.1,00,000 అడిగాడు. లెక్క ప్రకారం తిరిగి ఇచ్చాడు. మళ్లీ ఈసారి రూ.5 లక్షలు అడిగాడు.. మనోడే కదాని.. ఇచ్చారు. సేమ్ మాట ప్రకారం రూ.65 వేలు కలిపిచ్చాడు. ఇంత వరకు పరస్పరం సంతోషకర వాతావరణమే క్రియేట్ అయ్యింది..ఆ తర్వాతే అసలు కథ షురువైంది.!

### రూ.40 లక్షలకు ఎసరు పెట్టిందిక్కడే.!

కాలం గడుస్తున్న కొద్దీ.. మూడో మనిషికి తెలీకుండా 'ఆ-ఇద్దరి' మధ్య మరింత చనువు ఏర్పడి 40 లక్షల రూపాయలు.. 15 తులాల బంగారు నగలు ఇచ్చే వరకు చేరింది. ఒక్క 'ఫోన్-పే' ద్వారానే రూ.20 లక్షలు లావా దేవీలు జరిగాయంటే 'వారి-స్నేహబంధం' ఎక్కడికి చేరుకుందో అర్థం చేసుకోవచ్చు.! ఈ నగదుతో పాటు తన తల్లికి చెందిన 15 తులాల నగలనూ ఇచ్చారంటే 'ఆ కేడిగాడు' ఏ స్థాయిలో 'కుచ్చుటోపీ' పెట్టారో అర్థం చేసుకోవచ్చు.! గతంలో ఎన్ని తీసుకున్నాడో? వాటికి ఎంతిస్తా న్నాడో? అన్ని ఇచ్చే వాడు.. కానీ గత కొంతకాలంగా తీసుకోవడమే గానీ.. తిరిగి ఇచ్చే పరిస్థితి కనిపించకపోవడంతో 'మనస్పర్థలు' మొదలయ్యాయి.!

### చేతులు కాలినంక-ఆకులు పట్టుకుని..

రూ.40 లక్షల నగదు..15 తులాల నగలకు ఎసరు పెట్టి..ముఖం చాటేస్తూ వచ్చేసరికి ఆ ఇద్దరి 'దోస్తాన'కు బ్రేక్ పడింది.పాతవి తిరిగి ఇవ్వాలంటే..కొత్త 'పేమెంట్' ఇవ్వక తప్పదు అని చెప్పడంతో మళ్లీ మళ్లీ డబ్బులు ముట్టజెప్పినట్టు సమాచారం.! అయినా కూడా తీసుకున్న మొత్తం తిరిగి రాకపోవడంతో ఇంట్లో 'గొడవలకు' దారితీసింది.!

### ఆత్మహత్య వరకు వెళ్లడంతో..

తాను ఇచ్చినవే గాక..తాను ఇప్పించిన వారూ ఒత్తిడి చేయడంతో 'ఆమె'కు దిమ్మతిరిగి ..బతికుంటే లాభం లేదనుకుని చావును కొనితెచ్చుకోవాలనుకుంది.ఇంట్లో రోజుల తరబడి 'ఆమె' దిగాలుగా ఉంటుండడంతో 'ఏదో జరిగిందని?' గుర్తించిన 'ఆమె-భర్త' నిదానంగా అడగ్గా ఒక్కసారిగా ఆమె 'బరస్టైంది'! పూసగుచ్చినట్టు ఏం జరిగిందో? ఎలా జరిగిందో? ఎంత మోసపోయిందో కూలంకషంగా భర్తకు వివరించడంతో 'నిండా మోసపోయామని' గుర్తించి.. చిట్టచివరికి 'కోరుట్ల పోలీసుల శరణుజొచ్చినట్టు' తెలిసింది.!

### ఏదో 'మత్తు-మందు' సల్లి ఉంటడు.?

తన భార్య.. ఆమె తల్లి ఇద్దరూ కలిసి ఈ 'కేడి గాడికి' విడతలవారీగా రూ.40 లక్షలూ..15 తులాల బంగారు నగలని ఎలా ఇస్తారు.? ఇచ్చినా.? ఇన్నేళ్ళ నుంచి ఎలా బయటకు పొక్కకుండా ఆపగలిగారు.? ఎందుకు వాడి నుంచి వసూలు చేయలేకపోయారు.? వాడు వీరిపై 'ఏదో మత్తు-మందు' చల్లి ఉంటాడు.? లేదా ఇంకేదైనా 'మందు' పెట్టి ఉంటాడు.? అందుకే వాడిని ఏం చేయలేకపోతున్నట్టు 'ఆమె-భర్త' పోలీసులను ఆశ్రయించి తమ సొమ్ము'లను.. రూ.40 లక్షలను తిరిగి ఇప్పించమని 'ఫిర్యాదు' చేసినట్టు 'నమ్మదగిన' సమాచారం.!

### 'కేడీ నెంబర్ -1' బయోగ్రఫీ ఇదీ అంట

'పెళ్లి-పెటాకులు' లేకుండా.. జల్సాలకు అలవాటుపడ్డ ఈ 'పాతికేళ్ల-కేడీ నెం.1' నేరచరిత్ర బానే ఉన్నట్టు తెలుస్తోంది.! నక్కలగుట్ట' కాలనీలో నివాసముండే 'ఇతగాడు' నిత్యం జల్సాల్లో మునిగితేలుతుంటారని సమాచారం.ఈ జల్సాలు ఎంజాయ్ చేయడానికి అవసరమైన డబ్బుల కోసం..పరిచయమున్న వారందరినీ అడిగి తీసుకుంటాడని తెలిసింది. అలా సేకరించిన 'డబ్బుల'తో 'మట్కా' ఆడతాడని.. 'మొబైల్'లో 'ఆన్ లైన్-తీన్ పత్తి' .. ఇతర 'గేమింగ్ ఆప్స్'లలో పెట్టుబడులు పెడతాడని తెలిసింది. ఇదే క్రమంలో 'షేర్ మార్కెట్'లోనూ పెట్టుబడులు పెడతాడని తెలుస్తోంది. ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. 'కాల్ గర్ల్స్'ను కూడా అవసరమైన వారికి 'సమకూర్చి' పెడతారని వినిపిస్తోంది.! ఈ రకరకాల 'దందాలు' ఆరామ్సే .. ఆటంకాలు ఎదురుకాకుండా ఉండేందుకు ఎప్పుడూ వెంట ఓ పది మందికి పైగా 'మంద'ను మేపుతూ ఉంటాడని అంటున్నారు. వీరికి 'మందు-విందు-పొందు' పథకాన్ని నిర్విఘ్నంగా అమలుపరుస్తాడని చెవులుకొరుక్కుం టున్నారు. ఇదే క్రమంలో 'షాన్ లో ఫరాక్' రాకుండా 'అద్దెకు కార్' తీసుకుని 'బిల్డప్పు'లు మెయింటైన్ చేస్తుంటాడని బాధితులు పేర్కొంటున్నారు. బాధ్యతలను మరిచి.. జల్సాలకు అలవాటుపడ్డ ఇలాంటి యువత సమాజంలో అమాయకులను గుర్తించి ..వారిని 'నిండా ముంచుతున్న' 'కేడీ గాళ్ల'పై పోలీసులు దృష్టి పెట్టాల్సిన అవసరముంది.అయితే..గత కొంత కాలంగా 'జాడాపత్తా' లేని 'ఈ-కేడీ నెంబర్ -1' ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం.!

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బీగితే

### బాధితుల నుంచి 28 ఫిర్యాదుల స్వీకరణ

**నేటి సాక్షి, సిరిసిల్ల:** ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి వారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ మహేశ్ బీగితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 28 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని సూచించారు. దీంతో ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు సమస్యలు పరిష్కారమయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
18 నవంబర్ 2025
కరీంనగర్


# గువాహటి టెస్ట్‌కు టీమిండియా కసరత్తు



కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో సౌతాఫ్రికా చేతిలో తొలి టెస్ట్ మ్యాచ్ ఓడిపోయిన భారత క్రికెట్ జట్టు, ఇప్పుడు రెండో టెస్ట్ కోసం తీసుకుంటున్న నిర్ణయం నిజంగా ఆశ్చర్యకరం. ఈ నిర్ణయం వల్ల గువాహటిలో జరగబోయే చివరి టెస్ట్‌లో కూడా టీమిండియా ఓడిపోయే ప్రమాదం ఉందని క్రికెట్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివేదికల ప్రకారం భారత జట్టు సాధారణంగా మ్యాచ్ ముగిసిన వెంటనే తదుపరి వేదికకు వెళ్తుంది. కానీ ఈసారి కోల్‌కతాలో ఓడిపోయిన తర్వాత కూడా టీమిండియా అక్కడే ఉండిపోయింది. మంగళవారం రోజు ఈడెన్ గార్డెన్స్‌లోనే ప్రాక్టీస్ చేయాలని జట్టు నిర్ణయించుకుంది. జట్టు కోల్‌కతాలో ప్రాక్టీస్ చేయాలని నిర్ణయించడం చూస్తుంటే, గువాహటిలో కూడా కోల్‌కతా పిచ్‌లాంటిదే తయారు చేయాలని మేనేజ్‌మెంట్ ప్లాన్ చేస్తున్నట్లు అనుమానాలు వస్తున్నాయి. కోల్‌కతాలో స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై భారత బ్యాట్స్‌మెన్ ఘోరంగా విఫలమయ్యారు. అయినా సరే, గువాహటిలో కూడా స్పిన్ ఫ్రెండ్లీ పిచ్‌నే తయారు చేయాలని టీమిండియా మొగ్గు చూపుతుండటం ఆందోళన కలిగిస్తోంది. గువాహటిలో భారత్-సౌతాఫ్రికా మధ్య రెండో, చివరి టెస్ట్ మ్యాచ్ నవంబర్ 22 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో కూడా స్పిన్‌కు అనుకూలించే వికెట్‌ను తయారు చేస్తే, భారత బ్యాట్స్‌మెన్‌కు మళ్లీ కష్టాలు తప్పకపోవచ్చు. గతంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-3 తేడాతో ఓడిపోయింది. వెస్టిండీస్‌పై గెలిచినా, వారికి నాణ్యమైన స్పిన్నర్లు లేరు. కానీ ఇప్పుడు సౌతాఫ్రికా జట్టులోని స్పిన్నర్లు భారత బ్యాట్స్‌మెన్‌ను బాగా ఇబ్బంది పెడుతున్నారు. ఇలాంటి సమయంలో కూడా పిచ్ స్వభావాన్ని మార్చకుండా స్పిన్ పిచ్‌పైనే ఆధారపడాలని అనుకోవడం క్లీన్ స్వీప్ ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్లేనని విమర్శలు వినిపిస్తున్నాయి. టీమిండియాకు మరో ముఖ్యమైన ఆందోళన ఏమిటంటే రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెండో టెస్ట్‌కు అందుబాటులో ఉండకపోవడం. తొలి టెస్ట్ సమయంలో ఆయన మెడకు గాయం కావడంతో ఐసీయూలో కూడా చికిత్స తీసుకున్నారు. దీంతో గువాహటి టెస్ట్‌లో గిల్ ఆడటం కష్టమే అని తెలుస్తోంది. ఒకవేళ గిల్ ఆడకపోతే అతని స్థానంలో యువ ఆటగాళ్లు సాయి సుదర్శన్ లేదా దేవదత్ పడిక్కల్‌లో ఒకరికి తుది జట్టులో అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. కెప్టెన్ లేకపోవడం, పైగా పిచ్ విషయంలో రిస్క్ తీసుకోవడం.. ఇవన్నీ కలిపి గువాహటి టెస్ట్ ఫలితాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో చూడాలి.

## ఆర్ఆర్ హెడ్ కోచ్‌గా సంగక్కర



ఐపీఎల్ 2026 సీజన్ కోసం ఫ్రాంచైజీలన్నీ పక్కా ప్లానింగ్‌తో సిద్ధమవుతున్నాయి. మెగా ఆక్షన్‌కు ముందే తమ కోచింగ్ స్టాఫ్‌ను సెట్ చేసుకునే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో, ఒక టాప్ ఫ్రాంచైజీ పెద్ద సంచలనమే సృష్టించింది. గత సీజన్ (2025)లో ఇండియన్ లెజెండ్‌ను ఎంతో ఆర్భాటంగా హెడ్ కోచ్‌గా తెచ్చుకున్న ఆ టీమ్, ఇప్పుడు ఈ సీజన్‌కు అతన్ని పక్కనపెట్టింది. ఆ ప్లేస్‌లోకి, తమ పాత కోచ్‌నే మళ్లీ వెనక్కి రప్పించింది. రాజస్థాన్ రాయల్స్ (%==%) ఫ్రాంచైజీ సోమవారం పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఐపీఎల్ 2026 సీజన్‌కు తమ హెడ్ కోచ్‌గా శ్రీలంక లెజెండ్ కుమార సంగక్కర తిరిగి వస్తున్నట్లు ప్రకటించింది. 2025 సీజన్‌లో రాహుల్ ద్రవిడ్ హెడ్ కోచ్‌గా వ్యవహరించగా, ఇప్పుడు ఒక్క సీజన్ తర్వాతే అతన్ని తప్పించి, మళ్లీ పాత కోచ్‌కే బాధ్యతలు అప్పగించారు. సంగక్కర 2021 నుంచి 2024 వరకు హెడ్ కోచ్‌గా పనిచేశాడు. అతని కోచింగ్‌లోనే రాజస్థాన్ 2022లో ఫైనల్ చేరింది, 2024లో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఇప్పుడు మళ్లీ అదే ఫామ్ రిపీట్ చేయాలని టీమ్ భావిస్తోంది. సంగక్కర కేవలం హెడ్ కోచ్‌గానే కాదు, తన పాత రోల్ అయిన 'డైరెక్టర్ ఆఫ్ క్రికెట్'గా కూడా కొనసాగుతాడు. ఈ డ్యూయల్ రోల్‌పై ఫ్రాంచైజీ ఓనర్ మనోజ్ బదాలే క్లారిటీ ఇచ్చారు. "ప్రస్తుత స్టేజ్‌లో జట్టుకు ఏం కావాలో చూశాం. సంగక్కర నాయకత్వం, జట్టుతో అతనికి ఉన్న బాండింగ్, రాయల్స్ కల్చర్ గురించి అతనికున్న లోతైన అవగాహన ఇవన్నీ జట్టుకు సరైన స్థిరత్వాన్ని ఇస్తాయని నమ్మాం," అని అన్నారు. ఒక లీడర్‌గా సంగక్కరపై తమకు పూర్తి నమ్మకం ఉందని, అతని ప్రశాంతత, తెలివితేటలు జట్టును నెక్స్ట్ ఫేజ్‌కు తీసుకెళ్తాయని బదాలే తెలిపారు. హెడ్ కోచ్ మార్పుతో పాటు, మిగిలిన కోచింగ్ స్టాఫ్‌లో కూడా రాజస్థాన్ రాయల్స్ కీలక మార్పులు చేసింది. విక్రమ్ రాథోడ్‌కు ప్రమోషన్ ఇస్తూ 'లీడ్ అసిస్టెంట్ కోచ్'గా నియమించింది. అయితే, న్యూజిలాండ్ మాజీ పేసర్ షేన్ బాండ్ మాత్రం బౌలింగ్ కోచ్‌గా యథాతథంగా కొనసాగుతాడు. వీరితో పాటు, ట్రెవర్ పెన్నీ అసిస్టెంట్ కోచ్‌గా, సిద్ లహిరి పెర్ఫార్మెన్స్ కోచ్‌గా తిరిగి జట్టులోకి వచ్చారు. మొత్తం మీద, ద్రవిడ్‌ను పక్కనపెట్టి, సంగక్కర లీడర్‌షిప్‌లో 2026 సీజన్‌కు పక్కా ప్లాన్‌తో బరిలోకి దిగాలని రాజస్థాన్ రాయల్స్ గట్టిగా ఫిక్స్ అయినట్లు కనిపిస్తోంది. ఈ కోచింగ్ మార్పు ఇప్పుడు ప్లేయర్లపై పెద్ద ఇంపాక్ట్ చూపించనుంది. రాహుల్ ద్రవిడ్ వచ్చి ఒక్క సీజన్ మాత్రమే అవ్వడంతో, అతను సెట్ చేసుకున్న ప్లాన్స్ అన్నీ పక్కకు వెళ్లినట్లే. ముఖ్యంగా, కొద్ది రోజుల క్రితమే జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ టీమ్‌ను వీడిన టైమ్‌లో, ఇప్పుడు కోచ్‌ను కూడా మార్చడం గమనార్హం. జట్టుకు ఒక 'స్ట్రాంగ్' లీడర్‌షిప్ అవసరం. ఇక ఇప్పుడు సంగక్కర రీ ఎంట్రీ కీలకం కానుంది. అతను డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా, హెడ్ కోచ్‌గా రెండు బాధ్యతల్లో ఉండటంతో జట్టు మళ్లీ కొత్తగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుంది. మొదటి ట్రోఫీని అందుకున్న రాజస్థాన్ ఇప్పటివరకు మళ్లీ ఫైనల్?లో గెలవలేదు. మరి ఈసారి ఎలాంటి పర్ఫామెన్స్ చూపిస్తారో చూడాలి.

## మైఖేల్ వాన్ నోటి దురుసు



భారత్ అంటే ఎప్పుడూ అక్కసు వెళ్లగక్కే ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ మరోసారి తన నోటికి పని చెప్పాడు. సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో టీమిండియాకు ఎదురైన పరాజయంపై తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. అనుకూలంగా ఉండే పిచ్‌లను తయారు చేసుకొని ప్రత్యర్థులను ఓడించాలని భావిస్తే ఇలాంటి పరాజయాలే ఎదురవుతాయని శాపనార్థాలు పెట్టాడు. టీమిండియాకు తగిన శాస్తి జరిగిందని ట్వీట్ చేశాడు.'ఇలాంటి చెత్త పిచ్‌ను తయారు చేసినందుకు వరల్డ్ ఛాంపియన్స్ చేతిలో మీరు ఓడిపోవాల్సిందే.'అని మైఖేల్ వాన్ ట్వీట్ చేశాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా ఆదివారం ముగిసిన తొలి మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యంతో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది. పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా ఉండే వికెట్‌ను తయారు చేయించుకున్న టీమిండియా నలుగురి స్పిన్నర్లతో బరిలోకి దిగిన సౌతాఫ్రికాను ఓడించాలనుకుంది. అందుకు తగ్గట్లుగానే తొలి ఇన్నింగ్స్‌లో 30 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని అందుకొని తొలి రెండు రోజుల ఆటలో పూర్తి ఆధిపత్యం చెలాయించింది. మ్యాచ్ ప్రారంభానికి నాలుగు రోజుల ముందు నుంచి పిచ్‌పై వాటరింగ్ చేయకపోవడంతో బ్యాటింగ్‌కు ప్రతికూలంగా మారింది. పిచ్‌పై పగుళ్లు ఏర్పడి తొలి రోజు నుంచే బంతి టర్న్ అవ్వడంతో పాటు అనూహ్యంగా బౌన్స్ అయ్యింది. దాంతో పరుగులు రాబట్టేందుకు బ్యాటర్లు తెగ ఇబ్బంది పడ్డారు. అయితే తమ గోతిలో తామే పడ్డట్లు టీమిండియా ఈ స్పిన్ ఉచ్చును తమ మెడకే బిగించుకొని మూల్యం చెల్లించుకుంది. నాలుగో ఇన్నింగ్స్ సమయంలో పిచ్ మరింత ప్రమాదకరంగా మారడంతో భారత బ్యాటర్లు 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని చేధించలేకపోయారు. మరోవైపు ఈ పిచ్‌పై వచ్చిన విమర్శలను గంభీర్ తప్పుబట్టాడు. ఈ పిచ్ మరీ అంత ప్రమాదకరంగా లేదని, ఓపికగా బ్యాటింగ్ చేస్తే పరుగులు రాబట్టవచ్చని చెప్పాడు. ఈ పరాజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా నాలుగో స్థానానికి పడిపోయింది. గతంలో స్పిన్ బౌలింగ్ ఆడలేకనే న్యూజిలాండ్ చేతిలో 3-0తో క్లీన్ స్వీప్ అయిన భారత్.. మరోసారి స్పిన్ ఉచ్చులోనే పడి మూల్యం చెల్లించుకుంది. భారత క్రికెట్ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా తొలిసారి క్లీన్ స్వీప్ అయ్యింది.

## హార్దిక్ రీ-ఎంట్రీ ఇవ్వనున్నడా?




భారత్ వర్సెస్ సౌతాఫ్రికా మధ్య వన్డే సిరీస్ మొదలవ్వడానికి ఇంకో రెండు వారాల కన్నా తక్కువ సమయమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ త్వరలోనే వన్డే, టీ20 జట్లను ప్రకటించే అవకాశం ఉంది. ఈ సిరీస్ ద్వారా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత సొంత గడ్డపై వన్డేలు ఆడబోతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఆస్ట్రేలియా టూర్‌లో గాయపడిన శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌కు అందుబాటులో ఉండకపోవచ్చు. ఆయన స్థానంలో ఎవరు వస్తారు, అలాగే స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, వికెట్ కీపర్ రిషబ్ పంత్ తిరిగి జట్టులోకి వస్తారా అనే అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. చాలా రోజుల తర్వాత హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్ వంటి కీలక ఆటగాళ్లు జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. గాయం కారణంగా ఆస్ట్రేలియా పర్యటనకు దూరమైన హార్దిక్ పాండ్యా ఇప్పుడు పూర్తిగా కోలుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాబట్టి సౌతాఫ్రికా సిరీస్‌లో వన్డే, టీ20 ఫార్మాట్‌లలో ఆయన తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇంగ్లాండ్ టూర్‌లో గాయపడి, టెస్ట్ క్రికెట్‌లోకి రీ-ఎంట్రీ ఇచ్చిన రిషబ్ పంత్.. వన్డే జట్టులో కూడా చోటు దక్కించుకోవచ్చు. భారత వన్డే జట్టులో ఇన్నింగ్స్‌ను రోహిత్ శర్మ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ప్రారంభిస్తారు. గిల్ సౌతాఫ్రికా టెస్టుకు గాయపడ్డా, వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ మూడో స్థానంలో ఆడతారు. నాలుగో స్థానంలో ఆడే శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా దూరమవ్వడంతో ఆయన స్థానంలో ఎవరు వస్తారనేది ఆసక్తికరం. నాలుగో స్థానానికి వికెట్ కీపర్ రిషబ్ పంత్ మంచి ఎంపికగా మారే అవకాశం ఉంది. జస్ప్రీత్ బుమ్రా సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌లో ఆడుతున్నందున, ఆయన వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కోసం వన్డే సిరీస్‌కు విశ్రాంతి తీసుకుని టీ20 సిరీస్‌లో తిరిగి వచ్చే అవకాశం ఉంది. భారత్, సౌతాఫ్రికా జట్ల మధ్య జరగనున్న వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లోని మొదటి వన్డే నవంబర్ 30న మధ్యాహ్నం 1:30 గంటలకు రాంచీలో జరగనుంది. ఆ తర్వాత రెండో వన్డే మ్యాచ్ డిసెంబర్ 3న అదే సమయానికి అంటే మధ్యాహ్నం 1:30 గంటలకు రాయ్‌పూర్ వేదికగా జరుగుతుంది. ఇక సిరీస్‌లో చివరిదైన మూడో వన్డే డిసెంబర్ 6న మధ్యాహ్నం 1:30 గంటలకు విశాఖపట్నంలో జరగనుంది. మూడు మ్యాచ్‌లూ మధ్యాహ్నం 1:30 గంటలకే మొదలవుతాయి.

## స్పిన్నర్ అమిత్ శుక్లా విధ్వంసం

రంజీ ట్రోఫీలో హర్యానా జట్టు అమిత్ శుక్లా అనే డేంజరస్ ప్లేయ-ర్‌ను ఎదుర్కోలేక చతికిల పడింది. అవును, ఈ ఎడమచేతి వాటం బౌలర్ అద్భుతంగా బౌలింగ్ చేయడంతో మొత్తం హర్యానా జట్టు 111 పరుగులకే ఆలౌట్ అయింది. అమిత్ శుక్లా మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 27 పరుగులకు 8 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ఆటగాడు తన ఐదు వికెట్లను కేవలం ఐదు ఓవర్లలోనే పడగొట్టాడు. ఈ ఐదు ఓవర్లలో అతను ఒక్క పరుగు కూడా ఇవ్వకపోవడం గమనార్హం. అమిత్ శుక్లా ఈ డేంజరస్ బౌలింగ్ కారణంగా, సర్వీసెస్ హర్యానాపై 94 పరుగుల ఆధిక్యాన్ని పొందింది. జట్టు కేవలం 205 పరుగులకే పరిమితమైంది. అమిత్ శుక్లా రెండో బంతి నుంచే హర్యానాను ఇబ్బందుల్లోకి నెట్టాడు. మొదట ఓపెనర్ యువరాజ్ సింగ్‌ను 1 పరుగుకే అవుట్ చేశాడు. ఆ తర్వాత మయాంక్ శాండిల్య, యశ్వర్ధన్ దలాల్, ధీరు సింగ్, నిఖిల్ కశ్యప్‌లను అవుట్ చేశాడు. అమిత్ శుక్లా తన మొదటి 5 మెయిడెన్ ఓవర్లు వేసి ఐదు వికెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాత శుక్లా తన ఐదు వికెట్ల పరుగును పూర్తి చేసిన తర్వాత మరో మూడు వికెట్లు పడగొట్టాడు, కపిల్ హుడా, పార్థ్ శివ్, అన్షుల్ కాంబోజ్‌లను అవుట్ చేసి హర్యానాను 111 పరుగులకే ఆలౌట్ చేశాడు. అమిత్ శుక్లా 14 సంవత్సరాలు క్రికెట్ బంతిని ముట్టుకోలేదు. ఆ తర్వాత, అతను లక్నోలోని ఇండియన్ ఆర్మీ మైదానంలో ప్రాక్టీస్ చేయడం ప్రారంభించాడు. అమిత్ శుక్లా తండ్రి, స్వయంగా ఆర్మీ సైనికుడు, తన కొడుకు క్రికెటర్ కెరీర్‌ను రూపొందించడంలో కీలక పాత్ర పోషించాడు. అమిత్ శుక్లాకు 18 సంవత్సరాల వయసులో, అతనికి మోడలింగ్ ఆఫర్ వచ్చింది. కానీ అతను క్రికెట్‌ను ఎంచుకున్నాడు. అమిత్ శుక్లా కెరీర్ గురించి చెప్పాలంటే, అతని వయసు కేవలం 22 సంవత్సరాలు. 7 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లలో 32 వికెట్లు పడగొట్టాడు. అతను 6 లిస్ట్ ఏ మ్యాచ్‌లలో 6 వికెట్లు తీసుకున్నాడు. ఇంకా, అతను బ్యాటింగ్ కూడా చేయగలడు. అమిత్ శుక్లా ఇదే ప్రదర్శన కొనసాగిస్తే, అతను ఐపీఎల్‌లో కూడా తన ప్రదర్శనను చూసే అవకాశం త్వరలోనే రావొచ్చని తెలుస్తోంది.

## మహమ్మద్ షమీని జట్టులోకి తీసుకోవాలి

### మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ కీలక సలహా



సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో టీమిండియా ఓటమి నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ కీలక సలహా ఇచ్చాడు. టీమిండియా మాజీ స్పిన్నర్ మహమ్మద్ షమీని జట్టులోకి తీసుకోవాలని సూచించాడు. స్పిన్ పిచ్‌లను పక్కనపెట్టి సమతూకమైన వికెట్లపై ఆడాలని తెలిపాడు. స్పిన్నర్లతో కలిసి షమీ జట్టుకు విజయాలు అందిస్తాడని చెప్పాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా ఆదివారం ముగిసిన తొలి టెస్ట్‌లో టీమిండియా 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌కు పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌ను గంభీర్ తయారు చేయించగా భారత బ్యాటర్లు తడబడ్డారు. గింగిరాలు తిరిగిన బంతిని ఆడలేక ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నారు. తాజాగా ఈ పరాజయం స్పందించిన గంగూలీ.. టీమిండియా తమ ప్రణాళికలను మార్చుకోవాలని సూచించాడు. 'గౌతమ్ గంభీర్ అంటే నాకు చాలా ఇష్టం. 2011 వన్డే ప్రపంచకప్‌తో పాటు 2007 టీ20 ప్రపంచకప్‌లో మెరుగైన ప్రదర్శన చేశాడు. టీమిండియా హెడ్ కోచ్‌గా అతను ఇంకొన్నాళ్లు కొనసాగుతాడు. అయితే గంభీర్ టెస్ట్ మ్యాచ్‌ల కోసం మంచి పిచ్‌లు ఎంచుకోవాలి. టెస్ట్ జట్టులోకి మహమ్మద్ షమీని తీసుకోవాలి. భారత పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ షమీలపై గంభీర్ నమ్మకం ఉంచాలి. స్పిన్నర్లు, పేసర్లు కలిసి మ్యాచ్‌లు గెలిపిస్తారు. సమతూకమైన వికెట్లపై ఆడాలి. గంభీర్ ఈ విధంగా ఆలోచిస్తాడని ఆశిస్తున్నా. భారత బ్యాటర్లు 350-400 పరుగులు చేయకపోతే మ్యాచ్‌లు గెలవలేరు. ఇంగ్లండ్ పర్యటనలో భారత బ్యాటర్లు రాణించడంతోనే రెండు మ్యాచ్ గెలిచారు. గంభీర్ మంచి పిచ్‌లను ఎంచుకొని ఆటగాళ్లపై నమ్మకం ఉంచాలి. అంతేకాకుండా టెస్ట్‌లను ఐదు రోజుల్లో గెలవాలి కానీ మూడు రోజుల్లో కాదు'అని గంగూలీ చెప్పుకొచ్చాడు. 2023లో ఆఖరి మ్యాచ్ ఆడిన మహమ్మద్ షమీ.. ఫిట్‌నెస్ సమస్యలతో జట్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత ఫిట్‌నెస్ సాధించినా ఇంగ్లండ్ పర్యటనతో పాటు వెస్టిండీస్, సౌతాఫ్రికాతో టెస్ట్‌ల సిరీస్‌లకు షమీని సెలెక్టర్లు ఎంపిక చేయలేదు. ఫిట్‌నెస్ సమస్యలు ఉండటంతోనే షమీని పరిగణలోకి తీసుకోలేదని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అన్నాడు. కానీ షమీ రంజీ ట్రోఫీలో 4 మ్యాచ్‌లు ఆడి 17 వికెట్లు పడగొట్టాడు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...





# గోవాలో 20న అంతర్జాతీయ చలనచిత్రోత్సవం

## ఆరంభ వేడుకల్లో బాలయ్యకు సన్మానం



ఒకప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తెలుగు వారికి సరైన ప్రాధాన్యత లభిస్తుండేది కాదు. కానీ ఇప్పుడు కాలం మారింది. యావత్ భారత సినీ రంగం తెలుగు వారివైపు ఆసక్తిగా చూస్తున్నాయి. తెలుగు సినిమాలే ఇవాళ జాతీయ స్థాయిలో దిశా నిర్దేశర చేస్తున్నాయి. అంతర్జాతీయ యవనికపై భారతీయ సినిమా సత్తాను చాటుతోంది కూడా తెలుగు సినిమాలే! ఈ నేపథ్యంలో తెలుగు సినిమా రంగానికి చెందిన కథానాయకులకు, దర్శకులకు అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తగిన గుర్తింపు లభిస్తోంది. ఆ మధ్య మెగాస్టార్ చిరంజీవిని ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ వేదికపై ఘనంగా సత్కరించారు. ఇప్పుడు నందమూరి బాలకృష్ణను సత్కరించబోతున్నారు. నవంబర్ 20న గోవా లో 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ప్రారంభం కానుంది. ఈ ఆరంభ వేడుకల్లోనే బాలకృష్ణను ఘనంగా సత్కరించబోతున్నారు. ఐదు దశాబ్దాల పాటు నందమూరి బాలకృష్ణ తెలుగు సినిమా రంగంలో హీరోగా రాణిస్తున్నారు. నందమూరి తారక రామారావు నట వారసుడిగా తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టిన బాలకృష్ణ మడమ తిప్పకుండా యాభై సంవత్సరాలు ముందుకు సాగుతున్నారు. ఎన్నో బ్లాక్ బస్టర్స్ ను తన ఖాతాలో వేసుకున్నారు. తెలుగు సినిమా రంగానికి ఆయన చేసిన సేవల కారణంగా ఈ సత్కారం జరుగబోతోంది. కేంద్ర ప్రభుత్వ అత్యున్నత గౌరవాల్లో ఒకటైన పద్మభూషణ్ పురస్కారాన్ని సైతం బాలకృష్ణ ఇటీవల అందుకున్నారు. కేవలం నటుడిగానే కాకుండా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా క్యాన్సర్ చికిత్స, పరిశోధన రంగంలో బాలకృష్ణ విశేష సేవలను అందిస్తున్నారు. అదేవిధంగా, మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజాసేవలో పదేళ్లకు పైగా కీలక పాత్ర పోషిస్తున్నారాయన.



# శివ వైబ్స్ క్రియేట్ చేస్తున్న నాగ్

అక్కినేని నాగార్జున నటించిన ఐకానిక్ మూవీ శివ ఇటీవలే గ్రాండ్‌గా రీరిలీజ్ అయిన విషయం తెలిసిందే. రీరిలీజ్‌లో సూపర్ రెస్పాన్స్ రాబట్టుకుంది శివ. ఇక మరోసారి శివ సినిమా నాటి వైబ్స్ క్రియేట్ చేస్తున్నాడు నాగార్జున. చైన్ బ్రాస్‌లెట్‌ను అరచేతిలో మడిచి పట్టుకున్న నాగార్జున బ్లాక్ డ్రెస్‌కు మ్యాచ్ అయ్యే గాగుల్స్‌తో స్టైలిష్‌గా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై కూర్చొని కెమెరాకు ఫోజులిచ్చాడు. అయినప్పటికీ అతడి చరిష్మా శాశ్వతమైనది.. సొగసైనది..మరపురానిది..' అనే క్యాప్షన్‌తో పోస్ట్ చేసిన తాజా స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆరు పదుల వయస్సు దాటినా కుర్ర హీరోలకు ఏ మాత్రం తగ్గేదేలే అంటూ తాజా స్టిల్స్‌తో చెప్పకనే చెప్పేస్తున్నాడు నాగార్జున.ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగార్జున ప్రస్తుతం కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా కార్తీక్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఎ÷-లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలు రాగా.. నాగార్జున టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



# పుష్పను పోలిన మలయాళీ మూవీ విలాయత్ బుద్ధ

## సంబంధం లేదన్న పృథ్వీరాజ్ సుకుమారన్

పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న చిత్రం 'విలాయత్ బుద్ధ' మూవీలో పృథ్వీరాజ్ డబుల్ మోహన్ అనే పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. అందులో ఈ హీరో ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో కనిపించారు. దీంతో ఈ సినిమా 'పుష్ప'ను ప్రేరణగా తీసుకొని రూపొందించారంటూ వార్తలు మొదలయ్యాయి. తాజాగా ఆ వార్తలపై పృథ్వీరాజ్ స్పందించారు. పుష్ప సినిమా రాకముందే 'విలాయత్ బుద్ధ'ను ప్రారంభించాం. కానీ, ఈ చిత్రం రాక ఆలస్యమైంది. మేం దీని ప్రణాళికలు వేసుకున్నప్పటికి ఎర్రచందనం స్మగ్లింప్‌పై ఒక్క సినిమా కూడా రాలేదు. నిర్మాణంలో ఉందని కూడా తెలీదు. దురదృష్టవశాత్తూ 'విలాయత్ బుద్ధ' పూర్తికావడానికి ముందే పుష్ప రెండు భాగాలు వచ్చి సంచలనం సృష్టించాయి. ఈ రెండు చిత్రాలు స్మగ్లింగ్‌కు సంబంధించిన కథాంశంతో తెరకెక్కడంతో రెండూ ఒకేలా అనిపిస్తున్నాయి. కానీ, డబుల్ మోహన్ పాత్రకు పుష్పకు ఎలాంటి సంబంధం లేదని పృథ్వీరాజ్ తెలిపారు. జయన్ నంబియార్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. అనుమోహన్, ధ్రువన్, వినోద్‌థామస్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఎవరు వచ్చారు? మాస్ ఎంట్రీలో వస్తున్నాడే మన హీరో డబుల్ మోహన్.. అతనొక దొంగ. ఇక్కడ చాలామంది అతన్ని శాండల్ మోహన్ చిన్న వీరప్పన్ అని పిలుస్తారు అంటూ సాగిన ట్రైలర్ హీరో మాస్ యాక్షన్ సన్నివేశాలతో ఆద్యంతం ఆసక్తిని రేకెత్తిస్తోంది.



# వచ్చే ఏడాది పెళ్ళి పీటలు ఎక్కబోతున్నా

## తిరుమలలో నటుడు సాయిదుర్గతేజ్ వెల్లడి

మెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ బ్రేక్‌లో ఆయన స్వామిని సేవించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఏడాది తన పెళ్లి జరుగుతుందని క్లారిటీ ఇచ్చారు. ఎన్నో రోజులుగా పెళ్లిపై వస్తున్న రూమర్‌లకు చెక్ పెట్టారు తేజ్.'చక్కని సినిమాలు, మంచి జీవితం ఇచ్చిన భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపేందుకు తిరుమల వచ్చాను. కొత్త సంవత్సరం వస్తున్న తరుణంలో శ్రీవారి ఆశీస్సులు కావాలని దర్శించుకున్నాను. వచ్చే ఏడాదిలో నేను నటించిన 'సంబరాల ఏటిగట్టు' విడుదలవుతుంది. ప్రేక్షకులు, అభిమానులు ఆదరిస్తారని ఆశిస్తున్నా' అన్నారు. పెళ్లిపై వస్తున్న రూమర్లపై ఓ జర్నలిస్ట్ ప్రశ్నించగా.. 'వచ్చే ఏడాదిలోనే నా పెళ్లి ఉంటుంది' అని సమాధానమిచ్చారు తేజ్. 'సంబరాల ఏటిగట్టు' చిత్రాన్ని రోహిత్ కె.పి. తెరకెక్కిస్తున్నారు. ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. 'తన జీవితంలో చాలా ముఖ్యమైన సినిమా ఇదని, అందరి అంచనాల్ని అందుకునేలా కష్టపడుతున్నానని సాయితేజ్ ఇటీవల ఓ వేదికపై తెలిపారు.





# తన ఫోటోలతో ఫేక్ సోషల్ అకౌంట్లు

## సైబర్ మోసాలపై నటి అదితి రావు హైదరీ ఆందోళన

నటి అదితి రావు హైదరీ సోషల్ మీడియాలో తన పేరుతో జరుగుతున్న మోసాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పలు దేశీయ, పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీగా ఉన్న అదితి, పెళ్లి తర్వాత కూడా తన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపిస్తూనే ఉంది. తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆమె, తాజాగా వాట్సాప్‌లో తన ఫోటోలను ఉపయోగిస్తూ ఫేక్ అకౌంట్లు సృష్టిస్తున్నారని వెల్లడించారు. అదితి షేర్ చేసిన స్క్రీన్‌షాట్‌లో, ఒక వ్యక్తి ఆమె పేరు, ఫోటోలను ఉపయోగిస్తూ ఫోటోగ్రాఫర్లకు ఫోటోషూట్ల పేరుతో మెసేజులు పంపుతున్నట్లు కనిపించింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఇన్‌స్టాగ్రామ్‌లో క్లారిటీ ఇస్తూ అభిమానులను అప్రమత్తం చేశారు.ఈ రోజు కొంతమంది నాకు చెప్పిన విషయాన్ని మీతో పంచుకుంటున్నాను. వాట్సాప్‌లో నా ఫోటోలను ఉపయోగిస్తూ ఎవరో 'ఫోటోషూట్' కోసం మెసేజులు పంపుతున్నారు. అవి నేను పంపినవి కావు. నేను ఎప్పుడూ నా పర్సనల్ నంబర్‌ను వర్క్ కోసం ఉపయోగించను. నా అధికారిక పనులు అన్నీ నా టీమ్ ద్వారానే జరుగుతాయి. అలాంటి మెసేజులు వస్తే వెంటనే నా జీసఠఇనీనిని।ఇబి టీమ్‌కి తెలియజేయండి. నాకు ఎప్పుడూ అండగా నిలిచే అభిమానులకు ధన్యవాదాలు, అని అదితి పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇటీవల పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా ఫేక్ అకౌంట్లతో మోసాలకు గురవుతున్న సందర్భంలో, ఇప్పుడు అదితి పేరు, ఫోటోలతో కూడా మోసగాళ్లు దోపిడీకి ప్రయత్నాలు చేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. అభిమానులు, ఫోటోగ్రాఫర్లు ఇలాంటి నకిలీ మెసేజులను నమ్మవద్దని ఆమె స్పష్టం చేశారు. ఇక అదితి రావు హైదరి కొద్ది రోజు క్రితం సిద్దార్థ్‌ని ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ జంట ప్రస్తుతం వైవాహిక జీవితంతో పాటు ప్రొఫెషనల్ లైఫ్‌ని బ్యాలెన్స్ చేస్తూ దూసుకుపోతుంది.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# పొగమంచు దృష్ట్యా వాహనాలను జాగ్రత్తగా డ్రైవ్ చేయండి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** శీతాకాలం దృష్ట్యా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతుండటంతో ఉదయం మరియు రాత్రి వేళల్లో రహదారులపై పొగమంచు అధికంగా ఏర్పడుతోంది. దీనివల్ల ముందున్న వాహనాలు స్పష్టంగా కనపడక ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అన్ని వాహనదారులు తప్పనిసరిగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ సూచించారు.

### వాహనదారులకు, ప్రజలకు పోలీసుల సూచనలు

1. పొగమంచు ఎక్కువగా ఉన్నప్పుడు వాహన వేగం తగ్గించుకోవాలి, ఆవశ్యకమైతే రోడ్డు పక్కకు ఆపి పరిస్థితి మెరుగుపడిన తర్వాతే ప్రయాణం కొనసాగించాలి. 2. హెడ్‌లైట్లు, ఫాగ్‌లైట్లు ఆన్ చేసి ప్రయాణించాలి. హెడ్‌లైట్లు హై-బీమ్‌లో పెట్టకుండా లో-బీమ్‌లో ఉపయోగించాలి. 3. ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి. ఆకస్మికంగా బ్రేక్ వేయడం ప్రమాదాలకు దారితీస్తుంది. 4. పొగమంచు ఉన్నప్పుడు ఓవర్‌టేక్ చేయడం అత్యంత ప్రమాదకరం. ఎదురుగా లేదా పక్కన ఉన్న వాహనాలు స్పష్టంగా కనిపించనందున, ఓవర్‌టేక్ ప్రయత్నాలు తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చు. 5. పొగమంచు అధికంగా ఉన్న సమయంలో మీ వాహనాలను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ పార్క్ చేయకండి. ఒకవేళ రోడ్డు పక్కన పార్క్ చేయాల్సి వస్తే ఇండికేటర్లను ఆన్ చేయాలి. రోడ్ బే, పెట్రోల్ బంక్ వంటి సురక్షిత ప్రదేశాల్లో ఆగడం మంచిది. 6. రోడ్డుపై జీబ్రా లైన్లు, సైన్‌బోర్డులు కనిపించకపోవచ్చని గుర్తుంచుకొని అత్యంత జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి. 7. బైక్ రైడర్లు తప్పనిసరిగా హెల్మెట్, కార్ డ్రైవర్లు సీట్‌బెల్ట్ ధరించాలి. 8. పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు రెండు వైపులా చూసి, అవసరమైతే వాహనాలు పూర్తిగా ఆగేవరకు వేచి ఉండాలి. 9. హైవేలపై ప్రయాణించే వారు ముందుగానే వాతావరణ పరిస్థితులు తెలుసుకుని బయలుదేరాలి. 10. బస్సులు, లారీలు, ఆటోలు వంటి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు నడిపే డ్రైవర్లు మరింత జాగ్రత్తలు పాటించాలి. "శీతాకాల రాత్రుల్లో పొగమంచు వల్ల దృష్టి తగ్గడం సహజం కానీ ప్రమాదాలు మాత్రం మన జాగ్రత్తలతో తప్పించుకోవచ్చు అని ప్రతి డ్రైవర్ ఓర్పు, అప్రమత్తత, నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలు కాపాడవచ్చు అని పై సూచనలు తప్పకుండా పాటించాలని ఎస్పి సూచించారు.

# కుల దురహంకారానికి రాజశేఖర్ బలి

- హంతకులను వెంటనే ఉరిశిక్ష విధించాలి : కేవీపీఎస్ గర్జన




**నేటి సాక్షి మహబూబాబాద్ / నర్సింహులపేట - భూక్యా రవి నాయక్ రిపోర్ట్ :** రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో జరిగిన దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ సజీవదహనం ఘటన రాష్ట్రాన్ని షాక్‌కు గురి చేసింది. ప్రేమవివాహం చేసుకున్న తన అన్నను అంగీకరించలేదన్న కుల దురహంకారంతో, వధువు కుటుంబం రాజశేఖర్‌ను కిడ్నాప్ చేసి, కొట్టి, చివరకు పెట్రోల్ పోసి కాల్చేసిన అమానుషానికి కేవీపీఎస్ మండల నాయకులు చెలరేగిపోయారు.

### "ఇది హత్య కాదు కులదురహంకారం పీక్‌కి చేరిన అత్యంత క్రూర దాడి!

ఇలాంటి కుల మృగాలు చట్టం ఎవరమో అర్థం చేసుకునేలా ఉరి శిక్ష విధించాలి!" అని కేవీపీఎస్ జిల్లా నాయకుడు గునిగంటి మోహన్ గర్జించారు. "మోయినాబాద్ పోలీసుల నిర్లక్ష్యం, పక్షపాతం అదే ఈ దారుణానికి అసలు కారకం!" కేవీపీఎస్ విమర్శ కేవీపీఎస్ నాయకుల ప్రకారం: ప్రేమవివాహం జరిగిన రోజు నుంచే వధువు కుటుంబం బెదిరింపులు మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లోనే చంద్రశేఖర్ తండ్రి, అన్నపై దాడిపోలీస్‌లు చూస్తూ ఉన్నా ఒక్కరిని పట్టలేదు పక్షపాతం, పైవారి ప్రభావం- అదే హంతకులకు రెక్కలు ఆ ధైర్యంతోనే రాజశేఖర్‌ను "మాట్లాడుకుందాం" అని పిలిచి కిడ్నాప్ వెంటనే దారుణ హత్య ఆ తరువాత సజీవదహనం "పోలీస్ స్టేషన్‌లో దాడి జరిగితే కూడా చట్టం పని చేయకపోతే పల్లెల్లో దళితుల ప్రాణాలు ఎలా రక్షణ పొందుతాయి? ఈ నిర్లక్ష్యంలో ఉన్న పోలీసులూ ఈ హత్యలో నేరస్తులే!" అని నాయకులు మండిపడ్డారు. కులహింస వరుసగా పెరుగుతోంది ం ప్రభుత్వం ఎందుకు మూగబోయింది? కేవీపీఎస్ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ అన్నారు: కొమరం భీం ఆసిఫాబాద్‌లో కోడలిని మామ హతమార్చిన కేసు

### షాద్‌నగర్‌లో అన్న హత్య- ఇప్పుడు ఎల్లంపల్లి సజీవదహనం

"ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు- ఎవ్వరూ స్పందించకపోవడంతో కుల హింస దోపిడీలా పెరుగుతోంది. దళితుల ప్రాణం విలువ లేదన్న భావనే ఈ నేరస్థుల్లో పెరుగుతోంది" అన్నారు. కేవీపీఎస్ 10 డిమాండ్లు - ఒక్కటైనా విస్మరించే అవకాశం లేదు! 1. వధువు తండ్రి కావలి వెంకటేష్ సహా హత్యలో పాల్గొన్న అందరి నిందితులను వెంటనే అరెస్టు చేయాలి. 2. కిడ్నాప్, హత్య, సజీవదహనం- అన్ని కలిపి ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ పూర్తి సెక్షన్లతో కేసు నమోదు చేయాలి. 3. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కేసు విచారణ వేగంగా పూర్తిచేయాలి. 4. ప్రభుత్వ ఉన్నతాధికారులు వెంటనే బాధిత కుటుంబాన్ని కలవాలి. 5. రాజశేఖర్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. 6. కుటుంబానికి కనీసం ₹50 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలి. 7. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఎస్పీ స్వయంగా బాధితులకు హామీ ఇవ్వాలి. 8. ప్రేమవివాహం చేసుకున్న మెజర్ య-ువత రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి. 9. మొయినాబాద్ పోలీసుల నిర్లక్ష్యంపై తక్షణ కఠిన చర్యలు - సస్పెన్షన్ సహా. 10. రాష్ట్రంలో కులాంతర వివాహితల రక్షణ చట్టం వెంటనే తీసుకురావాలి. "రాజశేఖర్ ఆత్మకు న్యాయం జరిగే వరకు కేవీపీఎస్ పోరాటం ఆగదు- అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు!" - కేవీపీఎస్ గర్జన నిరసనలో పాల్గొన్న నాయకులు స్పష్టంగా హెచ్చరించారు: "ప్రతి దళిత బిడ్డ గుండెల్లో మండుతున్న ఆగ్రహం ప్రభుత్వం వినాలి. ఇంకో రాజశేఖర్, ఇంకో దళిత బలి- రాష్ట్రం చూడదు! నిందితులు, వారిని కాపాడిన అధికారులూ ం ఎవ్వరినీ విడిచిపెట్టం!" ఈ ఘోరమైన హత్యకు సమాజానికి కుదిపేసింది మరో కుల దురహంకార హత్య కూడా జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే విధంగా చేయాలని ఎస్సీ ఎస్టీ బిడ్డలు కోరుకుంటున్నారు

# బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం




- మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** ఈరోజు జగిత్యాల అర్బన్ పీఎంశ్రీ దరూర్ క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జగిత్యాల జిల్లా బాలల పరిరక్షణ విభాగన్ నుండి చైల్డ్ లైన్ 1098 అధికారి కేసు వర్కర్ రజిత స్కూల్ లోని పిల్లలకు బాల్య వివాహంపై అవగాహన కల్పించడం జరిగింది. స్కూల్లో పిల్లలకి బాల్య వివాహ చట్టం- 2006, పోక్సో చట్టం -2012, మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని, అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని, అలాగే ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని, గ్రామపంచాయతీ పరిధిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పిల్లల సమస్యలను గురించి చర్చించి పిల్లలకు సమస్య ఉంటే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. మరియు బాలబాలికలు మత్తుకి బానిస అవ్వడం మరియు మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ మరియు సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ 100, సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఎంశ్రీ జిల్లా పరిషత్ దరూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి, ఐసీడీస్ సూపర్వైజర్ స్వరూప రాణి, సహాయ %చీ+బా% నుండి లహరి, అంగన్వాడి టీచర్ శ్యామల, ఆశా వర్కర్ అంజలి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత, గంగయ్య, పవన్, షకీల్, ప్రభాకర్, కిరణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం
- ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 8 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# ఈవీఎంల గోదాము, సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన : కలెక్టర్

## బి. సత్యప్రసాద్ -అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** ధరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును సోమవారం తనిఖీ చేసారు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్. ప్రతినెల ఈవీఎం ల తనిఖీ లో భాగంగా గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కలెక్టరేట్ ఏవో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**నేటిసాక్షి, నారాయణపేట, నవంబర్ 17 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని ఎం నొని పల్లి గ్రామంలో మంగళవారం నాడు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ఎంపీడీవో మహమ్మద్ ఫరీద్, ధన్వాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరహరి, మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యంనోనిపల్లి గ్రామం గ్రామస్తులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకుశ్రీ గీతం పాఠశాల విద్యార్థి గౌతమ్ చంద్ర




**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 17 :** వచ్చే నెల డిసెంబర్ లో భద్రాచలం లో జరిగే అండర్ 14 ఉమ్మడి జిల్లా కెప్టెన్ గా మక్తల్ శ్రీ గీతం పాఠశాల విద్యార్థి గౌతమ్ చంద్ర ను ఎంపిక చేయడం జరిగింది ఇట్టి సందర్భంగా పెద్దలు సన్మానం చేస్తూ వెనుక బడిన పాలమూరు జిల్లా మక్తల్ ప్రాంతం నుండి గత కొన్ని నెలలు గా క్రికెట్ లో అద్భుతమైన ప్రతిభ కనపరుస్తున్న గౌతమ్ ను ఉమ్మడి జిల్లా కెప్టెన్ గా నియమించడం సంతోషకరమని భవిష్యత్ లో ఈ విద్యార్థి అనేక అంచలుగా ఎదిగి తాను చదువుతున్న పాఠశాల కు మరియు ఈ ప్రాంతం కు మరింత పేరు తీసుకురావాలని ఆశా భావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో తెరాస నాయకులు శ్రీనివాస్ గుప్త డైసో వెంకటేష్, తెలంగాణ స్పోర్ట్స్ అతారిటి కోశాధికారి లక్ష్మి నారాయణ గారు, ప్రైవేట్ పాఠశాల ల జనరల్ సెక్రటరీ అంజిరెడ్డి , గౌరవ ట్రస్మా సభ్యులు శ్రీ రమేష్ రావ్ ,శ్రీ సత్యనారాయణ గౌడ్, గీతం పాఠశాల పోషక కమిటీ అధ్యక్షులు మణికంఠ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి భాగ్య లక్ష్మి పాల్గొన్నారు.

# మరికల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు సన్మానం



**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 17:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోమంగళవారం నాడు బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు ప్రార్ధన సమయంలో విద్యార్థులు జగదీష్ మనోజ్ నాయక్ లను ఉపాధ్యాయులు సన్మానించి అభినందించారు... జగదీష్ క్రికెట్ లో సత్తా చాటి అండర్ 14 విభాగంలో ఉమ్మడి జిల్లా కు ఎంపికైయ్యాడు.. మనోజ్ నాయక్ భగవద్గీత శ్లోకాల పోటీలో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచాడు...ఇలాంటి విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రధానోపాధ్యాయులు నాగరత్నమ్మ మార్గదర్శనం చేశారు.. ప్రతి ఒక్కరు జీవితంలో క్రమశిక్షణ పట్టుదల నైతిక వులువలు ఉండాలని ...మున్ముందు మరింత గా మరికల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల అన్ని రంగాల్లో రాణించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

- వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
- ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 24



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు)జగిత్యాల టౌన్:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ లు మరియు ఆర్డీఓల తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి త్వరగా పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 24 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి.రాజగౌడ్, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి 80 దరఖాస్తుల స్వీకరణ.



**నేటి సాక్షి వికారాబాద్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సుదీర్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అ ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నేటి సాక్షి, నారాయణపేట నవంబర్ 17 :** డి ఆర్ డి ఏ ఐ కే సి . నారాయణపేట మండలం లింగంపల్లి గ్రామ పంచాయతీలో సబ్ సెంటర్ వరిధాన్యం కానుగోలు కేంద్రం ఈరోజు ఉదయం ఓపెన్ చేయడం జరిగింది ఎ గ్రేడ్ 2389, బి గ్రేడ్ 2369 రూపాయలు బోనస్ 500 కింటల్ కు ఈ సెంటర్ కేంద్రం దగ్గర పిల్లిగుండ్ల తాండ, పాతతండా, మేగ్య నాయక్ తాండ, ఎల్లమ్మ తాండ, జుట్టు బిక్య నాయక్ తాండ, ఇ సెంటర్ దగ్గర వస్తాయి లింగంపల్లి శివారులో ఉన్నా భూమి. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అంజమ్మ మేడం రేణుక (మహిళా సంఘం ) సాలె బుజ్జమ్మ, సరితా పంచాయతీ కార్యదర్శులు విజయ్ కుమార్, తిమ్మప్ప, రాములు, ప్రవీణ్, చంద్రశేఖర్ నాయక్, కొండప్ప,పూజారి పరుశరామ్, చిన్న కథలప్ప, నగేష్,హేమ్లా నాయక్,బద్య నాయక్, తులచ్య నాయక్, విజయ్, శ్రీను నర్సిములు మరియు మహిళాలు తదితరులు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నివాళులు

### గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేసిన మహానుభావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించిన నాయకులు



**నేటి సాక్షి 17 పాములపాడు :** పాములపాడు శాఖ గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఈరోజు గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖ నాయకులు డాక్టర్ అయ్యంకి.వెంకట రమణయ్య, పాతూరి.నాగభూషణం, గాడిచర్ల.హరిసర్వోత్తమ రావు, డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ ల చిత్రపటాలకు టిడిపి సీనియర్ నాయకుడు కురువ.ఎల్లయ్య, గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి,లు పాఠకులతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు-కే.ఎల్లయ్య, గ్రంథాలయ అధికారి-సి.వి.కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ ఆ మహానుభావులు గ్రంథాలయాల అభివృద్ధికి చేసిన సేవల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠకులు నాగిరెడ్డి, మధు-సూదన్ రెడ్డి, చంద్రుడు, వీరన్న, తదితరులు పాల్గొనడం జరిగింది.

## పదో తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ




### మోదీ కానుక

**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలోని వడ్లూర్ బేగంపేట ప్రభుత్వ జెడ్పీఎచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు "మోదీ కానుక"గా వచ్చిన 30 సైకిళ్ళను సోమవారం విద్యార్థులకు అందజేశారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు మరియు కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ అందజేసిన ఈ సైకిళ్లను ప్రధానోపాధ్యాయుడు గోపి కృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు విద్యార్థులు ఉన్నత విద్యలో ముందుకు సాగేందుకు, రవాణా సమస్యలు లేకుండా పాఠశాలకు సకాలంలో హాజరవడానికి సైకిళ్లు ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కొలిపాక రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బుర్ర మల్లేశం గౌడ్, మండల నాయకులు గైని రాజు, సంగా రవి, సాన వేణు, లంకల కిషన్ రెడ్డి, జిల్లా నాయకులు అనిల్, పులి శ్రీకాంత్, కొర్వి అమర్, బుర్ర క్రాంతి, వేంకట రెడ్డి, అన్నడి అజిత్ రెడ్డి, మంకాళి స్వామి అలాగే ఉపాధ్యాయులు పుల్లారు ప్రభాకర్, మారేంద్ర ప్రసాద్, ఒడ్డె భారత్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, హరి శ్రీనివాస్, రాజేందర్, రాధిక, హేమలత, పద్మాదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రమ్యతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు.

## మామిడి పండ్ల యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి


- మామిడి రైతులను ఆదుకోండి
- ఏ.పి.చంద్రబాబు రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారు
- జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- పల్ప్ పరిశ్రమల సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా...
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- బ్యాంకు ఖాతాలో 147 కోట్ల రూపాయల జమ
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు :** మామిడి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి,..చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మామిడి పండ్ల పరిశ్రమల యజమానులకు సూచించారు. మామిడి రైతులకు చెల్లించవలసిన బకాయిల విషయంలో అలసత్వం వద్దన్నారాయన. చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన సోమవారం జరిగిన మామిడి పండ్ల పరిశ్రమల యజమానుల సమీక్షా సమావేశానికి చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మామిడి రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. కే జి మామిడి కి రూ.4 మద్దతు ధర ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలో మామిడి పంటను పండించిన రైతులకు ప్రభుత్వం 4 రూపాయలు సబ్సిడీ మేర 183 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో పరిస్థితులను వ్యవసాయ శాఖ మంత్రి పర్యవేక్షించగా, క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ రైతులతో పలు దఫాలుగా చర్చలు జరిపారన్నారు. తాను కూడా జిల్లా యంత్రాంగంతో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నానన్నారు. గతంలో మామిడి పంట దిగుబడి అధికంగా ఉండడంతో డిమాండ్ తగ్గి రైతులకు ఆశించిన ధర రాలేదన్నారు. ధర లేని కారణంగా రైతులు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో గిట్టుబాటు ధరగా రాష్ట్ర ప్రభుత్వం కేజి మామిడికి రూ.4 మద్దతు ధర ప్రకటించగా, ప్రొసెసింగ్ యూనిట్లు రూ.8 చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఇందుకు చిత్తూరు జిల్లాలోని రైతులకు 31,929 మంది రైతులకు కే.జి మామిడికి రూ.4 సబ్సిడీ చొప్పున మొత్తం రూ.146.84 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందన్నారు. ప్రొసెసింగ్ యూనిట్లు రైతుల క్షేమాన్ని గుర్తుంచుకుని, వారి పట్ల ధాతృత్వంతో ధరలు చెల్లించాలన్నారు. రైతులకు చెల్లించాల్సిన మద్ధతు ధర విషయంలో నిర్ణీత సమయంను నిర్దేశించుకుని ముందుకు వెళ్ళాల్సిందిగా మామిడి గుజ్జు పరిశ్రమల యాజమాన్యంకు సూచించారు. చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ గుజ్జు పరిశ్రమ రైతుల ఉత్పత్తుల పై ఆధారపడి ఉందని, రైతులు సైతం పరిశ్రమల పై ఆధార పడి ఉన్నారన్నారు. గుజ్జు పరిశ్రమలు, మామిడి రైతులు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. గుజ్జు పరిశ్రమలు మద్ధతు ధరలు చెల్లించడంలో జాప్యం జరుగుతున్నదన్నారు. మద్ధతు ధరలు చెల్లించడం ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో పరిశ్రమలు చెల్లించవలసిన మనీ వివరాలను ధరను వీలైనంత త్వరగా జిల్లా కలెక్టర్ కుప్రతిపాదించాలన్నారు. రైతు కష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ధరలు సూచించాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో 2.40 లక్షల మెట్రిక్ ల మామిడిని జూన్, జూలై మాసాలలో రైతుల నుండి గుజ్జు పరిశ్రమలకు సమీకరించడం జరిగిందన్నారు. జూలై నెల మధ్యలో మామిడి మార్కెట్ లో ధర పెరిగి రైతులకు మంచి ధరలు వచ్చాయన్నారు. జిల్లాలో కొన్ని గుజ్జు పరిశ్రమలు రైతులకు చెల్లిస్తున్న మద్ధతు ధరలు తమిళనాడు కృష్ణగిరిలో చెల్లిస్తున్న దానికంటే తక్కువగా ఉండడం గమనార్హం అన్నారు. మద్ధతు ధర విషయంలో గుజ్జు పరిశ్రమలు, రైతులు పరస్పర సహకారంతో మాత్రమే అభివృద్ధి చెందాలన్నారు. పల్ప్ పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ యూరోపియన్ దేశాలలో దిగుమతి సుంకాలు ఎక్కువ అవ్వడం వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని నిస్సహాయత వ్యక్తం చేశారు. మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జిఎస్టిని తగ్గించాలి, మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయాలని ప్రతినిధులు వివరించారు ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ డిడి మధు-సూదన్ రెడ్డి, పల్స్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీతో నేరుగా మాట్లాడండి!-'డైల్ యువర్ ఎస్పీ' కార్యక్రమం

### వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి.



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే లక్ష్యంతో, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి సోమవారం 'డైల్ యువర్ ఎస్పీ' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభించిన మొదటి రోజే ఈ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించింది. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధి నుండి మొత్తం 26 కాల్స్ వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల్లో మహిళల భద్రతకు సంబంధించిన సమస్యలు, మాడిఫైడ్ సైలెన్సర్లతో కూడిన వాహనాల ద్వారా ఇబ్బందులు,అక్రమ ఇసుక రవాణా, అక్రమ ఎర్రమట్టి రవాణాకు సంబంధించిన ఫిర్యాదులు. భార్యాభర్తల మధ్య గొడవలు, వ్యక్తిగత సమస్యలు, పొలాలలోకి అక్రమంగా ప్రవేశించడం, మండల కేంద్రాలలో ట్రాఫిక్ సమస్యలు మొదలగు అంశాలపై ఫిర్యాదులు నమోదయ్యాయి."ప్రజలు తమ ఫిర్యాదులను నమోదు చేయడానికి సుదూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, ఫోన్ ద్వారానే అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది," అని తెలిపారు. ప్రతి సోమవారం, ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు జిల్లా ఎస్పీ స్వయంగా ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటారు. జిల్లా ఎస్పీని సంప్రదించడానికి 08416 255601 నెంబర్ కు సంప్రదించాలని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ విషయాలపైనా తక్షణమే చర్యలు తీసుకొని, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఒకే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న తల్లి, కుమారుడు

- కమ్మపల్లి ప్రభుత్వ పాఠశాలలో హృదయపూర్వక ఘనసన్మానం

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రపురం :** మండలంలోని కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హృదయాన్ని హత్తుకునే అరుదైన ఘట్టం.ఇదే పాఠశాలలో తల్లి కుమారుడు ఇద్దరూ ప్రభుత్వ స్కూల్ అసిస్టెంట్లుగా సేవలు అందిస్తున్న నేపథ్యంలో వారికి ప్రత్యేక సన్మానం నిర్వహించారు. ఎస్.జె.కామేశ్వరి, డీఎస్సీ 2008లో ఎంపికై పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రం)గా ప్రతిష్టాత్మక సేవ కొనసాగిస్తున్నారు.ఇటీవల మెగా డీఎస్సీ 2025లో ఎంపికైన ఆమె కుమారుడు ఎం.ఎన్ భరద్వాజా, స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్)గా ఇదే పాఠశాలలో చేరడంతో పాఠశాల వాతావరణం ఆనందభరితమైంది. ఈ విశేష సందర్భం పురస్కరించుకొని రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల సంస్థ డైరెక్టర్ చిన బాబు పాఠశాలకు విచ్చేసి, తల్లి-కొడుకుల ఇద్దరి సేవాభావాన్ని గుర్తించి శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి కుటుంబ వారసత్వం కొనసాగడం సమాజానికి ఆదర్శమని ఆయన అభినందించారు.ఒకే పాఠశాలలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరూ ఉ



పాధ్యాయులుగా పనిచేయడం చాలా అరుదు. ఈ కుటుంబం విద్యాసేవకు నిలువెత్తు నిదర్శనం అని ఉ పాధ్యాయులు, గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సభాపతి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ నాయిక్ ,జయశ్రీ,హిమ బిందు,శోభ రాణి,విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి



వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ .

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా గంగారం సాయి బాబా కాలనీ నందు మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, కొత్త గడి జిల్లా పరిషత్ హై స్కూల్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.మధ్యాహ్నన భోజనాన్ని పరిశీలించారు. ఈరోజు మెనూ ప్రకారం విద్యార్థులకి పెట్టే భోజనం వంట చేయడం జరిగిందా లేదా అని పరిశీలించారు. వంట కి ఉపయోగించే వంట సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ప్రతి రోజు మెను ప్రకారం రుచికరమైన భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి ప్యానల్ పని విధానాన్నిపరిశీలించారు. స్టోర్ రూమ్ ని పరిశీలించి బియ్యం నాణ్య త ను చెక్ చేశారు. తాజా కూరగాయల తో విద్యార్థులకు భోజనం పెట్టాలని అధికారులకు ఆదేశించారు.పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత అని, అందులో పదవ తరగతి చదివే విద్యార్థులు ఎంత మంది ఉన్నారని స్కూల్ ప్రిన్సిపాల్ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పదవ తరగతి లో అన్ని సబ్జెక్ట్ లలో ఎంత మేరకు పోర్షన్ జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజు సాయంత్రం విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు అందరూ కూడా ఇప్పటి నుండే పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, ఎం ఇ ఓ బాబు సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# పరిమితికి మించి కూలీలను తరలిస్తున్న వాహనాలపై కేసులు నమోదు

- పేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు.....
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు

**నేటి సాక్షి నారాయణపేట,నవంబర్ 17 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించగా దామరగిద్ద మండలం కాన్కుర్తి నుండి నారాయణపేట మీదుగా ఉట్కూరులో పత్తి తీయడానికి వెళ్తున్న కూలీలు పరిమితికి మించి ప్రమాదకరంగా, పెద్ద సంఖ్యలో ఒక్కొక వాహనంలో 40 నుండి 50 మంది వరకు ప్రయాణిస్తున్న మూడు వాహనాలను పట్టుకుని కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ఇలా గూడ్స్ వాహనాలలో పరిమితికి మించి ప్రయాణించడం చట్టరీత్యా నేరమని, అనుకోకుండా వాహ నాలు ప్రమాదానికి గురైతే పోయేది మీ ప్రాణాలేనని ఇది మీ ప్రాణాలకు పొంచి ఉన్న ప్రమాదమని ప్రతి ఒక్కరు గ్రహించాలని అన్నారు. అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే ఎవ్వరూ బాధ్యులని ముఖ్యంగా పెద్దలు మీ పిల్లల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకొని వాహనాలలో తగిన పరిమితిలో ప్రయాణించాలని, అధిక మొత్తంలో కూలీలు ప్రయాణించడం



ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. డ్రైవర్లకు కఠినమైన హెచ్చరికలు జారీ చేసి, రూల్స్‌ను పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడేలా వారి ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని మళ్లీ ఇలాంటి కేసులు పునరావృత్తం అయితే వాహనాలను సీజ్ చేసి ఆర్టిఓ కు రాయడం జరుగుతుందని హెచ్చరించారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తున్నా మూడు వాహణాలపై 03 కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. ప్రజలు, డ్రైవర్లు ప్రయాణ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిచారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి2 గాయత్రి, నారాయణపేట టౌన్ పోలీసులు అంజిలయ్య, పిసి లు సంతోష్, నరసింహ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా గుర్రైన భూములను సర్వే చేసి యానాది కుటుంబాలకు అప్పజెప్పాలి



- ఎస్సీ ఎస్టీ సమస్యలపై ప్రభుత్వ అధికారులు తీరుపై మండిపడ్డ ఎస్సీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** కె. వి పల్లి మండలం లో ఎస్సీ ,ఎస్టీ సమస్యలపై ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, %వీణూా% రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య, గిరిజన జిల్లా నాయకుడు కిల్లా విజయకుమార్ లు మండిపడ్డారు. వీరు నేడు కె. వి పల్లి తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ నరేంద్రను కలిసి పలు అంశాలను ఆయనతో చర్చించడం జరిగింది అందులో ప్రధానంగా మారెళ్ళ గ్రామం మంచాలమంద లో యానాది కుటుంబానికి చెందిన భూములను అగ్రకులస్తులు కబ్జా చేశారని కబ్జా గురైన భూములను సర్వే చేసి యానాది కుటుంబాలకు అప్పజెప్పాలని కోరారు. అదేవిధంగా గర్నిమిట్ట గ్రామం బైనేని మాదిగ పల్లి వాసులకు సర్వే నంబర్ 1140 లో 50 సెంట్ల ప్రభుత్వ భూమిని స్మశాన వాటిక కేటాయించడంతో దానిని అదే గ్రామానికి చెందిన అగ్రకులానికి వ్యక్తి కబ్జా చేసి కూసాలు నాటారని అదేవిధంగా ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి కూసాలు నాటారని పలుమార్లు గ్రామస్తులు మీ దృష్టికి తెచ్చిన మరియు జిల్లాస్థాయి అధికారులు సమస్యను పరిష్కరించాలని ఆదేశించిన మీరు సమస్యను పరిష్కరించుకోవడానికి ఆంతర్యం ఏమిటని తహసిల్దార్ పై మండి పడటంతో తహసిల్దార్ చేసేదేం లేక హుటాహుటిగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ , గ్రామ వీఆర్వో సంఘటన స్థలానికి వెళ్లి విచారించి చర్యలు చేపట్టాలని ఆదేశించడంతో అనంతరం ఆర్ఐ రమణ రెవెన్యూ బృందంతో స్థలాన్ని పరిశీలించి ఐదు ఎకరాల 30 సెంట్లు ప్రభుత్వ భూమి కబ్జా గురైందని అందులో స్మశాన వాటికకు కేటాయించిన స్థలం కూడా ఉందని చెరువు చుట్టూ నాటిన రాతికూసాలను తొలగిస్తానని హామీ ఇచ్చారని వీరు తెలిపారు. అదేవిధంగా కె. వి పల్లి ఎంపీడీవో సుధాకర ను పాలకుంట శ్రీనివాసులు ,ముల్లంగి చంద్రయ్య కలిసి పలు అంశాలపై చర్చించారు అందులో ప్రధానంగా మండలంలో ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో వీధిలైట్లు వెలగడం లేదని, శానిటేషన్ సిబ్బంది సక్రమంగా పనిచేయడం లేదని పలుమార్లు సమస్యను మీ దృష్టికి తెచ్చిన పరిష్కరించకపోవ డానికి క్షేత్రస్థాయి అధికారుల లోపమా లేక మీలోపమా అని ప్రశ్నించడంతో వెంటనే ఎంపీడీవో గారు స్పందించి మండలంలో ఉండే అన్ని పంచాయతీల సెక్రటరీలను తన కార్యాలయానికి పిలిపించి మండలంలో ఎస్సీ ,ఎస్టీ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని నేను పలుమార్లు మీకు చెప్పిన చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని సెక్రెటరీలపై తీరుపై మండిపడ్డారు .ఈనెల 24వ తేదీ లోపల మండలంలో ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో నెలకొన్న వాటర్ సమస్యను, శానిటేషన్ వీధిలైట్లు ఏర్పాటు చెయ్యాలని లేనిపక్షంలో కఠినమైన చర్యలు తీసుకుంటానని పంచాయతీ సెక్రటరీ తను హెచ్చరించారని వీరు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత, గిరిజన నాయకులు అమృతపురి శ్రీనివాసులు, వగల్లు ఆంజనేయులు, అమృతపురి మల్లికార్జున, సామ్రాజ్ అశోక్ కుమార్, వెంకటరమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎకరా పట్టాకు 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలి

**కౌలు రైతులకు ఆధార్ కార్డు ప్రతిపాదికన పత్తిని కొనుగోలు చేయాలి**



**నేటి సాక్షి. కొమురం భీము ఆసిఫాబాద్ :** జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేసిన బీసీ రైతు సంఘం అధ్యక్షులు వైరాగడే మారుతి పటేల్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ ఎకరా పట్టాకు ఎటువంటి షరతులు లేకుండా 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలని కౌలు రైతులకు ఆధార్ కార్డ్ ప్రతిపదికన పత్తి కొనుగోలు చేయాలని బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వైరాగడే మారుతి పటేల్ బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కాపాస్ కిసాన్ యాప్ వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎకరాకి కేవలం ఏడు క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేస్తే మిగతా పత్తిని ప్రైవేట్ దళారులకు అమ్మి తీవ్రంగా నష్టపోతున్నారని కౌలు రైతులు పట్టా పాస్ పుస్తకాలు లేక కాపాస్ కిసాన్ యాప్ లో కౌలు రైతుల ఎంపిక లేక ప్రైవేట్ దళారులకు అమ్మి తీవ్రంగా నష్టపోతున్నారన్నారు కావున కలెక్టర్ గారు చొరవ తీసుకొని పత్తి రైతుల సమస్యలను పరిష్కారమయ్యే దిశగా రైతుల పక్షాన ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరారు.

# భక్తిశ్రద్ధలతో గుండాల గంగమ్మ కు ప్రత్యేక అభిషేకం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి రూరల్ :** తిరుపతి రూరల్ దుర్గ సముద్రం పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీలో వెలసిన గుండాల గంగమ్మ కు కార్తీక వనభోజనాలు సందర్భంగా కామసాని నరసింహా రెడ్డి- రత్నం దంపతులచే పూజా సామాగ్రి ని భక్తితో ఆలయం వద్దకు తీసుకు వచ్చారు అదేవిధంగా కార్తీక మాసం ప్రారంభోత్సవ రోజున అమ్మవారిని వివిధ అభిషేక పూజా సామాగ్రి తో పసుపు కుంకుమ,గంధం,పాలు పెరుగు, తేనె, నెయ్యితో కూడిన పంచామృతంతో ప్రధాన అర్చకులు శ్రీరామ అయ్యంగార్ అష్టోత్తర మంత్రాలతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కార్యనిర్వహకులు కామసాని నరసింహా రెడ్డి కుమార్తె హారిక పుట్టినరోజు సందర్భంగా ఆమెకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆశీస్సులతో పాటు,కార్తీక ఉత్సవాల్లో భాగంగా నాల్గో సోమవారం పురస్కరించుకొని అమ్మలగన్న అమ్మ గుండాల గంగమ్మ కు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం భక్తులకు అన్నదానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా కుమార్తె హారిక పుట్టినరోజు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసినట్లు అదేవిధంగా దేవాలయం ఎదుట అన్నదానం చేసామని నా బిడ్డ ను కాలనీ వాసులు ఆశీర్వాదాలు అందించాలని కోరుకున్నామని తెలిపారు

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ లో హైవెండ్ విద్యార్థికి బంగారు పతకం

**బంగారం పతకం సాధించిన విద్యార్థికి అభినందించిన హైవేండ్ స్కూలు ఉపాధ్యాయులు**




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** కర్లపాలెంలోని హైవెండ్ హైస్కూల్ 10 వ తరగతి విద్యార్థి రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభకనబరచి బంగారు పతకం సాదించాడని హైవెండ్ హైస్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ బొడ్డు సాయి మహేంద్రబాబు తెలిపారు.శ్రీకాకుళం లోని పాతపట్నంలోని మహేంద్ర జూనియర్ కాలేజ్ లో ఈ నెల 11, 12,13 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా తరపున పఠాన్ హసన్ ఖాన్ పాల్గొని అండర్- 19 విభాగంలో బంగారు పతకం సాధిం చాడన్నారు. పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందు చేతుల మీదగా బంగారు పతకం, ప్రశంసా పత్రం అందజేశారని సాయి మహేంద్రబాబు వివరించారు.బంగారు పతకం సాధించిన హసన్ ఖాన్ ను,పిఈటీ బత్తుల వీరశేఖర్ ను హైవెండ్ హైస్కూల్ యాజమాన్యం ,డైరెక్టర్లు అంజనేయప్రసాద్ ,చాందిని వెంకటజ్యోతి, చైర్మన్ ఉదయచంద్రరావు,ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# శ్రీ పద్మావతి అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ

- **శ్రీ పద్మావతి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి పట్టువస్త్రాల సమర్పణ**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సోమవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మంత్రితో పాటు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆలయానికి చేరుకున్న వారికి టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రివర్యులు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, సిఎం చంద్రబాబు ఆలోచనల మేరకు టిటిడి ఆలయాల్లో అన్నప్రసాదాలు పంపిణీకి చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాలకు భక్తుల సంఖ్య పెరుగుతోందని, అందుకు తగ్గట్టుగానే చర్యలు చేపట్టామన్నారు. తిరుచానూరు బ్రహ్మోత్సవాల్లో పంచమి తీర్థం రోజున దాదాపు 50 వేలకు పైగా భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల కోసం టీటీడీ అన్ని వసతులు కల్పించిందన్నారు. ఈ నెల 20, 21 తేదీల్లో రాష్ట్రపతి గౌరవనీయులు ద్రౌపది ముర్ము తిరుచానూరు, తిరుమలలో శ్రీ పద్మావతీ అమ్మవారిని, శ్రీవారిని దర్శించుకునేందుకు వస్తున్నారని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విజివో గిరిధర్, ఏవీఎస్వో రాధాకృష్ణ మూర్తి, టిటిడి ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అగ్ని ఆహుతు బాధితులకు ఆర్థిక సాయం అందజేత



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (ఛందో లు) :** బాధితులకు ఎప్పుడు అండగా జనసేన పార్టీ ఉంటుందని బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమన్నారాయణ అన్నారు. బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో బాజీ బేగం అలీ బేగ్ ఇల్లు ఆదివారం రాత్రి షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధం అవ్వడంతో ఈ విషయం తెలుసుకున్న బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ మరియు మాజీ రైల్వే బోర్డు మెంబర్ ఎస్ ఎస్ మోహాసిన్ నియాజీ ఘటనా స్థలానికి వెళ్లి ఇంటి స్థితిని పరిశీలించి బాధితులను పరామర్శించి వారికి జనసేన పార్టీ తరపున ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధితులకు ఎప్పుడూ జనసేన పార్టీ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్లవానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ (దాదా), సయ్యద్ నిజాం, షేక్ రఫీ, సయ్యద్ అన్సారీ, చల్లపల్లి ఏసోబు, జిడుగు రాజేష్, మరియు జనసేన నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆచూకీ లేని కళ్యాణలక్ష్మీ చెక్కు

## మండల తహసిల్దార్ ఆఫీస్ లో గోల్ మాల్



- **సిద్దిపేట జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన బాధితులు**

**నేటి సాక్షి, బెజ్జంకి:** కళ్యాణ లక్ష్మి చెక్కు విషయంలో తీవ్రమైన నిర్లక్ష్యం, గోల్‌మాల్ జరిగినట్టు ఆరోపిస్తూ బెజ్జంకి మండలంలోని చీలాపూర్ గ్రామానికి చెందిన ధామెర స్వరూప భర్త గౌరయ్య సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం తమ కూతురు ధామెర కళ్యాణి వివాహం అనంతరం కళ్యాణలక్ష్మి పథకానికి దామెర స్వరూప దరఖాస్తు చేసుకోగా చెక్ రావడం జరిగినది. జూన్ 16 వ తేదీన ఎల్ఎండి క్యాంప్ కార్యాలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే డా కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్ పంపిణీ చేశారు. తేదీ 17-జూన్-2024 రోజున బక్రీద్ సంధర్భంగా బ్యాంక్ లకు సెలవు ఉన్నందున తేదీ 18 న యూనియన్ బ్యాంక్ అకౌంటు నెంబర్ : 073510100004535, బెజ్జంకి లో చెక్ నెంబర్ “266515” జమ చేశారు. తేదీ 26-జూన్-2024 న అకౌంటు లో జమ అయినట్టు సెల్ ఫోన్ కు మెసేజ్ రావడంతో బ్యాంక్ కు వెళ్ళగా బ్యాంక్ లో క్రెడిట్ కాలేదు. బ్యాంక్ మేనేజర్ ను అడుగగా చెక్ డేట్ అయిపోయింది అని బ్యాంక్ మేనేజర్ చెక్ రిటర్న్ మరియు బ్యాంక్ రశీదు ఇచ్చారు. తిరిగి అట్టి చెక్ ను 25-జూన్-2024 న అప్పటి తహసిల్దార్ అయిన శ్రీనివాసరెడ్డి కి ఇచ్చారు. మళ్ళీ నెల తరువాత అడిగితే ఆర్డీఓ ఆఫీసు కి పంపడం జరిగిందని తహసిల్దార్ చెప్పగా, ఆర్డీఓ హుస్నాబాద్ వద్దకు వెళ్ళగా, చెక్ మా వద్దకు రాలేదని రికార్డు లో కూడా లేదని తెలిపారు. గత 17 నెలల నుంచి తహసిల్దార్ మరియు ఆర్డీఓ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని సోమవారం ప్రజావాణి లో సిద్దిపేట కలెక్టర్ కు పిర్యాదు చేశారు. అధికారుల చుట్టూ కళ్యాణ లక్ష్మి చెక్ కోసం తిరగగా మాకు తెలవది అని అధికారులు మమ్మల్ని పట్టించుకుంటలేరు చెక్ గురించి అడుగుతే ఏమో తెలీదు అంటూ దాటవేస్తున్నారని ,మాకు కళ్యాణ లక్ష్మి చెక్ ఇప్పించగలరని బాధితురాలు దామెర స్వరూప కోరుతున్నారు.

# ప్రమాదం తప్పినది

## విద్యర్థులు తరగతి గదులలో ఉన్నారు కాబట్టి



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండలం లోని కాగతి గ్రామ పంచాయతీ, మర్రిమాకులపల్లి ప్రాథమికళపాఠశాలలో సంఘటన చోటుచేసుకున్నది. నాడు -నేడులో నిర్మించిన వంటగదిలో పైపెచ్చులు ఊడి పడ్డాయి. వంట గదిలో వంట మనిషి వంట చేస్తుండగా సీలింగ్ పెచ్చులు ఊడిపడటం తో ఆవిడ బయటకు పరుగులు తీసింది. వండిన అన్నం పై, వండుతున్న సాంబాలో సీలింగ్ పై పెచ్చులు ఊడి పడ్డాయి. ఎటువంటి ప్రాణాపాయం లేదని. ఆ సమయం లో విద్యార్థులు తమ తరగతి గదులలో ఉడటంతో ప్రమాదం తప్పిందని, ఈ విషయం మండల విద్యశాఖ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగానదని, త్వరలో పూర్తిగా రిపేరు చేయిస్తామని ప్రధానోపాధ్యాయులు మురళీ మోహన్ తెలియజేశారు..

# పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

## సీఐటీయూ జిల్లా కార్యదర్శి రంజిత్



**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్) నవంబర్ 17:** మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముల్కల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి, అనంతరం ఎంఈఓ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. పది నెలలుగా పెండింగ్లో ఉన్న కోడిగుడ్ల బిల్లులు, జీతాలు, మెనూ బిల్లులు ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడంతో కార్మికులు అప్పులు చేసి బడి పిల్లలకు మధ్యాహ్న భోజనం పెడుతున్నారన్నారు. కార్మికుల పట్ల ప్రభుత్వ విధానం సరైనది కాదన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేం అధికారంలోకి వస్తే రూ. పది వేలు వేతనం చెల్లిస్తామని చెప్పి మాతో ఓట్లు వేయించుకొని , అధికారంలోకి వచ్చిన తర్వాత మా సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం వలన మాకు కిరాణా దుకాణంలో సరుకులు కూడా ఉద్దెర ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు కొత్తగా 60 ఏండ్లు నిండిన కార్మికులను తొలగిస్తామంటూన్నారని, అది సరైనది కాదన్నారు. గత ప్రభుత్వంలోని ఐదు నెలల టిఫిన్ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలన్నారు. కోడిగుడ్లను, గ్యాస్ ను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు వచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రతి కార్మికురాలికి ప్రమాద బీమా, ఉద్యోగ భద్రత, పెన్షన్, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యతనివ్వాలన్నారు. ప్రభుత్వం మా సమస్యలు పరిష్కారం చేయకపోతే రాబోయే రోజుల్లో పోరాటాలను తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పోసమ్మ, అమృత, శంకరమ్మ, లక్ష్మి, లచ్చవ్వ, మల్లేశ్వరి, జానకి తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్ వద్ద జీబ్రా లైన్లు ఏర్పాటు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 17 :** మండలంలోని లద్దగం గ్రామంలో పలువురు సొంత నిధులతో స్పీడ్ బ్రేకర్ వద్ద జీబ్రా లైన్లు ఏర్పాటు చేశారు చౌడేపల్లి పుంగనూరు ప్రధాన రహదారిలో ఈ స్పీడ్ బ్రేకర్లు ఉండడంతో ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయకపోవడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగేవని ఐఏఎస్ అధికారి ముని వెంకటప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు మునస్వామి సభ్యులు కలసి జీబ్రా లైన్లో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముని వెంకటప్ప సేవా సంఘం సభ్యులు వెంకటరమణ కృష్ణప్ప చంగల్రాయప్ప బస్టాండ్ శేఖర్ బ్యాంకు రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ కుంభాభిసేక కార్యక్రమం



- **ఆలయ కుంభాభిషేకంలో పాల్గొని వినాయక స్వామి వారికి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి.... తీర్థ ప్రసాదాలు స్వీకరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చంద్రగిరి :** చంద్రగిరి మండలం, కాశిపెంట్ల పంచాయితీ దిగువ కాశిపెంట్ల గ్రామంలో ఆలయ నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ వినాయక స్వామి ఆలయ కుంభాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కుంభాభిసేకంకు గ్రామ పెద్దలు, గ్రామస్థులు ఎమ్మెల్యే పులివర్తి నానిని ప్రత్యేక ఆహ్వానం పలికారు. సోమవారం దిగువ కాశిపెంట్ల గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నానికి మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. యువత బాణాసంచాతో, డప్పుల మోతలతో గ్రామంలో హొరెత్తించారు. ఆలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకి పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు, గ్రామ పెద్దలు. వినాయక స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి...... ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి ఎమ్మెల్యే పులివర్తి నాని ని దీవించారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని గారు మాట్లాడుతూ శ్రీ వినాయక స్వామి ఆలయ కుంభాభిసేకంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. దిగువ కాశిపెంట్ల గ్రామంలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చెరువుకు మొరవ పారే కాలువ గత వైసిపి పాలనలో కోతకు గురవడంతో అప్పటి నాయకులు యంత్రాంగం పట్టించుకోలేదని రైతులు ఎమ్మెల్యే గారికి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన ఇరిగేషన్ అధికారులను త్వరితగతిన సమస్యను పరిష్కరించి చెరువు నీరు పొలాల పైకి వెళ్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. చిన్న పిల్లలు, యువత, గ్రామస్థులు, పెద్దలు,ప్రజలు ఆయు ఆరోగ్యలతో , అష్టఐశ్వర్యాలతో, సుఖ సంతో షాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వినాయక స్వామి వారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
18 నవంబర్ 2025


# పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ కలెక్టర్



**నేటి సాక్షి నారాయణపేట నవంబర్ 17 :** నారాయణపేట డిప్యూటీ కలెక్టర్ పాణి రాజ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల యొక్క చదువును గురించి ప్రతి రోజు విద్యార్థులు 5 గంటలకు లేచి చదవాలని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశంలో తప్పకుండా పాల్గొని తమ విద్యార్థుల యొక్క చదువును గురించి చర్చించాలని విద్యార్థుల యొక్క మార్కులను తల్లిదండ్రుల యొక్క వాట్సప్ కు పంపడం జరుగుతుంది అని ప్రతి ఉపాధ్యాయుడు మరియు తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రతిరోజు విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థి యొక్క హెూంవర్క్ ను క్షుణ్ణంగా పరిశీలించాలి పాఠశాలకు వరుసగా గైరాజరైనచో విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలని పదో తరగతి ఉత్తీర్ణులైన తర్వాత ఏ కాలేజీలో చేరినారో సమాచారము ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాలని విద్యార్థి తల్లిదండ్రులు ప్రశాంత వాతావరణంలో చదివేటట్లు ఏర్పాటు చేయాలి విద్యార్థులు గత సంవత్సరము సంబంధించిన ప్రశ్న పత్రాలను చూసి చదవవలెనని తెలియజేశారు మధ్యాహ్న భోజనము తరగతి గదులు పరిశీలించడం జరిగింది విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖిగా మాట్లాడి వారి నుండి విద్యార్థుల యొక్క సమాచారాన్ని రాబట్టడం జరిగింది మరియు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజు మాట్లాడుతూ విద్యార్థి తల్లిదండ్రులకు 10వ తరగతి విద్యార్థులు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని వారిని ఉదయము 5 గంటలకు చదివేటట్లు చేయాలని ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థికి వేకప్ కాలనీ చేయాలని విద్యార్థిని తల్లిదండ్రులకు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఏర్పాటు చేసినటువంటి తల్లిదండ్రుల సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని విద్యార్థులు మంచిగా చదివినచో తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు గ్రామానికి మంచి పేరు వస్తుందని ప్రభుత్వం సరఫరా చేసినటువంటి అభ్యాస దీపికలను విద్యార్థులు బాగా చదివినచో అందరూ ఉత్తీర్ణులు అవుతారని భౌతిక జీవశాస్త్ర ఉపాధ్యాయులు ల్యాబ్ లో ప్రయోగాలు ద్వారా విద్యార్థులు సులభంగా అర్థం చేసుకుంటారని మరియు ప్రతి విద్యార్థి స్లిప్ టెస్ట్ గ్రాండ్ టెస్ట్ రాయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి డిసిసిబి కార్యదర్శి రాజేంద్ర కుమార్ మధ్యాహ్న భోజన పథకం ఇంచార్జ్ అధికారి యాదవ్ శెట్టి మరియు మధుసూదన్ రావు భాను ప్రకాష్ నరసింహ నర్సింలు రఘురాంరెడ్డి ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలు,గోదాం అద్దెలపై చెల్లించండి

- వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌తో ఎమ్మెల్యే ఏలూరి భేటీ
- నల్లబర్లీ అదనపు కొనుగోలుకు చర్యలు
- సానుకూల హామీ ఇచ్చిన ప్రిన్సిపల్ సెక్రటరీ
- రైతు ముఖంలో చిరునవ్వే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఏలూరి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌తో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. సోమవారం సచివాలయంలో ఆయనను కలిసి నల్లబర్లీ రైతులు ఎదుర్కొంటున్న అత్యవసర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. నల్లబర్లీ కొనుగోలు–పెండింగ్ బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల వద్ద పెద్ద మొత్తంలో నల్లబర్లీ నిల్వగా ఉండడం, ఇటీవల వరదలతో పంట తడిసిపోవడం, సేకరణలో ఆలస్యం కారణంగా రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో సేకరించిన పొగాకు బకాయిలు కోట్లు రూపాయల్లో పెండింగ్‌లో ఉండడంతో రైతులు ఆర్థికంగా కుదేలయ్యారని తెలిపారు. రైతుల జీవనోపాధి దెబ్బతింటోందని, వెంటనే బకాయిలు విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### అదనపు సేకరణకు అనుమతివ్వండి...

ఈ సీజన్‌లో బర్లీ సాగు నిషేధించినప్పటికీ, రైతుల వద్ద ఇప్పటికే ఉన్న పంటను ప్రభుత్వం నిర్దేశించిన పరిమితికి మించి సేకరించేందుకు వెంటనే అనుమతులు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వివరించారు. కల్లాల్లో, పంట పొలాల్లో ఉన్న పొగాకు పాడైపోకుండా కొనుగోలు చేసి రైతులను రక్షించాలని ఏలూరి కోరారు.

### ఉద్యోగుల జీతాలుగోదాం అద్దెలపై

మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు ప్రక్రియలో పాల్గొన్న ఉద్యోగుల జీతాలు, గోదాంల అద్దెలు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని, ఈ కారణంగా వ్యవస్థ స్తంభించిపోతుందని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. వెంటనే చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

### త్వరిత చర్యలకు రాజశేఖర్ హామీ....

ఎమ్మెల్యే ప్రతిపాదనలను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ అన్ని అంశాలపై సానుకూలంగా స్పందించారు. అదనపు కొనుగోలు, బకాయిల విడుదల, జీతాలు–అద్దెల చెల్లింపులపై త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యం- ఎమ్మెల్యే ఏలూరి

భేటీ అనంతరం ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, “పెద్దమనసుతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మార్క్‌ఫెడ్ ద్వారా బర్లీ కొనుగోలు చేశాం. రైతుల వద్ద మిగిలి ఉన్న పంట మొత్తాన్ని కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటాం. రైతు ముఖంలో చిరునవ్వు నిలవడం మా ప్రభుత్వ అసలు ధ్యేయం” అన్నారు. ఈ భేటీలో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య రక్షణలో సీఎంఆర్ఎఫ్ కీలక పాత్ర



- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో క్యాంపు కార్యాలయం
- రూ.1,40,000ఎల్ వో సి అందించిన ఎమ్మెల్యే ఏలూరి

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** ప్రజల ఆరోగ్య రక్షణలో ముఖ్యమంత్రి సహాయ నిధి కీలక పాత్ర పోషిస్తుందని, అత్యవసర చికిత్సకు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది జీవనాదారంగా ప్రాణదాతగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం మార్టూరు మండలం వలపర్ల గ్రామానికి చెందిన యలాగా అంజమ్మకి అత్యవసర వైద్య చికిత్స కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి సహాయ నిధి (%జవీ=ఖీ%) ద్వారా రూ. 1,40,000 ల ఎల్ వోసి ని ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు. పర్చూరు నియోజకవర్గ ప్రజలకు వైద్య సహాయం అవసరమైనా, నా కార్యాలయం 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందించేందుకు నేను స్వయంగా పర్యవేక్షిస్తానని వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం, వారి సంక్షేమం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం అన్నారు. ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రజాసేవా చిహ్నం” అని అన్నారు. అంజమ్మ కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, ముఖ్యంగా ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంకొల్లు మండల పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, నాయకులు బేతపూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల నిర్మాణంలో భారీ అవినీతి

### జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేసిన యువకులు



**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి నవంబర్ 17 :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకంలో మంజూరు అయిన మరుగు దొడ్ల నిధులను గత పాలకులు దుర్వినియోగం చేసి అవినీతి అక్రమాలకు పాల్పడి ఘటన డబ్బా గ్రామ పంచాయతీలో చోటు చేసుకుంది డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలో లబ్ధిదారులకు తెలియకుండానే గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి బిల్లులు కాజేసిన ఘటన చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలో చర్చకు దారి తీస్తోందిడబ్బా గ్రామ పంచాయతీ పరిధిలో గత పాలకుల అధికారుల అవినీతి అక్రమాలపై డబ్బా గ్రామ పంచాయతీ యువకులు గ్రామ పంచాయతీ పరిధిలో గడప గడపకు తిరుగుతూ మరుగుదొడ్ల బిల్లులు కాజేసిన సర్పంచ్ ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శిల అవినీతి అక్రమాలు బట్టబయలు చేశారు పూర్తి ఆధారాలతో కొమురం భీం జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేశారు డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు 381 మరుగుదొడ్లు మంజూరు కాగా అందులో 57లక్షల 83వేల రూపాయల నిధులు మంజూరు కాగా దాదాపు 30 లక్షల రూపాయలు బినామీల పేరుతో గత పాలకులు సర్పంచ్ ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి అవినీతికి పాల్పడినట్లు తేల్చి చెబుతున్నారు డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన అవినీతి అక్రమాల పూర్తి వివరాలతో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందించారు అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు

# మరికల్ మండల రైతులకు విజ్ఞప్తి

### మరికల్ మండల వ్యవసాయ శాఖ అధికారి రహిమాన్....



**నేటి సాక్షి,నారాయణపేట నవంబర్ 17 :** రాష్ట్ర వ్యాప్తంగా కాటన్ జిన్నింగ్ మిల్లులు వారు తేది :17. నుండి చేస్తున్న నిరవధిక బంధు కారణంగా వారు రేపు అనగా 18 మంగళవారం నాడు కూడా యధావిధిగా బంధు ప్రకటిస్తూ తెలుపుతున్నారు. కావున చర్చలు ముగిసేవరకు రైతులు ఎవ్వరు కూడా CCI జిన్నింగ్ మిల్స్ కు పత్తి తీసుకురాకూడదని తెలుపనైనది. ఈ విషయాన్ని గమనించి అందరూ రైతుసోదరులు సహకరించగలని ఆయన తెలిపారు.

# మహిళాకు గాయాలు

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 17 :** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం .చౌడేపల్లి మండలం చారాల పంచాయతీ. కురప్పల్లి కురుపల్లి గ్రామంలో కాపురం ఉంటున్న లలిత 35 సంవత్సరాలు ఇంట్లో వంట చేస్తుండగా మొరుగుతున్న గంజి మీద పడటంతో గాయపడ్డారు .వెంటనే స్థానికులు ఆమెను హుటాహుటిన పుంగనూరు ఏరియా ఆసుపత్రి తరలించి చికిత్సలు నిర్వహిస్తున్నారు. ఘటన సోమవారం మధ్యాహ్నం నాలుగు గంటల ప్రాంతంలో వెలుగులో వచ్చింది.

# హజ్ యాత్రికుల మృతిపై సంతాపం

### మాజీ కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్



**నేటి సాక్షి, ఎండపల్లి:** సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో పలువురు తెలంగాణ వాసులు మరణించడం పట్ల ముస్లిం మైనారిటీ యువ నాయకుడు, వెల్గటూర్ ఉమ్మడి మండల మాజీ కో–ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హజ్ యాత్రలో భాగంగా మక్కా నుండి మదీనా వెళుతున్న బస్సు ముపరహత్ వద్ద అగ్ని ప్రమాదానికి గురై అందులో ప్రయాణిస్తున్న 42 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సంఘటనపై విచారణ జరిపి, సంబంధిత సహాయ చర్యలు చేపట్టాలని అన్నారు. మృతుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, గాయపడినవారికి మెరుగైన చికిత్స అందజేయాలని కోరారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఉమ్మడి కరీంనగర్ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కన్నుమూత

### యకిన్‌పూర్ స్వగృహంలో హఠాన్మరణంలిలి



**నేటి సాక్షి - కోరుట్ల (రాధారపు నర్సయ్య) :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిసిఎంఎస్ (డిస్ట్రిక్ట్ కో–ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ) మాజీ చైర్మన్, రైతు నేత మేడిపల్లి రాఘవరెడ్డి (యెకిన్‌పూర్) సోమవారం సాయంత్రం తన స్వగృహంలో గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు .కొద్ది గంటల క్రితం ఇంట్లోనే ఉండగా ఒక్కసా రిగా కూలబడటంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించేలోపే తుదిశ్వాస విడిచినట్లు సమాచారం .కోరుట్ల మున్సిపల్ లోని 6 వ వార్డు యెకిన్‌పూర్‌కు చెందిన రాఘవరెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్‌గా పనిచేశారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు సకాలంలో అందేలా చేయడం, మార్కెటింగ్ సొసైటీల ద్వారా రైతు ఉత్పత్తులకు మంచి ధర పలికేలా కృషి చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేసిన రాఘవరెడ్డి, రైతు సంఘాలకు బలమైన నేతగా గుర్తింపు పొందారు. ఆయన మరణ వార్త జగిత్యాల జిల్లా రైతు సంఘాల నేతలను, రాజకీయ వర్గాలను కలచివేసింది. అన్నదాతల సేవలో జీవితాంతం గడిపిన రాఘవరెడ్డి ఆత్మకు శాంతి కలగాలని రైతాంగం కోరుకుంటోంది. ఆయన లేని లోటు రైతు సమాజానికి ఎప్పటికీ పూడ్చలేనిదని సహచర రైతు మిత్రులు విచారం వ్యక్తంచేశారు.

# పెండింగ్ బకాయిల విడుదలకు మంత్రి హామీ



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** కెఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఉద్యోగులకు రావాల్సిన వేతన బకాయలు సీఎంతో మాట్లాడి ఇప్పిస్తానని, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని కేఎన్ఎం డిగ్రీ కళాశాల అదనపు తరగతుల భవనం ప్రారంభోత్సవానికి వచ్చారు. ఈ సందర్భంగా జీతాల సమస్యను మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళగా, సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి, జీతాలు అందిస్తామని మంత్రి హామీ ఇవ్వడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# సీసీఐ నిబంధనలతో నిలిచిన కొనుగోళ్లు

- పత్తి కొనుగోళ్లపై గందరగోళం
- కొత్తపేటలో కాటన్ మిల్ బంద్
- ఆందోళనలో పత్తి రైతులు



**నేటి సాక్షి, ఎండపల్లి(రియాజ్):** కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అమల్లోకి తెచ్చిన నూతన నిబంధనల వల్ల పత్తి రైతులతో పాటు మిల్లర్ల లో గందరగోళం నెలకొంది. దీనిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాటన్ జిన్నింగ్ మిల్లులు సోమవారం నుండి బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో యాజమాన్యాలు బంద్ పాటించడంతో సీసీఐ అధికారులు మిల్లుల్లో పత్తి కొనుగోళ్లను పూర్తిగా నిలిపివేశారు. మండలంలోని కొత్తపేట శాతవాహన కాటన్ జిన్నింగ్ ప్రెస్సింగ్ మిల్లులో ముందస్తు కొనుగోళ్ళు నిలిపివేత సమాచారంతో రైతులు పత్తిని తీసుకురాక పోవడంతో మిల్ బోసిపోయింది. ఈ సందర్భంగా మిల్ నిర్వాహకుడు కొమ్ము రాంబాబు మాట్లాడుతూ... సీసీఐ నూతన నిబంధనలు మిల్ ల నిర్వహణకు శాపంగా మారిందని, కపాస్ కిసాన్ యాప్ లో నమోదు చేసుకొని స్లాట్ బుకింగ్ తో అమ్మకం జరపడం ద్వారా రైతులు ఇబ్బంది పడుతున్నారని, మరి ముఖ్యంగా జిన్నింగ్ మిల్లులను ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 కేటగిరీలు గా విభజించి దశల వారీగా కొనుగోళ్లను జరిపేలా సీసీఐ కేటాయించడం మిల్లర్లకు ప్రధాన సమస్యగా మారిందన్నారు. అకాల వర్షాలతో రైతులు ఇప్పటికే పంట నష్టపోయి వాపోతున్నారని తేమ శాతం అంటూ సీసీఐ ప్రవేశపెట్టిన నూతన నిబంధనలతో మూలిగే నక్క మీద తాటి పండు పడినట్లు అయ్యిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. దీంతో దిక్కు తోచని స్థితిలో రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారని పేర్కొన్నారు. ఏది ఏమైనా పరిస్థితి విషమించక ముందే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు స్పందించి సీసీఐ నూతన నిబంధనలు సవరించి కొనుగోళ్లను వెంటనే పునః ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పత్తి కొనుగోలు చేయాలంటూ రైతుల రాస్తారోకో

- కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతకు అడుగడుగున అవస్థలే....
- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి -



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 17 :** పత్తి కొనుగోలు చేయాలని రైతులకు మద్దతుగా జాతీయ రహదారిపై రాస్తారోకో లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి పండించిన పత్తి పంటను ప్రభుత్వం కొనలేక రైతన్నలు ఇబ్బందులు పాలు చేయడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతన్నలకు అన్ని కష్టాలే మిగిలాయని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మక్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండలం వడ్వాట్ రోడ్ లో ఉన్నటువంటి పత్తి మిల్లులో రైతుల వద్ద పత్తి కొనుగోలు నిలిపివేయడంతో, ఆగ్రహించిన రైతన్నలు పత్తిని వెంటనే కొనుగోలు చేయాలని జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమానికి దిగారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హుటాహుటిన అక్కడికి చేరుకొని రైతుల పక్షాన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల పండించిన పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొరవీలు పెడుతూ ఉందని, రైతన్నలు పొలంలో పండించిన పంటను మాత్రమే కొనుగోలు కేంద్రాలకు ఇస్తున్నారు తప్ప, ఇతర పంటను తీసుకురావడం లేదని అన్నారు.

# టీడీపీ నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం



- టీడీపీ నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి.చల్లా బాబు

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 17 :** పుంగనూరు నియోజకవర్గ కార్యకర్తల సమీక్ష సమావేశం కమిటీ అవగాహన కార్యక్రమమును నిర్వహించిన పుంగనూరు టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా బాబు రెడ్డి. నియోజకవర్గానికి సంబంధించి నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి కమిటీలు వేయుటకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన నియోజకవర్గ అబ్జర్వర్లు మరియు మండల అబ్జర్వర్లు కలిసి రొంపిచర్ల మండలం వి ఎం ఆర్ ఫంక్షన్ హాల్ నందు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా అబ్జర్వర్ రవి నాయుడు,కర్నాటి అమర్నాథ్ రెడ్డి, అశోక్ మరియు మండల అబ్జర్వర్లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని కమిటీలు వేయుటలో అలసత్వం వహించకుండా అందరూ సమిష్టిగా పనిచేసి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ఈ సమావేశంలో సూచించారు.ఈ సందర్భంగా చల్లా బాబు మాట్లాడుతూ ప్రతి గ్రామ మరియు మండల కమిటీలను ఎన్నుకోవటంలో కార్యకర్తల సూచనల మేరకు మరియు పార్టీని బలోపేతం చేసే నాయకులకు నిరంతరం పార్టీ కోసం పార్టీ అభివృద్ధి కోసం పని చేసే వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలియజేశారు.అనంతరం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క మండలంలో ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు ప్రతి ఒక్క చోట గెలిచే విధంగా నాయకులు సమన్వయంతో పనిచేసి విజయం సాధించాలని నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు పిఆర్బిఎం విద్యార్థి ఎంపిక

- జిల్లా ఛాంపియన్‌గా నిలిచి అసాధారణ ప్రతిభ కనబర్చిన ధనుష్




**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ పిఆర్బీఎం జూనియర్ కాలేజ్ విద్యార్థి జి. ధనుష్ జగిత్యాల జిల్లాకే గర్వకారణం అయ్యాడు. కోరుట్ల పట్టణంలో ఘనంగా జరిగిన జిల్లా స్థాయి ఖో-ఖో పోటీల్లో అసాధారణ చురుకుదనం, అద్భుతమైన శైలి, క్రీడా స్ఫూర్తితో అందరి మనసు దోచుకున్న ధనుష్ మొదటి బహుమతిని సొంతం చేసుకున్నాడు. ఈ విజయంతో జిల్లా చాంపియన్‌షిప్ ట్రోఫీని తన ఖాతాలో వేసుకున్న ధనుష్, రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీల్లో జగిత్యాల జిల్లాకు ప్రాతినిధ్యం వహించే అర్హతను సాధించాడు.

## వెల్ డన్ ధనుష్

కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ధనుష్ సాధించిన ఈ ఘనత మా విద్యార్థుల్లో దాగివున్న అపార క్రీడా ప్రతిభకు ప్రతిరూపమని కొనియాడారు. చదువుతో సమానంగా క్రీడల్లోనూ రాణించాలని మేం ఎప్పటినుంచో ప్రోత్సాహిస్తున్నామన్నారు. విద్యార్థులకు సమగ్ర అభివృద్ధి కల్పించడమే పిఆర్బీఎం జూనియర్ కాలేజ్ లక్ష్యమని పేర్కొన్నారు. ధనుష్ లాంటి విజయాలు సంస్థ ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్తాయని గర్వంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ధనుష్‌కు ప్రత్యేక సన్మానం నిర్వహించారు. అతని తల్లిదండ్రులను ఆహ్వానించి అభినందించారు. కళాశాల సిబ్బంది, సహ విద్యార్థులు ధనుష్‌ను ఘనంగా అభినందిస్తూ, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయఢంకా మోగించాలని, త్వరలోనే జాతీయ స్థాయి వరకు ఎదగాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ధనుష్ విజయంతో పిఆర్బీఎం జూనియర్ కాలేజ్ మరోసారి తన ముద్ర వేసింది. చదువు-క్రీడలు రెండింటిలోనూ అగ్రస్థానంలో నిలుస్తూ జిల్లా యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.

# సూరారం లో ఘనంగా "అయ్యప్ప మహా పడిపూజ"

**ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 17 :**129 – సూరారం డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో చిన్నా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆ హరిహరసుతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హరిహర సుతుడు అయ్యప్ప దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అమృత రెడ్డి, రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగతగిరిగుట్ట ఆలయ భూములను కాపాడండి


**ప్రజావాణిలో సీపీఐ నాయకుల వినతి.**




**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 17 :** సర్వే నెంబర్ 348/1 లో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయనికి చెందిన భూముల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని , కొంత మంది వ్యక్తులు ప్రభుత్వ భూములు తమకు కేటాయించారని చెప్పి ప్రజలను మోసం చేసుకుంటూ అమ్ముకుంటున్నారని కావున ఆలయ భూములను కాపాడి ప్రజల సౌకర్యార్థం ఉపయోగించాలని నేడు మండల రెవెన్యూ అధికారి అశోక్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అదే విధంగా గతంలో హైడ్రా కూల్చిన పలు ప్రభుత్వ భూముల్లో మళ్ళీ నిర్మాణాలు మొదలైనాయని కావున అట్టి వారి పై కూడా చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి స్వామి, సీనియర్ నాయకులు ఏసురత్నం,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, సీపీఐ మండల నాయకులు సధనంద్, సాయిలు,కుమార్, రవి,మధు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇండ్లు

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నేటి సాక్షి, నల్లబెల్లి నవంబర్ 17 :**నల్లబెల్లి మండలం రామతీర్థం గ్రామంలో సట్ల ఐలమ్మ అనే లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పూర్తి చేయగా,నల్లబెల్లి మండల కేంద్రంలో మొట్టమొదటి ఇల్లు గృహప్రవేశానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి,లబ్దిదారుని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు... లబ్ధిదారులు మాట్లాడుతూ అడగకముందే మాకు గూడు అందించినందుకు సంతోషంగా ఎమ్మెల్యే మీరు మా పేద ప్రజలకు మీరు దొరకడం మా అదృష్టం అని ఆనందాన్ని వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. నియోజకవర్గంలో 3750 ఇండ్లు మంజూరు అయ్యాయని వివిధ దశలలో ఉన్నాయని అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
18 నవంబర్ 2025


# పోలీసుల స్వచ్ఛంద చొరవకు ప్రజల హర్షం

- రోడ్డు ప్రమాదాలకు చెక్.!
- రంగాపూర్-భీమరం రహదారిపై పొదలు తొలగింపు
- ప్రమాదకర కర్వ్‌ను సురక్షితంగా మార్చిన మేడిపల్లి ఎస్ఐ
- డ్రైవర్లకు విజిబిలిటీకి దోహదం



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి మైదానంలోకి దిగారు. రంగాపూర్–భీమారం రహదారిపై వరద కాలువ దగ్గర ఉన్న ప్రమాదకర మూలమలుపు వద్ద దట్టంగా పెరిగిన పొదలు, చెట్ల కొమ్మలు డ్రైవర్ల దృష్టిని పూర్తిగా అడ్డుకుంటున్నాయని గుర్తించారు. ఆయన స్వయంగా స్థలానికి చేరుకుని పొదల తొలగింపు పనులను పర్యవేక్షించారు. రాత్రి వేళల్లోనూ, మంచు పడే సమయంలోనూ ఎన్నో చిన్న పెద్ద ప్రమాదాలకు కారణమైన ఈ స్పాట్ ఇప్పుడు పగటి వెలుగులో కనిపించేలా మారింది. వాహనదారులకు విజిబిలిటీ గణనీయంగా పెరిగి సురక్షిత ప్రయాణానికి మార్గం సుగమమైంది.

**ప్రజల మనసు గెలిచిన పోలీసులు**

పోలీసులు కేవలం కేసులు, లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు... ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కూడా ముందుండి పనిచేస్తారని మరోసారి నిరూపించారు జగిత్యాల పోలీసులు. శ్రీధర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ చొరవకు స్థానికులు మనసారా అభినందనలు కురిపిస్తున్నారు. రిఫ్లెక్టర్లు, సైన్ బోర్డులు, రోడ్ మార్కింగ్స్ వంటి శాశ్వత చర్యలతో పాటు ఆర్ అండ్ బీ, పంచాయతీ శాఖలతో సమన్వయం కొనసాగుతున్న నేపథ్యంలో... రోడ్డు భద్రత కోసం పోలీసులు చూపిన ఈ సేవా దృక్పథం జిల్లా వ్యాప్తంగా మరిన్ని ప్రమాదకర స్పాట్లను సురక్షితం చేసే స్ఫూర్తిని నింపుతోంది.

# రోడ్డు మధ్యలో గుంత.. ఆదమరిస్తే అంతే సంగతి!



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** ప్రమాదాలు జరిగితే హడావుడిగా స్పందిస్తూ నిబంధనలు గుర్తుచేసుకునే అధికారులు వాటి నివారణకు ముందు మాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తారు. ప్రమాదం అని అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోకుండా తమ బాధ్యతలను విస్మరిస్తారు. గన్నేరువరం మండల కేంద్రంలో గౌడ పనగట్టి చౌరస్తా మధ్య లో ఆర్ అండ్ బి రహదారి పై పెద్ద గొయ్యి ఏర్పడింది. ఇటీవలే కురిసిన వర్షాలకు రోడ్డు కింద మురికి కాలువ ఉండి కంకర కృంగిపోయి సొరంగం ఏర్పడి రోడ్డు డేంజర్ గా మారింది. ఇక్కడ వాహనదారులు ఏ మాత్రం ఆదమరచిన ప్రమాదం బారిన పడినట్టే..సంబంధించిన అధికారులు స్పందించకుండా వ్యవహరిస్తున్నారు. రోడ్డు మరమ్మతులు చేయడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. రాత్రిలో ప్రయాణించే వాహనదారులకు మరియు రైతులకు కనపడకుండా ఉండటంతో ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయి. ఈ మార్గం గుండా పారువెళ్ల, ఖాసీంపేట, వివిధ గ్రామాలకు నిత్యం ప్రజలు తిరుగుతూ ఉంటారు. రోడ్డుపై ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం తో గుంత దగ్గరకు వచ్చేవరకు వాహనదారులకు గమనించకపోవడం తో ఒక్కసారిగా వాహన వేగం సైతం కంట్రోల్ కాకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారుల వెంటనే స్పందించి రోడ్డుపై పడిన గుంతను పూడ్చాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

# స్థానిక ఎన్నికల్లో యాదవుల సత్తా చాటాలి

- అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్
- యాదవ మహాసభ పెగడపల్లి మండల కార్యవర్గ నియామకం



**నేటిసాక్షి(కె గంగాధర్)పెగడపల్లి :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులు సంఘటితంగా తమ సత్తా చాటాలని అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండల కార్యవర్గ నియామక సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ లతోపాటు, జనరల్ స్థానాల్లో కూడా యాదవులు పోటీ చేసి గ్రామాల్లోని మిగతా బడుగు బలహీన వర్గాల వారిని కలుపుకొని, యాదవులంతా సమిష్టిగా కృషిచేసి అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలని సూచించారు. అనంతరం పెగడపల్లి మండల శాఖ కార్యవర్గాన్ని సంఘ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా నియమిస్తూ తీర్మానించారు. మండల శాఖ అధ్యక్షుడిగా గంగుల కొమురెల్లి యాదవ్, గౌరవ అధ్యక్షులు గా పలుమారు విజయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బల్కం కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులుగా నెత్తట్ల రాజేశం యాదవ్, మారం కొమురయ్య యాదవ్, సాయన వేణి కనకయ్య యాదవ్, తొట్ల వీరేశం యాదవ్ లు, కార్యదర్శులు గా దండవేణి మల్లేష్ యాదవ్ , వీరవేణి గంగాధర్ యాదవ్ లు, అధికార ప్రతినిధిగా పాశం తిరుపతి యాదవ్ లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లు బినవేని ముఖేష్ యాదవ్, ఎలుక భగవాన్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్,జిల్లా యూత్ అధ్యక్షులు రేబ్బటి శేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కుంభ మహేష్ యాదవ్ లతోపాటు మండలంలోని ఆయా గ్రామాల యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న కృపకు పాత్రులైన కొప్పుల ఈశ్వర్- విద్యాసాగర్ రావు దంపతులు



- కాణిపాకం వినాయకుడు - తిరుమల వెంకటేశ్వరుడిని కుటుంబ సమేతం దర్శనం

**నేటి సాక్షి - కోరుట్ల (రాధారపు నర్సయ్య) :** కాణిపాకం నుంచి తిరుమల వరకు దివ్య యాత్ర తెలంగాణ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు దంపతులు సోమవారం ఉదయం ముందుగా చిత్తూరు జిల్లా కాణిపాకంలోని వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించుకుని అనంతరం తిరుమలకు చేరుకుని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య దర్శనం పొందారు. కుటుంబ సమేతంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా శ్రీవారి సన్నిధికి చేరిన దంపతులు సుప్రభాతం, తోమాల సేవల్లో పాల్గొని అర్చనలు, ఆశీర్వచనం స్వీకరించారు.

**తీర్థ ప్రసాదాలతో సత్కారం... భక్తి ఆనందం**

తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కొప్పుల ఈశ్వర్, విద్యాసాగర్ రావు కుటుంబాన్ని సాదరంగా ఆహ్వానించి దివ్య తీర్థ ప్రసాదాలు, స్వామివారి ఫోటోలు అందజేసి సత్కారం చేశారు. వెంకన్న దర్శనం ఎప్పుడూ మనసుకు శాంతినిస్తుంది, ప్రతి సంవత్సరం కుటుంబంతో వచ్చి మొక్కుకుంటాం... ఈసారి కాణిపాకం వినాయకుడి ఆశీస్సులు కూడా పొందడం మరింత ఆనందం కలిగించిందని ఈశ్వర్ తన ఆనందాన్ని పంచుకున్నారు.

# అత్తారింట్లో అల్లుడి దారుణ హత్య.!

**చున్నీతో మెడ బిగించి చంపేసిన భార్య-అత్త**

**కొత్త దామరాజ్‌పల్లిలో డబ్బుల కోసం భర్తను ఊపిరి తీసిన భార్య**



**నేటి సాక్షి - మల్లాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** డబ్బుల కోసం తరచూ వేధిస్తున్న భర్తను చంపేసిన దారుణ ఘటన మల్లాపూర్ మండలం కొత్త దామరాజ్‌పల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. మెట్‌పల్లి మండలం అమ్మక్కపేటకు చెందిన మండపల్లి భూమేష్ (32)కు ఏడేళ్ల క్రితం ఇదే గ్రామానికి చెందిన విజయతో వివాహం జరిగింది. తరచూ గొడవలు, భూమేష్ మద్యం సేవించి భార్యను, అత్తను కొట్టడం, డబ్బులు అడగడంతో విజయ తల్లి ఇంట్లోనే ఉంటోంది. ఆదివారం మళ్లీ భూమేష్ భార్య దగ్గరికి వచ్చి గొడవ పెట్టాడు. అత్త లక్ష్మి, భార్య విజయ కలిసి భూమేష్ మెడకు చున్నీ బిగించి ఊపిరి పీల్చుకోకుండా చేసి హత్య చేశారని పోలీసులు తేల్చారు.

**'అనుమానమే' నిజమైంది.!**

సోమవారం ఉదయం భూమేష్ మృతదేహం ఇంట్లో కనిపించడంతో గ్రామంలో కలకలం రేగింది. మొదట అనుమానాస్పద మరణంగా కనిపించిన ఈ కేసు.. పోలీసుల దర్యాప్తులో నిజం బయటపడింది. మల్లాపూర్ సీఐ అనిల్ కుమార్, ఎస్సై కొసన్ రాజు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. మృతదేహాన్ని మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్ట్‌మార్టం నిర్వహించారు. అత్త లక్ష్మి, భార్య విజయలను అదుపులోకి తీసుకుని తీవ్ర విచారణ జరిపిన అనంతరం వారే హత్యను అంగీకరించారు. ఇద్దరినీ అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరచనున్నారు.

**భూమేష్ వేధింపులే అతన్ని బలిగొన్నాయి: సిఐ అనిల్ కుమార్**



భూమేష్ తరచూ మద్యం మత్తులో భార్యను, అత్తను కొట్టడం, డబ్బుల కోసం వేధించడం, ఆస్తి పంపకాలపై గొడవలు ఈ దారుణానికి కారణమైనట్లు మెట్ పల్లి సిఐ అనిల్ కుమార్ తెలిపారు. ఇంతకు ముందు చాలాసార్లు గొడవలు జరిగాయని..కానీ ఇలా చంపేస్తారని ఎవరూ ఊహించలేదని..డబ్బులు... మద్యం... గొడవలు... చివరికి ఒక భూమేష్ ప్రాణం మీదికి వచ్చాయన్నారు. అత్త–మరదలు చేతిలో అల్లుడు దారుణ హత్యకు గురైన ఈ ఘటన... కుటుంబ సంబంధాలపై మళ్లీ ప్రశ్నలు లేవనెత్తుతోంది!

# వెల్గటూర్ ఎస్సైగా ఉదయ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



**నేటి సాక్షి, ఎండపల్లి(రియాజ్):** జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో ఇటీవల జరిపిన బదిలీలో భాగంగా వెల్గటూర్ మండల రక్షక భట అధికారిగా పి.ఉదయ్ కుమార్ సోమవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ధర్మపురి ఎస్సై గా విధులు నిర్వహించిన ఆయన బదిలీ నేపథ్యంలో వెల్గటూరు కు రాగా పోలీస్ సిబ్బంది స్వాగతం పలుకగా పలువురు అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కుమార్ మాట్లాడుతూ... మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం, గంజాయి సేవించడం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కోటిలింగాల ఆలయంలో శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. కాగా ఇక్కడ ఎస్సై గా విధులు నిర్వహించిన ఆర్.ఉమా సాగర్ జగిత్యాల జిల్లా కేంద్రం నకు బదిలీ అయ్యారు.

# జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీఐ రామ్ నరసింహా రెడ్డి




**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండలం మల్లన్న పేట గ్రామంలో ఈ నెల 26 నుండి వచ్చే నెల 18 వరకు ప్రతి ఆది, బుధవారల్లో ఏడు వారాల పాటు జరగనున్న శ్రీ మల్లికార్జున స్వామి (దొంగ మల్లన్న) జాతరకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం రోజు ధర్మపురి సిఐ రామ్ నరసింహా రెడ్డి పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని, దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు పార్కింగ్ సదు–పాయం కల్పించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి, గొల్లపల్లి ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, ఆలయ కమిటీ చైర్మన్ శాంతయ్య, ఇఓ విక్రమ్, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఒక్క అవకాశం ఇస్తే రాజధాని లేని రాష్ట్రంగా మిగిల్చారు

**లబ్ధిదారులకు ఇవ్వాల్సిన టిడ్కో ఇళ్లనూ నాశనం చేశారు**

**25 ఏళ్లు వెనక్కెళ్లిన ఆంధ్రాను పునర్నిమిస్తున్నాం**

**మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నారాయణ**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (అద్దంకి) :** అద్దంకిఅభివృద్ధి చేస్తారని నమ్మిన ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి అధికారం కట్టబెడితే, జగన్మోహన్ రెడ్డి వ్యవస్థల్ని నిర్వీర్యం చేసి రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను మిగిల్చారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ మంత్రి నారాయణతో కలిసి అద్దంకిలో సోమవారం నాడు మంత్రి గొట్టిపాటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ద్వారకా నగర్ లో రూ.4.60 కోట్లతో నిర్మించిన సబ్ స్టేషన్ ను మంత్రులు ప్రారంభించారు. అనంతరం అద్దంకి టౌన్ మొండితోక పాలెంలో రూ.7.25 కోట్లతో పూర్తి చేసిన సీసీ రోడ్లను, డ్రైనేజీ కాలువలను మంత్రులు ప్రారంభించారు. అదే విధంగా అద్దంకి టౌన్ లోని పసుమర్తి పాలెంలో రూ.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలును ప్రజలకు అంకితం చేశారు. అద్దంకి జూనియర్ కళాశాలలో రూ.25 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన డైనింగ్ హాల్ భవనాన్ని ప్రారంభించారు. ఆ తరువాత అదే కళాశాలకు చెందిన సుమారు 230 మంది విద్యార్థినీ, విద్యార్థులకు నెడ్ క్యాప్, అసిస్ట్ సేవా సంస్థ సహకారంతో ఉచితంగా సైకిళ్లను మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవి కుమార్ లు విద్యార్థులకు అందించారు.అభివృద్ధి కార్యక్రమాల అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ, జగన్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడని ఆరోపించారు. పేదలకు అందించాల్సిన టిడ్కో ఇళ్లపైనా పగబట్టాడని వాపోయారు. 90 శాతం పూర్తయి లబ్ధిదారులకు ఇవ్వాల్సిన వేలాది టిడ్కో ఇళ్లను కూడా వారికి అందించకుండా నాశనం చేశాడని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. వీటిని మళ్లా పునరుద్ధరించడానికి రూ.50 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. మున్సిపల్ మంత్రి నారాయణ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లామని సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. త్వరలోనే టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వ దెబ్బతో 25 ఏళ్లు వెనక్కి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మళ్లా పునర్నిమిస్తున్నామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఇప్పుడు ప్రజల మంచిని కోరే కూటమి ప్రభుత్వం వచ్చిందని చెప్పారు.

## అద్దంకి అభివృద్ధికి మంత్రి నారాయణ బాసట...

అద్దంకి అభివృద్ధికి మున్సిపల్ మంత్రి నారాయణ అన్ని విధాలా సహకరిస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ధన్యవాదాలు తెలిపారు. సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, నిర్మాణానికి కోట్లాది రూపాయిల నిధులు మంజూరు చేశారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలకు సీసీ రోడ్లు నిర్మించడంలో పూర్తి సహకారం అందించినట్లు స్పష్టం చేశారు. అవసరమైతే ఇంకా ఇస్తామని హామీ ఇచ్చారని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. స్వయంగా స్కూల్స్ ఉన్న మంత్రి నారాయణ, ప్రభుత్వ పాఠశాలలను దత్తతకు తీసుకుని వాటిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడం గొప్ప విషయం అన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణంతో అద్దంకిలో విద్యుత్ కష్టాలు, లో ఓల్టేజ్ సమస్యలు ఉండవన్నారు. అద్దంకి పరిధిలోనే సుమారు 1800 కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన 60 విద్యార్థులకు పది రోజుల్లో ఉచితంగా సైకిళ్లను అందజేస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. అద్దంకి పట్టణానికి ట్రాఫిక్ సమస్యలు లేకుండా నూతన బైపాస్ నిర్మాణానికి రూ.18 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అదే విధంగా చెరువుకట్ట అభివృద్ధి చేస్తామని చెప్పారు. చెరువుకట్ట నిర్వాసితులకు ఒక్కొక్కరికీ రెండు సెంట్ల స్థలానికి సంబంధించిన పట్టాలు అందించడమే కాకుండా ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షల నిధులు ఇస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. లబ్ధిదారులకు కేటాయించిన స్థలంలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## అద్దంకి తాగునీటి పరిష్కారానికి రూ.110 కోట్లు - మంత్రి నారాయణ

అద్దంకి పట్టణంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి అమృత్ పథకం కింద రూ.110 కోట్లు నిధులు మంజూరు చేస్తామని మున్సిపల్ మంత్రి నారాయణ ప్రకటించారు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చి సురక్షిత తాగునీరు అందిస్తామని ఆయన తెలిపారు. అదే విధంగా అద్దంకి చెరువు అభివృద్ధికి కూడా రూ.6 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. బైపాస్ సమస్యను కూడా పరిష్కరిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది జూన్ నాటికి టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 85 లక్షల టన్నుల చెత్త కుప్పల్ని తొలగించామని, త్వరలోనే అన్నింటినీ తొలగిస్తామని ప్రకటించారు. పేద ప్రజల కలల సాకారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

# నిరుపేదల జీవితాల్లో కే.సీ.ఆర్ ముద్ర

- 7.98 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ లబ్దిదారులకు అందజేత



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ సోమవారం తన క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణం, మండలానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.7,98,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే.సీ.ఆర్ దూరదృష్టితో తెలంగాణలో జరిగిన విప్లవాత్మక మార్పులు ఇప్పటికీ ప్రతి ఇంటా కనిపిస్తున్నాయని గుర్తుచేశారు. కే.సీ.ఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, పౌష్టికాహార కిట్లు, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ – ఇవన్నీ పేద–మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలను ఎగసిపడేలా చేసిన బీఆర్ఎస్ సంక్షేమ విప్లవమేనని ఎమ్మెల్యే గుర్తుచేశారు.

## దేశానికే ఆదర్శం... ఇప్పుడు నిలిపివేయడం దురదృష్టం

మాత–శిశు మరణాలను తగ్గించిన పౌష్టికాహార కిట్ పథకాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, దాన్ని ఇప్పుడు నిలిపివేయడం దురదృష్టకరమని డా. సంజయ్ విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర జీడీపీని దేశంలో అగ్రస్థానానికి తెచ్చిన కే.సీ.ఆర్ నాయకత్వం, రెసిడెన్షియల్ స్కూళ్లు, 200 మైనారిటీ గురుకులాల స్థాపన, ప్రతి ఇంటికి మంచినీరు అందించిన మిషన్ భగీరథ..ఇవన్నీ బీఆర్ఎస్ హయాంలోనే సాకారమైన మైలురాళ్లని గుర్తుచేస్తూ... ఆ స్వర్ణయుగాన్ని తిరిగి తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలదేనని స్పష్టం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించండి

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఘన విజయం సాధించేలా గెలిపించి, కే.సీ.ఆర్ సంక్షేమ పాలనను మళ్లీ తీసుకురావాలని ఎమ్మెల్యే డా. సంజయ్ ప్రజలకు గట్టి పిలుపునిచ్చారు.కే.సీ.ఆర్ సంకల్పం, పరిపాలనా నైపుణ్యం, సంక్షేమంపై చూపిన కట్టుబాటు మళ్లీ తెలంగాణలో కనిపించాలని.. అదే ప్రజలందరి కోరికని ఆయన ఉద్వేగంగా ప్రసంగించారు.కే.సీ.ఆర్ స్వప్నం..మళ్లీ సాకారం కావాలని.స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా రెప్పరెప్పలాడాలని కోరుట్ల ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

# పత్తికి మద్దతు ఇచ్చి రైతులను ఆదుకోండి...



**జూలకంటి రంగారెడ్డి**

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పత్తి పంటకు మద్దతు ధరను రైతులను కల్పించి, వెంటనే కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలని రైతు సంఘం కేంద్ర కమిటీ సభ్యులు, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామంలో సోమవారం రైతులతో కలిసి పత్తి పంటలను జూలకంటి రంగారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పత్తి రైతులతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో వరి పంట తర్వాత పత్తిని ఎక్కువ సాగు చేస్తున్నారని, పెట్టుబడి కూడా ఎకరానికి రూ.40 నుంచి రూ.50ల వరకు ఖర్చు చేస్తూ పంటకు సాగు చేయడం జరుగుతుందని, కానీ విత్తన వేసినప్పటినుంచి రైతులకు సమస్యలు ప్రారంభమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాలు దొరకగా యూరియా అందుబాటులో ఉండక నకిలీ పురుగు మందులతోటి ప్రకృతి వైపరీత్యాలతోటి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ, పంటలను పండించిన తర్వాత పంటను అమ్ముకోవడానికి మార్కెట్ కెళ్తే కాపాస్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనే నిబంధనతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఈ ప్రభుత్వానికి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రైతుకు గిట్టుబాటు ధర చెల్లించాలని, సీసీఐ కొనుగోలు కేంద్రాలు పెంచాలని ఎంతో కష్టపడి పంట అమ్మిన తర్వాత సిసిఐ వాళ్ళు పంటకు ధర చేసే డబ్బులు ఇస్తే బ్యాంకు వాళ్లు అప్పుందని ఆ డబ్బులు కట్ చేసుకుంటున్నారని, పై సమస్యలు పరిష్కరించకపోతే రైతులతో ఆందోళన లు చెపుడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేషన్న, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, సిపిఎం మండల కార్యదర్శి మాలోత్ వినోద్ నాయక్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి లావుడియా ఎర్రా నాయక్, దయానంద్ సుభాని, విజయ్, వెంకటయ్య, ప్రసాద్ లక్ష్మయ్య, హచ్చు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి లేని సమాజం నిర్మిదాం

- పాలభిందెలు శ్రీనివాస్ సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి.



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 17 :** బాచుపల్లి మండల పరిధిలో విచ్చలవిడిగా గంజాయి సేవించు అనేక ప్రాంతాలలో కత్తులతో దాడులు జరుగుతున్నాయి. ఆ దాడులను అరికట్టాలని అని సీపీఐ ఆధ్వర్యంలో బాచుపల్లో సీఐ సి. సతీష్ కి పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని ఇందిరమ్మ ఇల్లులు, రాజీవ్ గృహ కల్ప, డబుల్ బెదురూమ్ అనేక ప్రాంతాలలో గంజాయి సేవించే వారి సంఖ్య రోజు పెరుగుతుంది అని గుర్తు చేశారు. గంజాయి సేవించడం వల్ల మతిస్థిమితం లేక నేటి యువత అనేక దారుణలకు పాల్పడుతున్నారు అని అన్నారు. ఇందుకు సాక్షంగా గత కొద్దీ రోజుల క్రితం జాగతగిరిగుట్ట లో పట్టపగలే నడిరోడ్డు పై కత్తులతో దాడిచేసుకున్నారు అని, అలాగే నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప లో దాడులు జరిగాయి అని అన్నారు. నేటి యువతను తల్లి,తండ్రులు ప్రతి రోజు గమనిస్తూ ఉండాలి. ఒకవేళ పిల్లలు గంజాయికి బానిస అయ్యారు. అని తెలిస్తే వెంటనే వారు అదుపులో పెట్టి గంజాయి సేవించ కుండా తల్లి తండ్రులు చర్యలు తీసుకోవాలని అని అన్నారు. అలాగే పోలీస్ అధికారులు ఇక్కడ గంజాయి బ్యాచులు వున్నారో అక్కడ గస్తీలను పెంచాలి. తనిఖీ ప్రతి రోజు జరగాలి. మేము కూడా సీపీఐ పార్టీగా స్థానిక అన్ని పార్టీ నాయకులను కలిసి అఖిలపక్షంగా ఏర్పాటు అయి అన్ని పార్టీలను కలుపుకొని గంజాయి లేని సమాజానికి నిర్మించే విదంగా చార్యలు తీసుకుంటాము అన్ని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం సీపీఐ నాయకులు ఆశి. యాదయ్య , పొన్నికంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలి



- గ్రామాల్లో శానిటేషన్ పనులను పకడ్బందీగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నేటిసాక్షి, నల్లగొండ :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దన్నారు. ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలన్నారు. సోమవారం మొత్తం 129 ఫిర్యాదులు రాగా,73 పిర్యాదులు జిల్లా అధికారులకు, 56 రెవిన్యూ శాఖకు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, వర్షం కారణంగా గ్రామాలలో నీరు నిలువ లేకుండా చూడాలని, డెంగ్యూ లాంటి వ్యాధులు రాకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా పూర్తిగా శానిటేషన్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
18 నవంబర్ 2025


# పేదలకు వైద్య విద్యను దూరం చేస్తే సహించం



**చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి**

**నేటి సాక్షి తిరుపతి(బాదూరు బాల) :** పేద విద్యార్థులకు ప్రభుత్వ వైద్య కళాశాలలను దూరం చేసి వైద్యవిద్యను చదవడానికి వీలులేకుండా చేస్తే సహించేది లేదని రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హెచ్చరించారు. పాకాల పంచాయతీ పరిధిలోని పూరిపేట, ఇరంగారి పల్లి, పాలినేనివారిపల్లి గ్రామాల్లో కోటి సంతకాల కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. ఈ సదర్భంగా చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ప్రతి ఇంటికీ వెళ్లి కోటి సంతకాల సేకరణ ఎందకు చేయాల్సి వస్తోందన్న విషయాన్ని అందరికీ అర్థమయ్యేలా వివరించారు. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకువచ్చి పేద విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంకల్పించారన్నారు. అందులో భాగంగా 17 కాలేజీల్లో 5 కాలేజీలను ప్రారంభించగా 12 కాలేజీలు వివిద దశల్లో నిర్మాణ పనులు ఆగిపోయాయన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ కాలేజీల నిర్మాణం పూర్తి చేస్తే పేద విద్యార్థులకు మెడికల్ సీట్లు ఉచితంగా వచ్చేస్తాయన్న అక్కసుతో ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారన్నారు. అది కూడా 66ఏళ్లకు లీజు ఇవ్వడం వల్ల మూడు తరాలు పూర్తిగా మెడికల్ సీట్లును కోల్పోవడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం కుట్రలను భగ్నం చేసి పేదలకు మంచి జరగాలన్న లక్ష్యంతో రాజ్యాంగ పరిరక్షకులైన గవర్నర్‌కు ప్రజా ఉద్యమం ద్వారా ప్రజల అభిప్రాయాలను తెలపాలన్న లక్ష్యంతో కోటి సంతకాల కార్యక్రమంకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలు తమ సంతకంతో మద్దతు తెలిపి పేదలకు మంచి జరిగేలా చేయడానికి ముందుకు రావాలన్నారు. అనంతరం ప్రతి ఇంటికీ వెళ్లి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, నంగా నరేష్ రెడ్డి, పాకాల పంచాయతీ పార్టీ అధ్యక్షులు మునీర్‌బాయ్, గుండ్లూరు సురేష్, హరిప్రసాద్ రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, కమల్‌బాయ్, అశోక్, ఆనందరెడ్డి, సద్దాం, బాబు, బేటా, ఖాదర్ వల్లి, హేమ, రజాక్, అశ్రఫ్ తదితరలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి రెసిడెన్షియల్ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ

- విద్యార్థుల సమస్యలు స్వయంగా తెలుసుకున్న ఎమ్మెల్యే
- కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ స్వయంగా పర్యటన



**నేటి సాక్షి - మెట్‌పల్లి ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల శాసనసభ్యులు డా. కల్వకుంట్ల సంజయ్ సోమవారం ఉదయం మెట్‌పల్లి పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాయ్స్)ను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో నేరుగా మమేకమై మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు ఒక్కొక్కటిగా వివరంగా తెలుసుకున్నారు. హాస్టల్ గదులు, ప్రాంగణం పరిశుభ్రతను స్వయంగా పరిశీలించి, ఇకనైనా కచ్చితమైన శుభ్రతా ప్రమాణాలు అమలు చేయాలని సిబ్బందికి కట్టుదిట్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**వంటశాల నుంచి రికార్డుల వరకు...**
**లోతైన పరిశీలన**

వంటశాలలోకి అడుగుపెట్టి భోజనం నాణ్యత, పరిశుభ్రతను నేరుగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే.పిల్లలు తినే ఆహారంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడరాదని సిబ్బందిని హెచ్చరించారు. ప్రిన్సిపాల్‌తో ప్రత్యేకంగా సమావేశమై టీచర్ల ఖాళీల భర్తీ, బోధనా నాణ్యత, హాజరు రికార్డులను ఒక్కొక్కటిగా పరిశీలించారు. ప్రతి విద్యార్థి హాజరుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఎవరూ డ్రాపౌట్ కాకుండా చూడాలని సూచనలు చేశారు.

**మెరుగైన చదువు... మంచి భవిష్యత్తు**

విద్యార్థులతో మాట్లాడుతూ డా. సంజయ్ హృదయం నిండా ఆప్యాయతతో..మీరు బాగా చదువుకుంటేనే మీ కుటుంబం బాగుపడుతుంది.. రాష్ట్రం బాగుపడు తుందన్నారు. ఇక్కడి సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించండి..రేపటి డాక్టర్లు, ఇంజినీర్లు, ఉన్నతాధికారులు మీరే అవుతారని ఆశీర్వదించారు. ఆయన ఆకస్మిక సందర్శన స్కూల్ సిబ్బందిని అప్రమత్తం చేస్తూనే.. విద్యార్థులకు కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



- మిర్యాలగూడలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రులు
- "ఎమ్మెల్యే బిఎల్ఆర్ తపన మిర్యాలగూడ అభివృద్ధి"
- మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా మరియు పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, మరియు ప్రారంభోత్స వాలను నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయకులతో కలిసి మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.171.5 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.


శెట్టిపాలెం నుండి అవంతిపురం వరకు రూ.74 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నాలుగు లైన్ల రోడ్డు పనులకు శంకుస్థాపన, రూ.15 కోట్ల టి ఎఫ్ యు ఐ డి సి నిధులతో చేపట్టిన రోడ్డు , రూ.16 కోట్ల టి ఎఫ్ యు ఐ డి సి నిధులతో చేపట్టిన సిసి రోడ్డు, మురికి కాలువలను ప్రారంభించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో రూ.41 కోట్ల బీటీ, సీసీ రోడ్డు పనులను, రూ.15 కోట్లవ్యయంతో మిర్యాలగూడ నుండి తడకమళ్ళ వరకు ఉన్న డబుల్ రోడ్డు ను 6 లైన్లుగా మార్చే పనులకు, మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఫ్లైఓవర్ ఏరియా, మున్సిపాలిటీ ఏరియా, మున్సిపాలిటీ ఆఫీసు ఏరియా సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.5 కోట్ల వ్యయంతో కెఎన్ఎం డిగ్రీ కళాశాలలో నిర్మించిన అదనపు భవనాన్ని, అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రూ.2.25 కోట్లతో నిర్మించిన అదనపు భవనాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాలలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మిర్యాలగూడ నియోజకవర్గంలో సాగునీరు అందించే ఆయకట్టులో ఎక్కడా సమస్యలు లేకుండా నీరిస్తామని, అలాగే మొదలుపెట్టిన అన్ని ఎత్తిపోతల పథకాలను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని, మిర్యాలగూడ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. రాష్ట్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి తామందరము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యాన్ని ఇస్తున్నామని, గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని, తాము అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామని, ఇంకా ఎవరైనా మిగిలిపోయి ఉంటే వారికి కూడా రేషన్ కార్డులు ఇస్తామని, ధాన్యం సేకరణలో భాగంగా ప్రతి గింజను కొంటామని, ప్రతి వరి రైతుకు న్యాయం చేస్తామన్నారు ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో 72 గంటల్లో నిధులు జమ చేస్తున్నామని, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, సమాజంలో అన్ని వర్గాల మేలు కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఎస్సీ వర్గీకరణ పూర్తి చేశామని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చేందుకు దృఢ సంకల్పంతో ఉన్నామని, సామాజిక న్యాయం సంకల్పంతో ముందుకెళ్తున్నామని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో మెయిన్ కెనాల్ లైనింగ్ కి రూ.57కోట్ల మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అంతేకాక నియోజకవర్గంలోని దుబ్బ తండ, శాంతినగర్, రావులపెంట చెక్ డాంల నిర్మాణానికి రూ.24 కోట్లను, ఫీడర్ చానళ్ల నిర్మాణానికి సుమారు రూ.20 కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. నిర్మాణంలో ఉన్న 5 లిఫ్ట్ ఇరిగేషన్లను త్వరలోనే పూర్తి చేస్తామని వెల్లడించారు. అనంతరం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో రూ.250 కోట్ల హ్యాం రోడ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మిస్తున్నామని, నాగార్జునసాగర్ నియోజకవర్గానికి రూ.450 కోట్లు, దేవరకొండ నియోజకవర్గానికి రూ.350 కోట్లతో హ్యాం రోడ్లకు టెండర్లు పిలవనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా రూ.65వేల కోట్లలతో తెలంగాణ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఆర్ అండ్ బి రహదారులు చేపడుతున్నామని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. హైదరాబాద్-విజయవాడ రహదారని రూ. 10,500 కోట్లతో చేపట్టనున్నామని, హైదరాబాద్- చిట్యాల రోడ్డు రూ.7600 కోట్లతో చేపట్టనున్నామన్నారు. నల్గొండ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రూ. 250 కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నీటిపారుదల కింద చేపట్టిన పనులన్ని పురగతిలో ఉన్నాయని, నియోజకవర్గ అభివృద్ధికి మంత్రులు పూర్తి సహకారం అందించాలని కోరారు. అనంతరం నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి ,ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు మాట్లాడారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి తదితరులు మంత్రుల వెంట ఉన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెలిప్యాడ్ వద్ద మంత్రులకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాలలో అదనపు ఎస్పి రమేష్ డీఎస్పీ రాజశేఖర్ రాజు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కాగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు శ్రీనివాస్ ఆసుపత్రిలో ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు కోసం రూ. 25 లక్షల రూపాయల చెక్కును మంత్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు

**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపల్లి మండల కేంద్రం లో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు ప్రాథమిక సహకార సంఘం కార్యాలయ సమీపంలో కమిటీ సభ్యులు పూజలు నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు రాజశేఖర్, ఉపాధ్యక్షులు సాయికృష్ణ, సభ్యులు కార్తీక్, సుధాకర్, రాజశేఖర్, కొమురెల్లి, శ్రీనివాస్, గంగసాగర్, మల్లేశం, మహిపాల్, అరవింద్, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు

# ద్వాదశ లింగేశ్వరాలయ నిర్మాణానికి విరాళం

- వివాహ వార్షికోత్సవం సందర్భంగా రూ.21,116 వితరణ



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలో సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో త్వరలో నిర్మించబోయే ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయ నిర్మాణానికి మరో శుభ సంకేతం లభించింది. పట్టణ వాస్తవ్యులు, స్నేహశీలి దంపతులు గుంటుక విజయ్ కుమార్ - దివ్య దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ రోజు రూ.21,116 ల విరాళాన్ని ఘనంగా సమర్పించారు.శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం (కోరుట్ల) ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి, కార్యవర్గ సభ్యులు దంపతులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.గుంటుక విజయ్ కుమార్ - దివ్య దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా..దాతృత్వాన్ని చాటుకున్నారు.

**శివయ్య కృపకు పాత్రులవ్వండి...**
**ఆలయ కమిటీ విజ్ఞప్తి**

ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ..కోరుట్ల పట్టణంలో ద్వాదశ జ్యోతిర్లింగాలతో కూడిన భవ్య శివాలయం నిర్మాణం మా కల... ఆ కలను సాకారం చేయడంలో విజయ్ కుమార్ - దివ్య దంపతులు ముందుండి స్ఫూర్తినిచ్చారు. ఇది కేవలం ఆలయ నిర్మాణం మాత్రమే కాదు... శివభక్తి, సామాజిక స్పృహ యొక్క ప్రతిరూపని కొనియాడారు. ధనరూపేణా, వస్తురూపేణా ఎవరైనా సహకారం అందిస్తే శివయ్య కృపకు పాత్రులవుతారని ఆలయ కమిటీ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది.

**శతమానం భవతి... శివకృప కలగాలి**

వివాహ వార్షికోత్సవాన్ని ఇలా దివ్య కార్యంతో జరుపుకున్న గుంటుక విజయ్ కుమార్ - దివ్య దంపతులకు కోరుట్ల ప్రజలు, శివభక్తులు, ఆలయ కమిటీ సభ్యులు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు. మీ దంపతుల జీవితం శివానుగ్రహంతో శతమానం భవతి... సుఖసంతోషాలతో నిండిపోవాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.ఈ కార్యక్రమంలో నిమిషకవి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పంతులుపల్లిలో ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం



**నేటి సాక్షి, నల్లబెల్లి నవంబర్ 17:** నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామంలో స్థానిక అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా వయోవృద్ధులకు సన్మానం నిర్వహించారు. స్థానిక అంగన్వాడి టీచర్ ఆవునూరి సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమం, గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు కదురు పుల్లమ్మ , వృద్ధులు ఊటుకూరి సరోజన, ఆసం చిలుకమ్మ, అంబాల సరోజన, కూస మల్లికాంబ, యాదగిరి సమ్మక్క, తాళ్లపల్లి రామక్క లకు ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వృద్ధులను చేరదీసి ఆదుకుంటే దైవాన్ని పూజించినట్లే అని, వృద్ధుల సామాజిక ఆర్థిక బాధ్యతను కుటుంబ సభ్యులు తీసుకోవాలని, వారి ఆరోగ్య పరిస్థితిని నిత్యం పర్యవేక్షిస్తూ వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి తన స్వంత ఖర్చులతో వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. వీరితోపాటు ఈకార్యక్రమంలో ఎంవి పల్లి మాజీ సర్పంచ్ ఆసం చంద్రమౌళి, నాగరాజు పల్లి పంచాయతీకార్యదర్శి డాక్టర్ ఆర్. విష్ణు, ఎంపీపీఎస్ పంతులుపల్లి పాఠశాల ఏపీసి చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు కర్ణకంటి రామ్మూర్తి, ఉపాధ్యాయులు కూనమళ్ల రాజన్ బాబు, కూస కొమురెల్లి, అనుముల రామచంద్రు, ఎరుకల జనార్ధన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.